సాహిత్యం
గత వారంరోజులుగా వెలువడిన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త


పార్లమెంట్ సందర్భంగా రేపు అఖిలపక్ష భేటీ

కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు: ఏడుగురు సజీవ దహనం

9లో


epaper.vaartha.com WWW.VAARTHA.COM గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 301, పేజీలు : 12 వెల : 6.50


## మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో సర్కార్లు తారుమారు!

### తెలంగాణలోనూ అదేతీరు!

### చత్తీస్‌ఘర్‌లో పోటాపోటీ, మిజోరమ్‌లో ఎంఎన్ఎఫ్, జడ్పిఎందే హవా?

## ఎగ్జిట్ పోల్స్‌లో వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 30:** దేశవ్యాప్తంగాఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో ఫలితాల అంచనాలను సర్వే సంస్థలు వెల్లడించాయి. మధ్యప్రదేశ్; రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్, తెలంగాణ; మిజోరమ్ రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో అంచనాలు తారుమారు అవుతున్నాయి. గతంవరకూ ఉన్న ప్రభుత్వాలస్థానంలో కొత్త పార్టీప్రభుత్వాలు వస్తాయన్న అంచనాలు అభ్యర్థులను కలవరపెడుతున్నాయి. మొత్తం ఐదు రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్ సరళి అధారంగా వివిధ సర్వేసంస్థలు విభిన్న ఫలితాలు ప్రకటించాయి. రాజస్థాన్‌లో అయితే అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను ముఠా రాజకీయాలు, వేరుకుంపట్లు వెంటాడుతున్నాయి. బిజెపికే అక్కడ ఎక్కువ మెజార్టీ లభిస్తుందని సర్వేలు చెపుతున్నాయి.
ఇక ఛతీస్‌ఘర్‌లో కూడా కాంగ్రెస్‌ను వెన్నంటే బిజెపి నడుస్తోంది. పోటాపోటీగా రెండుపార్టీలున్నాయి. ఇక మధ్యప్రదేశ్‌పరంగాచూస్తే అధికార బిజెపికి కాంగ్రెడెస్ గట్టిపోటీ ఇస్తోంది. ప్రస్తుతపోలింగ్ సరళిని పరిశీలిస్తే కాంగ్రెస్‌కే ఎక్కువస్థానాలు లభించేటట్లుగా ఉంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోయడం ద్వారా బిజెపి అక్కడ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుం అంచనాలు ఎక్కువ కనిపిస్తున్నాయి. ఇక ఈశాన్యంలోనిమిజోరమ్‌లో అయితే మిజోప్రాబల్యం ఎక్కువ ఉంది. ఎంఎన్ఎఫ్, జడ్పిఎంలే ఎక్కువస్థానాలు గెలుచుకోగలవన్న అంచనాలున్నాయి. కాంగ్రెస్, బిజెపిలకు నామమాత్రంగా మాత్రమే సీట్లు లభించే ఛాన్స్‌లు ఎక్కువ ఉన్నట్లు సర్వేలు చెపుతున్నాయి.

**రాజస్థాన్‌లో..**

| మొత్తం 199 | బిజెపి | కాంగ్రెస్ | బీఎస్పీ |
|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సిసర్వేలో | 94-114 | 71-91 | 00 |
| ఇండియాటుడే | 80-100 | 86-106 | 1-2 |

≫2

## తెలంగాణలో 70% పోలింగ్!

### చెదురుమదురు ఘటనల మధ్య ఓటింగ్ ప్రశాంతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు30:** చెదురుమదురు ఘటనల మధ్య రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం మందకొడిగాసాగిన పోలింగ్ మధ్యాహ్నం తర్వాత పుంజుకుండి. సాయంత్రం వరకు పోలింగ్ వేగంగానేసాగింది. పట్టణప్రాంతాల్లో ఉదయం ప్రముఖులు ఓట్లు వేసినప్పటికీ, తర్వాత సాధారణ ఓటర్లు ముందుకు వచ్చారు.

≫2



గురువారం హైదరాబాద్‌లోని ఓ పోలింగ్ కేంద్రంలో బారులుతీరిన ఓటర్లు

# జలయజ్ఞంలో మరో మైలురాయి



గురువారం అవుకు టన్నెల్ వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

### ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10వేల ఎకరాలు సస్యశ్యామలం

### ఉమ్మడి కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు సాగునీరు

### అవుకు ప్రాజెక్టు కోసం రూ. 1501.74 కోట్లు

### రెండవ టన్నెల్‌ను జాతికి అంకితం చేసిన సిఎం జగన్

**అవుకు/బనగానపల్లె,నవంబర్30,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అవుకు ప్రాజెక్టుకు సంబంధించిన అవుకు టన్నెల్-2ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా చేయడానికి చేపట్టిన అవుకు టన్నెల్-2ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేశారు. గాలేరు-నగరి సుజలస్రవంతి పథకం ద్వారా గోరుకల్లు జలాశయానికి మరియు అవుకు జలాశయానికి తరువాత గండికోట జలాశయానికి తరలించే ప్రక్రియలో అంతర్గతమైన అవుకు టన్నెల్‌ను రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. రాయలసీమ ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ గాలేరు-నగరి సుజలస్రవంతిలోభాగంగా రూ.567. 74కోట్ల వ్యయంతో పూర్తిచేసిన అవుకు ప్రాజెక్టు మొదటి మరియు రెండుటన్నెళ్లను ఇతర అనుబంధ పనుల్లో భాగంగా కూడా ఇప్పటికే రూ.934కోట్ల విలువైన పనులు పూర్తిచేసిన పనులను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జాతికి అంకితంచేసి గోరుకల్లు రిజర్వాయర్ నుండి అవుకు రిజర్వాయర్‌కు 20వేల క్యూసెక్కుల నీటిని అవుకు మండలంలోని మెట్టుపల్లి వద్ద విడుదల చేశారు.
ఈ పథకం ద్వారా శ్రీశైలం కుడిగట్టు కాలువ కింద 1.5లక్షల ఎకరాలకు సాగునీటి సరఫరా, గాలేరు-నగరి సుజలస్రవంతి పథకం కింద గండికోట, వామికొండ, సర్వారాయసాగర్, మైల వరం, పైడిపాలెం తదితర రిజర్వాయర్లకు

≫2

# ఇక విలేజి డిజిటల్ లైబ్రరీలు

### త్వరలో పలు పంచాయితీల్లో అందుబాటులోకి

### తొలి విడతలో 4530 గ్రామాల్లో ఏర్పాటు: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు అంతర్జాలం (ఇంటర్నెట్) ఏర్పాటు,డిజిటల్ గ్రంథాలయాల నిర్మాణం దిశలో సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం వేగవంతంగా అడుగులు ముందుకు వేస్తోంది, ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకునే దిశలో గ్రామాలకు ఆధునీక సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని సిఎం జగన్ ప్రకటించారు. ఆ దిశలోనే పట్టణాలకు దీటుగా సాంకేతిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. సాంకేతిక అంశాలపై ఇకపై గ్రామాలు పట్టణాలపై ఆధారపడే పరిస్థితి ఉండదన్నారు. అనుకున్న నిర్దేశిత వ్యవధిలో డిజిటల్ లైబ్రరీలను పూర్తి చేయాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.
అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోమ్ సాధ్యమగుతుందన్నారు. అవసరమైన చోట్ల డిజిటిల్ లైబ్రరీలను నిర్మించాలని సూచించారు. వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీలపై సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి వివరాలు తీసుకున్నారు. ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో లైబ్రరీల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. అంత వరకు బాగానే ఉందని వీటి ప్రగతి ఎంత వరకువచ్చిందని అధికారులను సిఎంజగన్ కోరారు. తొలిదశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ చివరి దశకు వస్తుందని అధికారుల నివేదికనేఉటంకిస్తూ సిఎం వైఎస్ జగన్ తెలిపారు.
తొలి దశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ అతిత్వరలో పూర్తిస్థాయిలో పూర్తవుతుందన్నారు. ఈ ఏడాది జూన్ నాటి కల్లా తొలిదశ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోం సాధ్యమగుతుందన్నారు. ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్క్‌టాప్. యూపీఎస్, ఇంటర్నెట్ కనెక్షన్‌తో పాటుగా డెస్క్ టాప్ టెబుల్స్, సిస్టం చెయిర్స్, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, ఐరన్ ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఫేజ్-1లో మిగిలిపోయిన డిజిటల్ లైబ్రరీలు నిర్మాణాలను పేజ్-2లో నిర్మిస్తారన్నారు, సిఎం జగన్మోహనరెడ్డి అధికారులతో మాట్లాడుతూ ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో లైబ్రరీల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. అంత వరకు బాగానే ఉందని వీటిప్రగతి ఎంత వరకు వచ్చిందని అధికారులను సిఎం జగన్ కోరారు. తొలిదశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ చివరి దశకు వస్తుందని అధికారుల నివేదికనే ఉటంకిస్తూ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. తొలి దశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ అతి త్వరలో పూర్తి స్థాయిలో పూర్తవుతుం దన్నారు. ఈ ఏడాది జూన్ నాటి కల్లా తొలిదశ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోం సాధ్యమగుతుందన్నారు. ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్క్‌టాప్. యూపీఎస్, ఇంటర్నెట్ కనెక్షన్‌తో పాటుగా డెస్క్ టాప్ టెబుల్స్, సిస్టంచెయిర్స్, ఫ్యాన్లు ,ట్యూబ్ లైట్లు, ఐరన్ ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఫేజ్-1లో మిగిలిపోయిన డిజిటల్ లైబ్రరీలు నిర్మాణాలను పేజ్-2లో నిర్మిస్తారన్నారు, సిఎం జగన్మోహనరెడ్డి అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 12.979 పంచాయతీల్లో వైఎస్సార్ విలేజీ డిజిటల్ లైబ్రరీలు నిరా ్మణం చేపడుతున్నా మ న్నారు. తొలివి డతలో 4530 విలేజీ డిజిటల్ లైబ్రరీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వీటి ఏర్పాటు, నిర్మాణ ప్రగతి గురించి అధికారుల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.

## అమీర్‌పీర్ దర్గా సందర్శించిన సిఎం జగన్

**కడప, నవంబరు 30, ప్రభాతవార్త :** మత సామరస్యానికి ప్రతీకగా, మహిమాన్విత సూఫీగా వెలుగొందుతున్న అమీన్‌పీర్ దర్గాను సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం కడప విమానాశ్రయం నుండి రోడ్డుమార్గాన అమీన్‌పీర్ దర్గా ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు దర్గా ప్రతినిధులు దర్గా సాంప్రదాయ లాంఛనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ లాంఛనాలతో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూలచాదర్ సమర్పించారు. ముందుగా పెద్దదర్గా ప్రధాన మందిరంలోకి ముఖ్యమంత్రిని సాదరంగా పీఠాధిపతి హారిఫుల్లా హుస్సేని, దర్గా కమిటి సభ్యులు ఆహ్వానించారు. అనంతరం దర్గాసేవలో నిరంతరం పునీతులవుతున్న దర్గా ముజావర్లు, దర్గా కమిటి సభ్యులను చౌదరి కలీఫాలను దర్గా పీఠాధిపతులు హాజరత్ ఖ్వాజా సయ్యద్ షా అరీఫుల్లా హుసేనీ సాహెబ్ ముఖ్యమంత్రికి పరిచయం చేశారు.
అనంతరం దర్గా పీఠాధిపతులచే సూఫీ సర్మాస్త సానీ షిలాక్ సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి తలపాగా అలంకరణ చేసి మెడలో షేలా, ఇలాచి ధరింపచేశారు. పీఠాధిపతులతో కలిసి ముఖ్యమంత్రి అమీన్‌పీర్ దర్గా గుమ్మం ముందుకు చేరుకుని అక్కడి నారికేళా రాతిపై కొబ్బరికాయ కొట్టి స్వామివారిని సమర్పించుకున్నారు. అనంతరం ముజావర్లు పూలు, వస్త్రచాదర్,

≫2

## తడలో భారీ వర్షం

### పొంగుతున్న పంట కాలువలు

### జాతీయ రహదారిపైకి నీళ్లు

**తడ, నవంబరు 30 ప్రభాతవార్త:** తమిళనాడులో గత నాలుగురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు సరిహద్దుల్లోని తిరుపతి జిల్లా తడ మీద ప్రభావం చూపాయి. గత రెండు రోజులుగా అధిక వర్షపాతం నమోదైంది. ఈ కారణంగా మండలంలోని పల్లపు ప్రాంతాల్లో జలమయం అయ్యాయి. పంట కాలువలకు వరదనీరు చేరి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పులికాట్ సరస్సు సముద్రంలా నీటి నురగలను సంతరించుకుంది. దీనితో జాలర్లంతా వేట మానుకొని కుప్పాలలోనే ఉంటున్నారు. పులికాట్ సరస్సు మధ్యలో ఉన్న ఇరకం, వేనాడు దీవులు తుపాను భయంతో అల్లాడుతున్నాయి. తడలో జాతీయ రహదారిపై నీళ్ల ప్రవహించాయి. రెవెన్యూ, పోలీసు అధికారులు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడానికి నడుంకట్టారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సహాయ చర్యలు చేపడుతున్నారు. ఇదిలావుంటే తడ మండలంలో ఆలస్యంగా వరినాట్లు వేసుకున్న రైతులకు ఈ వర్షం కన్నీళ్లు తెప్పించింది. ఇప్పుడిప్పుడే మందులు వేసుకుంటున్న రైతులు కుండపోత వర్షంతో అవికొట్టుకుపోవడంతో దిగాలు పడ్డారు. పైగా పాముల కాలువ సమీపంలో, కాళంగినది ఒడ్డున నెర్రికాలువ ఆయకట్టు దారులైన తీరప్రాంత గ్రామాల రైతులు పంట పూర్తిగా మునిగిపోవడంతో తీవ్రంగా నష్టపోయినట్లు చెప్పారు.

# 'సాగర్'వద్ద ఉద్రిక్తత

### తెలంగాణ, ఎపి పోలీసుల హైడ్రామా

### ఒకరినొకరు అడ్డుకోవడంతో టెన్షన్, టెన్షన్

### టెంట్లు, ముళ్లకంచెలతో 500 మంది పోలీసులు పహారా

### ఎన్నికల రోజున సెంటిమెంట్ రగిల్చే యత్నం: రేవంత్



డ్యాంపై ముళ్లకంచెను ఏర్పాటు చేసిన దృశ్యం

**హైదరాబాద్,నవంబరు 30,ప్రభాతవార్త :** తెలంగాణలో బుధవారం ఓవైపు బ్యాలెట్ పోరుకు ఇవిఎంలు సన్నద్ధం చేస్తున్న సమయంలో నాగార్జున సాగర్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు తెలెత్తాయి. సాగర్ డ్యామ్‌పైకి ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అధికారులను, పోలీసులను వెళ్లకుండా తెలంగాణ పోలీసులు అడ్డుకున్నారు. తెలంగాణ పోలీసులు నాగార్జునసాగర్ వైపు వెళ్లకుండా గేటువేసి ఆంధ్రప్రదేశ్ అధికారగణంను అడ్డుకున్నారు. గేటు తీయమని శాంతి యుతంగా ఎపి అధికారులు చెప్పినా తెలంగాణ పోలీసులు వినలేదు. ఆంధ్రప్రదేశ్ వైపు ఉన్న గేటుకు సంబంధించిన సెన్సార్‌ను తెలంగాణ పోలీసులు పగలగొట్టారు. ఎపి ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదుతో పోలీసులు వారి సెక్యూరిటీ కల్పించారు. పోలీసుల సహకారంతో సాగర్ డ్యామ్‌పై ఎపి సరిహద్దుల్లో తమ పరిధిలో ఇరిగేషన్ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు డ్రామ్ వద్ద ఇంకా ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతున్నది. అర్థరాత్రి నుంచి డ్యామ్‌పై ఆంధ్రప్రదేశ్ పోలీసులు పెద్ద ఎత్తనుచేరుకున్నారు. 26గేట్లులో మధ్యలో 13గేట్ల వద్ద ముళ్ల కంచె, టెంట్లు వేసుకొని మోహరించారు. విద్యుత్ ఉత్పతి చేస్తూ కుడికాల్వకు అధికారులు నీటిని విడుదల చేసుకున్నారు. 5వ గేట్ ద్వారా గంటలకు 500 క్యూసెక్కుల చొప్పున నీటి విడుదల చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే

≫2



డ్యాంపై పహారాకాస్తున్న పోలీసులు



### ఫైబర్ నెట్ కేసు : బాబు ముందస్తు బెయిలుపై

## 'సుప్రీం' విచారణ

# 12కు వాయిదా

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఫైబర్‌నెట్ కేసులో టిడిసి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదిల ధర్మాసనం విచారించింది. తదుపరి విచారణ డిసెంబరు 12వ తేదికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పిటిషన్‌ను విచారిస్తామని, అంతవరకు చంద్రబాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి గత నెల 13,17,20 తేదిల్లోను, నవంబరు 9 తేదిల్లో ఇదే పిటిసన్ సుప్రీం కోర్టు ధర్మాసనం ముందుకు వచ్చింది. అయితే ఈకేసు విచారణకు సంబంధించి నిర్ణయం చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో క్వాష్ పిటషన్ దాఖలు చేసి ఉన్నారు. ఈ పిటిషన్‌పై సుప్రీం తీర్పు రిజర్వు చేసి ఉంచింది, ఈ తీర్పు వెలువడిన తరువాత ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపడతామని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఎపి హైకోర్టు ఇచ్చిన సాధారణ బెయిల్ రద్దు అంశంపై సుప్రీం కోర్టు విచారణను డిసెంబర్8కి వాయిదా వేసింది. ఈ లోపుగా కౌంటరు దాఖలు చేయాలని చంద్రబాబుకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. చంద్రబాబుకు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టును ఎపి సీఐడీ ఆశ్రయించింది. అయితే చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బేలా ఎం,త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలోని ధర్మాసనం చంద్రబాబు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు అంశాన్ని వచ్చే నెల 8న వరకు స్కిల్‌స్కామ్ కేసులో ఆయన ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని ఆదేశించింది. అయితే ర్యాలీలు, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనవచ్చునని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించిన కీలక అంశం క్వాష్ పిటిషన్ పెండింగ్‌లో ఉండటం, దీనితోనే ఫైబర్‌నెట్

≫2



గోరకల్లు నుంచి టన్నెల్ ద్వారా అవుకు రిజర్వాయర్‌లోకి వెళుతున్న నీటిని పరిశీలిస్తున్న సిఎం, ప్రతినిధులు

# జలయజ్ఞంలో మరో మైలురాయి

రోజుకు 1 టీఎంసీ చొప్పున అదనపు నీటి సరఫరాకు వెసులుబాటు ఉంటుందని సిఎం జగన్ మోహన్‌రెడ్డి తెలియజేశారు. ఉమ్మడి కడప, చిత్తూరు,నెల్లూరు జిల్లాల్లో 2.60లక్షల ఎకరాలకు సాగునీరు,1.31లక్షల ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ, 640 గ్రామాల్లోని 20లక్షల మందికి తాగు నీరు అందుతుందని ఆయన తెలియజేశారు. అవుకు ప్రాజెక్టుకు ఇప్పటి వరకు రూ.1501.74కోట్లను ఖర్చుచేసినట్లు ఆయన తెలియజేశారు.గోరకల్లు నుండి 20వేల క్యూసెక్కుల సామర్ధ్యంతో 60కిలో మీటర్ల పొడవునా వరద కాలువ కొనసాగింపుగా సొరంగం తవ్వకం పనులు పూర్తయ్యాయని అన్ని అవాంతరాలను అధిగమించి ఫాల్ట్ జోన్‌లో 180 మీటర్ల సొరంగ నిర్మాణంతోపాటు లైనింగ్ పనులు పూర్తయ్యాయని కుడి,ఎడమ టన్నెల్లోనూ సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులు పూర్తయ్యాయని ఈ పథకంద్వారా రాయలసీమకు మరో 10వేల క్యూసెక్కుల నీరు తరలించే వెసులుబాటు ఉంటుందని గాలేరు-నగరి కాలువద్వారా 15 రోజుల్లోనే గండికోట రిజర్వాయర్ నింపేందుకు అవకాశం ఉంటుందని తెలియజేశారు.శ్రీశైలం జలాశయానికి వరద వచ్చే సమయంలో 20వేల క్యూసెక్కుల చొప్పున రాయలసీమకు రోజుకు 2టీఎంసీల నీటిని సరఫరా చేయవచ్చునని ఆయన తెలియజేశారు.ఈ పథకం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞంలో ఒక మైలురాయి అని ఆయన తెలియజేశారు. రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకం కింద అవుకు రిజర్వాయర్ ద్వారా తక్కువ సమయంలో సాగునీరు సరఫరా చేయవచ్చునని ఆయన తెలియజేశారు. రాయలసీమను సస్యశ్యామలం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యల్లో అవుకు ప్రాజెక్టు ఒకటని ఆయన తెలియజేశారు. ఎస్సార్బీసీ,జీఎన్ఎస్ఎస్ సామర్ధ్యం రెండు కలిపి 30వేల క్యూసెక్కులకు పెంచేందుకు చురుగ్గా పనులు సాగుతున్నాయని ఆయన తెలియజేశారు. రూ.253 కోట్లతో లక్కసాగరం వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ పంప్‌హౌస్ ప్రాజెక్టు చేపట్టి ఇప్పటికే పూర్తిచేసి కర్నూలు,నంద్యాల జిల్లాలకు 77 చెరువులకు సాగునీరు అందించి ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10వేల ఎకరాలకు పైగా రాష్ట్ర ప్రభుత్వం సస్యశ్యామలం చేసిందని ఆయన తెలియజేశారు.

# 12కు వాయిదా

కేసును కలిపి చూడాలని చంద్రబాబు న్యాయవాదులు వాదించిన పరిస్థితుల్లో సుప్రీం కోర్టు ధర్మాసనం ఎపి ఫైబర్‌నెట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ డిసెంబర్12కి వాయిదా వేసినట్లు సమాచారం. ఇసుక కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ డిసెంబరు 6కి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. ఇసుకకు సంబంధించి అక్రమాలకు పాల్పడ్డారన్న అభియోగాలు ఎదుర్కొంటున్న కేసులో చంద్రబాబు హైకోర్టులో విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టు విచారించింది. ఏజీ శ్రీరామ్ అభ్యర్ధన మేరకు బెయిల్ విచారణను డిసెంబరు 6వ తేదికి హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# సర్కార్ తారుమారు!

ఛత్తీస్‌ఘర్‌లో

| మొత్తం సీట్లు 90 | బిజెపి | కాంగ్రెస్ | బీఎస్పీ |
|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | 36-48 | 41-53 | 00 |
| ఇండియా టుడే | 36-46 | 40-50 | 00 |

మిజోరామ్‌లో..

| మొత్తం సీట్లు 40 | కాంగ్రెస్ | ఎంఎన్ఎఫ్ | జెడ్‌పిఎం | |
|---|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | | 2-8 | 15-21 | 12-18 |
| ఇండియా టివి సిఎన్ఎక్స్ | 8-10 | 15-21 | 12-18 | |

మధ్యప్రదేశ్‌లో..

| మొత్తం సీట్లు 230 | బిజెపి | కాంగ్రెస్ | బీఎస్పీ |
|---|---|---|---|
| దైనిక్ భాస్కర్ | 95-115 | 105-120 | 00 |
| ఇండియా టుడే | 140-162 | 68-90 | 0-2 |

తెలంగాణలో..

| మొత్తం సీట్లు 119 | బిఆర్ఎస్ | కాంగ్రెస్ | బిజెపి |
|---|---|---|---|
| ఆరా ఎగ్జిట్ పోల్ | 41-49 | 58-67 | 5-7 |
| సిఎన్ఎన్ న్యూస్ | 48 | 56 | 10 |

# 'సాగర్'వద్ద ఉద్రిక్తత

రెండు రోజుల్లో డ్యామ్ డెడ్ స్టోరేజీకు చేరుకోనున్నది. దీంతో సాగర్ ఆయకట్టు పరిధిలోని తెలంగాణ రైతాంగం ఆందోళన గురవుతున్నారు. డ్యామ్‌పై ఎపి వైపు వాహనాలు రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. సుమారు 500 మంది పోలీసులతో ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారులు కలిసి వచ్చిన ఆశాఖ ఉన్నతాధికారులు తమను అడ్డుకున్న డ్యామ్ సిబ్బందిపై అడ్డుకున్నారు. మొబైల్ ఫోన్‌లతో పాటు అక్కడి సిసిటివి కెమెరాలను ధ్వంసంచేశారు. మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి డ్యామ్ వద్ద చేరుకుని ఏపి పోలీసులతో మాట్లాడి ముళ్ల కంచె తొలగించాలని కోరారు. ఎపి పోలీసులు ససేమిరా అన్నారు దీనితో ఆయన వెనక్కి వెళ్లారు. .నాగార్జునసాగర్ డ్యామ్ నిర్వహణను కృష్ణా నది యాజమాన్య బోర్డు తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించింది.

నాగార్జునసాగర్ ఘటనపై రేవంత్ స్పందిస్తూ 'ఎన్నికలు వచ్చినప్పడల్లా తెలంగాణ సెంటిమెంట్‌ను ఉపయోగించుకుని రాజకీయ లబ్ది కోసం కెసిఆర్ పన్నాగాలు పన్నుతున్నారు.ఏం ఆశించి ఇలా చేస్తున్నారో కక్షకు కట్టినట్టు కనిపిస్తున్నది. ఎన్నికల సమయంలో ఇలాంటి పనులు చేయడం కేసీఆర్‌కు అలవాటే. ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సాగర్ డ్యామ్ అక్కడ ఉంటుందని, నీళ్లుఎక్కడికీ పోవు, సామరస్యపూర్వకంగా ఇలాంటి సమస్య పరిష్కరించుకోవాలి. ఎన్నికలపై ఇలాంటి కుట్రలు పనిచేయవు. దేశంలో నీటి సమస్యలు పరిష్కరించు కుంటున్నప్పుడు రాష్ట్రాల మధ్య వివాదాలను పరిష్కరించుకోలేమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు సమయస్ఫూర్తి ఉన్న వాళ్లని, సమస్యను అర్థం చేసుకోగలిగే వాళ్లని అన్నారు. పోలింగ్‌కు ముందురోజు సెంటిమెంట్ రగిల్చేందుకు యత్నించారు అని విమర్శించారు. కంటేనగర్ ఎంపి బండి సంజయ్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఘటనపై స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రసమితి పార్టీని బిఆర్ఎస్ చేసి ఇంకా తెలంగాణ సెంటిమెంట్ ఏంది అని ప్రశ్నించారు. తెలంగాణ, ఆంధ్ర ఫీలింగ్ తీసుకొచ్చే కెసిఆర్ అండ్ టీమ్ రెచ్చగొట్టే యత్నం చేస్తోంది. నాగార్జునసాగర్ ఇష్యూ ఇప్పుడే ఎందుకు తెరపైకివచ్చింది? తెరవెనుక ఎవరున్నారు? కెసిఆర్ ఫాల్స్ రాజకీయాలు అంటూ తీవ్ర విమర్శలుచేశారు.



అమీన్‌పీర్ దర్గావద్ద ప్రత్యేక ప్రార్ధనలు జరుపుతున్న సిఎం జగన్

# దర్గా సందర్శించిన సిఎం జగన్

సుగంధ పరిమళాల అత్తరుతో కూడిన తట్టను ముఖ్యమంత్రికి అందజేయగా ఆయన తలపై పెట్టుకుని భక్తి పారవశ్యమైన మనసుతో ప్రధాన దర్గాలోపలికి ప్రవేశించారు. అక్కడ పీరుల్లా మాలిక్ జీవసమాధి వద్ద గుడ్డచాదర్, పూలమాల, అత్తరు సమర్పించిన అనంతరం వారు ఫాతెహా నిర్వహించి ప్రార్థనలు చేశారు. అనంతరం అక్కడి నుండి నేరుగా అరిఫుల్లా మాలిక్, అమీన్‌స్వామి మొదలైన 16మంది పూర్వపు పీఠాధిపతుల మజార్ల వద్దకు చేరుకుని గంధం, గుడ్డచాదర్, పూలు సమర్పించారు. అక్కడ ఉన్న పూర్వ పీఠాధిపతుల మజార్లకు పూలు సమర్పించి గురువులకు ప్రార్థనలు చేయించారు. అక్కడి నుండి అమీన్‌పీర్ దర్గా గ్రంథాలయం చేరుకున్న ముఖ్యమంత్రికి పీఠాధిపతులు వారు దర్గా విశిష్టత, ప్రాశస్త్యాన్ని, చారిత్రక వైభవాన్ని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తాను పుట్టిన సొంత జిల్లాలో ఇలాంటి మహత్తరమైన, మహిమాన్వితమైన దర్గా ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అంతకుమించి అమీన్‌పీర్ దర్గాను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆదరిస్తున్న ప్రజలు ఎంతో అదృష్టవంతులన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆంజాద్‌బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, సురేష్, ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్‌బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, నగర మేయర్ సురేష్‌బాబు, జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, జాయింట్ కలెక్టరు గణేష్‌కుమార్, కడప నగరపాలక కమీషనరు ప్రవీణ్‌చంద్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్ ఆధ్వర్యంలో అమీన్‌పీర్ దర్గా ప్రాంగణమంతా గట్టి పోలీసు భద్రత ఏర్పాటు చేశారు. బద్వేలు ఆర్డీవో వెంకటరమణ, డీఎస్పీ షరీఫ్, దర్గా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా వీర రాణా

**భోపాల్,నవంబరు 30 :** మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారిణి వీర రాణా నియమితులయ్యారు. రాష్ట్ర సిఎస్ గురువారం ఆమె అదనపు బాధ్యతలు స్వీకరి స్తున్నారు. ఈ మేరకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. వీర రాణా ప్రస్తుతం మధ్యప్రదేశ్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఛైర్ పర్సన్‌గా ఉన్నారు. ఆమె రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తి స్తున్నారు. రెండుసార్లు పొడిగింపుల తర్వాత పదవీ విరమణ చేయనున్న అవుట్‌గోయింగ్ సీఎస్ ఇక్బాల్ సింగ్ బెయిన్స్ స్థానంలో 1988 బ్యాచ్‌కు చెందిన వీర రాణా నియమితులయ్యారు. 1985 బ్యాచ్ ఐఎఎస్ అధికారి అయిన బెయిన్స్ పదవీ కాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన మేరకు కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. 2022 డిసెంబర్ 1 నుంచి 2023 మే 31 వరకూ మొదటిసారి పదవీ కాలాన్ని పొడిగించగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా 2023 జూన్ 1నుంచి 2023 నవంబర్ 30 వరకు మరోసారి పొడిగించారు.

మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రెండో మహిళగా వీర రాణా రికార్డు సృష్టించారు. 1990 వ దశకం ప్రారంభంలో మధ్యప్రదేశ్‌కు తొలి మహిళా ప్రధాన కార్యదర్శిగా ఐఎఎస్ అధికారిణి నిర్మలా బుచ్ నియమితుల య్యారు.

ఈమె ఈ ఏడాది జులైలో కన్నుమూ శారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం బెయిన్స్‌కు వీడ్కోలు పలికేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సమావేశాన్ని కూడాఏర్పాటు చేసింది. 230 మంది సభ్యులున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీ నవంబర్ 17న ఎన్నికలు నిర్వహించారు. డిసెంబర్3న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# తెలంగాణలో 70% పోలింగ్!

గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులకు వెళ్లే కూలీలు ఉదయమే ఓటింగ్‌లో పాల్గొని పనులకు వెళ్లారు. ఉదయం 9 గంటల వరకు 8 శాతం పోలింగ్ జరగ్గా, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 36.69శాతం పోలింగ్ జరిగింది. సాయంత్రం 5 గంటల వరకు 63.94 శాతం పోలింగ్ జరిగింది. తర్వాత లైన్‌లో ఉన్న ఓటర్లు తమ ఓటును వినియోగించుకునేందుకు అవకాశం ఇచ్చారు. దీంతో పోలింగ్ శాతం 70శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. గత 2018లో 73శాతం పోలింగ్ జరిగింది. సరిహద్దులోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన సిర్పూర్, చెన్నూరు,బెల్లంపల్లి,మంచిర్యాల,ఆసిఫాబాద్,మంథని,భూపాలపల్లి,ములుగు, పినపాక,ఇల్లందు, కొత్తగూడెం, అశ్వరావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. మిగిలిన 106 నియోజకవర్గాల్లో... సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఎన్నికల్లో మొత్తం 2,290 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అందులో 2068 మంది పురుషులు 221 మంది మహిళలు కాగా... ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. బిఆర్ఎస్ మొత్తం 119 స్థానాల్లో పోటీ చేయగా.. 118 చోట్ల కాంగ్రెస్, 111 చోట్ల బిజెపి పోటీ చేశాయి. భారతీయ జనతా పార్టీ మిత్రం పక్షం జనసేన 8 స్థానాల్లో బరిలో నిలిచింది. సిపిఎం 19,సిపిఐ ఒకచోట,బిఎస్పీ నుంచి 108 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇతర పార్టీలు,స్వతంత్రులు పెద్ద సంఖ్యలో పోటీలో నిలిచారు. అత్యధికంగా ఎల్‌బి నగర్‌లో 48 మంది పోటీ చేస్తుండగా... అత్యల్పంగా నారాయణపేట,బాన్సువాలో కేవలం ఏడుగురు మాత్రమే బరిలో నిలిచారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఈసీ ఏర్పాటు చేసింది. 27,094 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాటు చేశారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 80 ఏళ్లు పైబడిన వారికి ఉచిత రవాణా సదుపాయం కల్పించారు. బ్రెయిలీ లిపిలోనూ ఓటరు స్లిప్పులు, నమూనా బ్యాలెట్లు ముద్రించారు. ఓటింగ్ శాతం పెంచేందుకు స్థానిక సంస్కృతిని చాటేలా 644 మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. 120 కేంద్రాలను దివ్యాంగులు, 597 కేంద్రాలను మహిళలు, 119 కేంద్రాలను పూర్తిగా యువ ఉద్యోగులే నిర్వహించారు. ఎన్నికల పరిశీలన కోసం 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు,స్క్వాడ్లను ఎన్నికల కమిషన్ నియమించుకుంది. దీంతో ఈ ఎన్నికల్లో దాదాపు 1.85 లక్షల మంది సిబ్బంది విధుల్లో పాల్గొనున్నట్లు సమాచారం. 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల బందోబస్తు కోసం కేంద్ర ఎన్నికల సంఘం 375 కంపెనీల సాయుధ కేంద్ర బలగాలను, రాష్ట్ర ప్రభుత్వం 50వేల మంది పోలీసులను కేటాయించింది. ఎన్నికల కోసం 12,570 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిన అధికారులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టారు. అక్కడక్కడా స్వల్ప ఉద్రిక్త ఘటనలు చోటు చేసుకున్నా... మొత్తంగా పోలింగ్ ప్రశాంతంగానే ముగిసినట్లు అధికారులు తెలిపారు.

కాగా, అన్ని నియోజకవర్గాల్లోని బూత్‌లలో పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాలు ముందు అంటే ఉదయం 5 గంటలా 30 నిమిషాలకు మాక్ పోలింగ్ చేపట్టారు. ఉదయం పోలింగ్ సమయాల్లో పలు పోలింగ్ యంత్రాలు మొరాయించాయి. తర్వాత వాటి స్థానాల్లో వెంటనే మరో పోలింగ్ యంత్రాలను ఏర్పాటు చేసి పోలింగ్‌కు అంతరాయం కలగకుండా చేశారు. రాష్ట్రంలో మొత్తం 3కోట్ల 26లక్షల 2వేల 799 మంది ఓటర్లు ఉండగా,. అందులో పురుషులు ఒక కోటీ 62లక్షల 98వేల 418 ఓట్లు, మహిళలు ఒక కోటీ 63లక్షల ఒక వెయ్యి 705 ఓట్లు ఉన్నాయి.

అంతేగాక రాష్ట్ర వ్యాప్తంగా 2676 ట్రాన్స్‌జెండర్ ఓట్లు ఉన్నాయి. కొత్తగా యువ ఓటర్లు(18-19) 9లక్షల 99వేల 667 మంది ఉన్నారు. అందులో అబ్బాయిలు 5లక్షల 70వేల 274 మంది, అమ్మాయిలు 4లక్షల 29వేల 273 ఉన్నారు. ట్రాన్స్‌జెండర్స్ 120 మంది ఉన్నారు. సీనియర్ సిటిజన్ ఓటర్లు (80వేల పైబడి) 4లక్షల 40వేల 371 మంది ఉన్నారు. వీరి కోసం ఉచిత రవాణా సదుపాయం ఏర్పాటు చేశారు. ఎన్ఆర్ఐ ఓటర్లు 2,944,దివ్యాంగులు 5లక్షల 6వేల 921 మంది ఉన్నారు. 18 నుంచి 19 ఏళ్ల వయస్సు వారి సంఖ్య 9 లక్షల 99వేల 667 ఉన్నారు. అభ్యర్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని 59వేల 779 బ్యాలెట్ యూనిట్లను పోలింగ్ కోసం వినియోగించారు. రిజర్వ్ బ్యాలెట్ యూనిట్లు కలిపి 75వేల 464 బ్యాలెట్ యూనిట్లు అందుబాటులో ఉంచారు. 44వేల 828 కంట్రోల్ యూనిట్లు, 49వేల 460 వీవీ ప్యాట్ యంత్రాలను వినియోగించారు. ఈవీఎం యంత్రాలకు ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిచేసేందుకు వీలుగా 400కు పైగా ఈసీఐఎల్ ఇంజనీర్లు తమ సేవలు అందించారు.

ఉదయం పలు చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో కాసేపు పోలింగ్ నిలిచిపోవడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ 33వ నెంబర్ పోలింగ్ బూత్‌లో ఈవీఎం పనిచేయలేదు, చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలోని 63వ నంబర్ పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించింది. స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని 117వ బూత్‌లో,హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని బిఎస్ఎన్ఎల్ పోలింగ్ బూత్ 153లో ఓటింగ్ యంత్రాలు పనిచేయలేదు.

అధికారులు తక్షణమే స్పందించి దానిని సరిచేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం రెజిమెంటల్ బజార్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బూత్ నెంబర్ 209 ఈవీఎం మొరాయించింది. దీంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలోని 199వ బూత్‌లో ఈవీఎం మొరాయించింది,. దీంతో గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. మరోవైపు మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం సండోన్‌పల్లి గ్రామంలోని 85వ నంబర్ పోలింగ్ కేంద్రంలో వీవీ ప్యాట్ యంత్రం మొరాయించింది. దీంతో సుమారు గంట సేపు పోలింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. వెంటనే అక్కడ చేరుకున్న అధికారులు వీవీ ప్యాట్ యంత్రాన్ని సరిచేశారు.

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:30/11/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 526487
2nd Prize Rs.7000/- 56456
3rd Prize Rs.3500/-
06779 21837 26496 28895 37683
44106 47373 49147 55245 64818
4th Prize Rs.200/-
1158 1970 3059 4180 4734 5022 6327
6483 7674 8163
5th Prize Rs.100/-
0826 1921 2317 3094 4048 6392 6709
8538 9178 9512
6th Prize Rs.50/-
0152 2111 3404 4572 5882 7333 8907
0212 2138 3447 4592 5948 7369 9072
0260 2207 3487 4637 6047 7487 9133
0268 2466 3516 4736 6075 7714 9294
0479 2511 3617 4794 6085 7746 9420
0486 2585 3874 4956 6124 7861 9441
0497 2726 3953 4972 6287 7868 9573
0633 2790 4026 5040 6314 7871 9671
1017 2890 4152 5076 6351 8206 9826
1213 3058 4284 5103 6613 8210 9917
1331 3179 4378 5362 6736 8300
1506 3271 4389 5597 6835 8546
1647 3369 4514 5603 6838 8556
2036 3378 4525 5811 7155 8712
2051 3397 4554 5855 7162 8777

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 251694
2nd Prize Rs.7000/- 98296
3rd Prize Rs.3500/-
02521 05450 06850 07704 17413
45392 48872 70292 75450 98675
4th Prize Rs.200/-
0018 0400 0675 1565 2374 3375 3803
5734 7734 8564
5th Prize Rs.100/-
1213 1234 2262 3139 3491 3564 3702
3989 4573 6078
6th Prize Rs.50/-
0198 1963 3369 4637 5836 7728 9272
0273 1980 3381 4690 6116 7893 9312
0411 2095 3497 4716 6149 8028 9341
1160 2110 3876 4798 6245 8285 9361
1249 2245 3977 4838 6310 8448 9395
1292 2397 4339 5025 6352 8526 9452
1324 2465 4347 5059 6476 8761 9495
1406 2597 4360 5104 6562 8798 9549
1420 2801 4403 5249 6731 8882 9705
1427 2833 4556 5328 6752 8887 9887
1555 2894 4566 5420 6846 8891
1605 2945 4576 5433 7307 8895
1642 2950 4578 5637 7319 8927
1726 2978 4579 5684 7571 8943
1863 3023 4629 5710 7683 9194

## ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:30/11/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 769543
2nd Prize Rs.7000/- 76351
3rd Prize Rs.3500/-
01726 28695 30044 32994 41796
42549 43393 58729 65433 85332
4th Prize Rs.200/-
0025 1599 3550 4869 5863 6106 6366
7549 8407 9498
5th Prize Rs.100/-
0523 0561 2030 2059 2828 6286 6719
8646 9672 9791
6th Prize Rs.50/-
0264 1260 2977 4264 5976 7440 8814
0295 1507 2985 4407 6003 7470 8898
0540 1598 3073 4603 6282 7680 9089
0541 1765 3175 4841 6414 7755 9394
0556 1937 3272 4872 6438 7888 9525
0740 2016 3330 4929 6521 7962 9601
0850 2102 3354 5174 6761 8052 9605
0885 2190 3467 5392 6777 8290 9775
0934 2298 3756 5400 6888 8301 9827
0966 2301 3925 5586 7004 8404 9886
1155 2316 3988 5666 7018 8417
1156 2437 4013 5726 7227 8570
1157 2438 4030 5868 7233 8604
1179 2450 4188 5871 7260 8671
1256 2919 4253 5879 7297 8676

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 942268
2nd Prize Rs.7000/- 33907
3rd Prize Rs.3500/-
00518 04421 10734 29438 32958
48361 60248 78373 89853 96909
4th Prize Rs.200/-
0467 1630 1822 2215 2257 2447 3409
4736 7298 8358
5th Prize Rs.100/-
0017 0393 0631 0715 2017 2614 3385
4623 5095 6388
6th Prize Rs.50/-
0373 1390 3566 5130 6178 7416 9395
0747 1411 3616 5162 6293 7437 9400
0767 1584 3735 5302 6347 7450 9504
0812 1740 3933 5326 6634 7754 9542
0841 1987 3988 5485 6674 8080 9738
0997 2316 4107 5493 6763 8100 9750
1042 2485 4264 5525 6773 8155 9784
1074 2510 4394 5544 6850 8466 9794
1079 2629 4491 5608 6884 8643 9814
1111 2834 4743 5624 6949 8934 9876
1224 3002 4857 5760 6978 9016
1225 3092 4910 5994 7102 9189
1227 3183 4928 6002 7164 9216
1360 3256 5103 6011 7221 9230
1361 3400 5125 6022 7224 9232

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:30/11/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 345701
2nd Prize Rs.7000/- 80334
3rd Prize Rs.3500/-
06836 14142 15178 20858 31725
32196 32844 42631 56196 96952
4th Prize Rs.200/-
0571 1688 2470 2979 3048 4251 4829
5269 7958 8399
5th Prize Rs.100/-
0604 3037 3167 3276 7158 7658 7893
8526 8952 9161
6th Prize Rs.50/-
0056 2092 3435 4604 6383 7369 8834
0111 2102 3481 4623 6419 7445 8993
0188 2136 3523 4750 6465 7459 9002
0273 2224 3768 4885 6579 7619 9061
0353 2327 3799 4997 6615 7775 9228
0557 2479 3810 5231 6699 7907 9501
0802 2527 3978 5306 6706 7926 9589
0817 2731 4199 5464 6730 8116 9626
1030 2853 4282 5490 6909 8282 9641
1052 3025 4304 5516 6943 8289 9705
1059 3039 4326 5553 6966 8400
1238 3101 4418 5608 7063 8452
1348 3173 4434 6221 7067 8558
1871 3340 4474 6262 7092 8571
2036 3351 4494 6327 7156 8648

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 449292
2nd Prize Rs.7000/- 10685
3rd Prize Rs.3500/-
10641 45489 48405 61610 62872
66195 70226 81278 83413 84260
4th Prize Rs.200/-
0077 2207 2530 2692 3293 4422 6055
6949 8619 9586
5th Prize Rs.100/-
0255 0317 0571 0766 4633 5523 6366
8967 9299 9422
6th Prize Rs.50/-
0078 1833 3546 4670 5988 7428 8879
0107 1845 3628 4696 5998 7461 8881
0164 2115 3658 4700 6048 7647 8997
0212 2293 3733 4750 6070 8022 9012
0586 2304 3755 4947 6106 8026 9483
0592 2317 3914 5050 6258 8222 9591
0767 2439 4078 5334 6574 8241 9727
0815 2607 4182 5361 6663 8280 9889
0922 2802 4280 5402 6693 8406 9908
0972 2860 4424 5411 6836 8422 9973
1142 3011 4431 5474 6928 8447
1254 3461 4502 5659 6950 8518
1295 3497 4596 5764 7069 8639
1543 3508 4638 5854 7192 8711
1607 3545 4647 5875 7221 8818

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:30/11/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 333866
2nd Prize Rs.7000/- 59166
3rd Prize Rs.3500/-
33815 38124 47052 52008 64750
70082 79594 90865 93804 99844
4th Prize Rs.200/-
0365 0965 1501 3343 4650 5245 5931
7915 9545 9820
5th Prize Rs.100/-
0572 4038 4150 4260 4774 6139 6239
8877 9616 9652
6th Prize Rs.50/-
0027 1474 3236 4299 5606 7051 8611
0049 1485 3294 4336 5714 7060 8640
0129 1519 3348 4506 5840 7258 8817
0217 1549 3385 4599 5941 7317 8915
0241 1567 3389 4652 5949 7466 8945
0242 1653 3445 4711 5970 7652 8988
0406 1812 3529 4760 6043 7720 9065
0681 2045 3533 4833 6173 7723 9276
0782 2315 3650 4905 6318 7727 9657
0799 2497 3725 4966 6444 7750 9821
0826 2578 3855 5096 6615 8011
0934 2701 3924 5407 6801 8036
1106 2804 4144 5423 6810 8264
1181 2807 4282 5448 6852 8450
1422 2855 4295 5453 6976 8597

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 638110
2nd Prize Rs.7000/- 50181
3rd Prize Rs.3500/-
10859 21926 28173 72858 76099
77273 85459 91993 93202 96606
4th Prize Rs.200/-
5601 5986 6008 6144 6289 6368 7637
9301 9367 9447
5th Prize Rs.100/-
1478 2390 3398 3648 3895 5013 5391
5756 6123 6352
6th Prize Rs.50/-
0075 1076 3786 5006 6884 7903 9135
0149 1171 3819 5026 6960 7977 9185
0207 1202 3902 5221 6981 7985 9270
0235 1361 3915 5332 7028 8127 9346
0244 1373 4019 5346 7098 8183 9437
0247 1593 4029 5407 7260 8201 9514
0297 1863 4166 5507 7365 8263 9676
0356 1902 4345 5805 7382 8336 9750
0510 2848 4390 6009 7387 8472 9754
0520 2853 4453 6066 7568 8486 9761
0674 3013 4504 6233 7645 8508
0776 3021 4602 6355 7659 8692
0896 3056 4603 6469 7668 8741
1047 3091 4918 6490 7702 8869
1062 3170 4925 6514 7708 9122

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:30/11/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 822563
2nd Prize Rs.7000/- 52440
3rd Prize Rs.3500/-
00833 06489 06780 07322 09314
18960 31707 54659 79008 80864
4th Prize Rs.200/-
0180 1673 3707 3986 4131 5212 7113
7180 8046 8124
5th Prize Rs.100/-
0979 3114 3602 4155 4367 5871 6402
6533 8765 9533
6th Prize Rs.50/-
0008 1181 2466 4365 5819 8006 9370
0368 1279 2497 4415 6011 8047 9429
0381 1285 2538 4441 6022 8191 9576
0425 1465 2701 4468 6055 8310 9640
0432 1584 2892 4520 6223 8323 9698
0464 1616 3055 4532 6260 8490 9789
0739 1779 3151 4588 6291 8526 9840
0880 1848 3461 4796 6873 8605 9891
0886 1931 3558 4852 7052 8892 9894
0929 2002 3605 5382 7186 9033 9965
0964 2172 3661 5386 7251 9059
1016 2187 3693 5613 7489 9071
1057 2199 3747 5657 7591 9074
1079 2222 4095 5684 7670 9240
1163 2385 4174 5794 7909 9355

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 437575
2nd Prize Rs.7000/- 48961
3rd Prize Rs.3500/-
04651 07676 26028 34808 35510
69165 72211 74596 75626 83379
4th Prize Rs.200/-
0957 1242 1296 1758 5361 6128 6834
7091 7374 8831
5th Prize Rs.100/-
2276 2490 2920 4137 5312 6941 7327
8044 8269 9046
6th Prize Rs.50/-
0249 1679 3329 4784 6621 8597 9346
0479 1738 3776 4933 6729 8636 9371
0630 1804 3813 4952 6779 8658 9437
0682 1878 3934 4982 6999 8722 9514
0939 1879 4073 4988 7135 8784 9599
1021 1983 4123 5334 7149 8785 9658
1114 2023 4142 5458 7257 8840 9786
1119 2273 4388 5599 7297 8907 9794
1129 2393 4389 5613 7445 8928 9843
1197 2631 4418 5651 7481 8931 9927
1246 2654 4439 5683 7596 8965
1294 2767 4503 5757 8193 9111
1317 2902 4535 6174 8460 9288
1421 3053 4587 6448 8467 9295
1659 3288 4725 6561 8491 9301

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:30/11/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 139656
2nd Prize Rs.7000/- 85127
3rd Prize Rs.3500/-
17924 28208 39216 41256 52151
52933 63574 74225 85604 96768
4th Prize Rs.200/-
0193 1052 2709 6391 6653 7144 8644
9067 9238 9431
5th Prize Rs.100/-
3159 5271 5357 5420 6561 7622 7854
8848 9403 9775
6th Prize Rs.50/-
0047 0927 2537 4460 6046 7663 8735
0200 0944 2732 4651 6089 7688 8770
0275 1179 2741 5034 6094 7737 8910
0278 1315 2763 5078 6213 7863 8915
0339 1415 2826 5172 6299 7933 9127
0508 1627 2842 5181 6419 7944 9273
0551 1666 2904 5283 6528 7951 9561
0616 1770 3247 5290 6604 7969 9715
0622 1783 3556 5339 6817 7978 9967
0657 1862 3742 5390 6902 8011 9994
0659 1885 3948 5564 7087 8064
0805 2087 4060 5568 7118 8173
0812 2303 4138 5710 7240 8542
0868 2343 4271 5960 7402 8607
0873 2493 4335 6032 7423 8637

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 351930
2nd Prize Rs.7000/- 49378
3rd Prize Rs.3500/-
16663 27646 38473 49984 51204
62281 73749 84409 84876 95339
4th Prize Rs.200/-
2287 2798 3405 6564 7246 7626 7858
8010 9113 9240
5th Prize Rs.100/-
2600 4370 4382 4741 6244 6534 7004
7502 9401 9742
6th Prize Rs.50/-
0212 1457 3124 4576 5541 7310 8852
0238 1597 3136 4590 5683 7397 8964
0492 1777 3151 4613 5768 7437 9211
0549 1821 3220 4623 5896 7472 9246
0551 1932 3323 4648 6091 7683 9328
0561 1968 3459 4751 6295 7748 9476
0562 2188 3520 4997 6454 8037 9769
0599 2235 3542 4999 6641 8168 9797
0613 2273 3636 5096 6708 8458 9816
0682 2364 3941 5132 6723 8469 9997
0847 2457 3958 5160 6731 8495
0991 2584 4079 5252 6754 8519
1020 2590 4290 5408 7138 8647
1161 2716 4329 5480 7179 8716
1408 2851 4485 5535 7285 8828

## వారం - వర్జ్యం

తేది : 01-12-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, కార్తీకమాసం, దక్షిణాయనం, శరదృతువు, బహుళపక్షం
బ.చవితి మ.3.31, పునర్వసు సా.4.40, వ.రా.1.25-3.10, దు.ఉ.8.34-9.19, 2) మ.12.18-1.03, అమృత కాల శుభసమయం ఉ.9.35-10.15
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కొనుగోలు అమ్మకాల వల్ల లాభపడతారు. ఉద్యోగంలో చికాకులు సమసిపోతాయి.

**వృషభం :** గతంలో పొందుపు చేసిన ధనం ఇప్పుడు ఉపయోగపడుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది.

**మిథునం :** మీ మీద నమ్మకాన్ని గుడ్‌విల్‌ను మరింత బలపరచుకుంటారు. వస్తులాభం.

**కర్కాటకం :** ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. స్వల్ప అనారోగ్య సూచన.

**సింహం :** అనేకానేకాలలో అనుభవం మిమ్మల్ని ముందుకు నడుపుతుంది. వస్తులాభం.

**కన్య :** విదేశీయాన వ్యవహారాలు సానుకూలమవుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**తుల :** స్త్రీల సహాయసహకారాలు లభిస్తాయి. సేవాసంస్థలకు హితోధిక సహాయం అందిస్తారు.

**వృశ్చికం :** విదేశీయాన వ్యవహారాలు అనుకూలిస్తాయి. సంతానం కొరకు అధికంగా ఖర్చు చేస్తారు.

**ధనుస్సు :** కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా ఉంటాయి. తనఖా వస్తువులు విడిపిస్తారు. ధనలాభం.

**మకరం :** ప్రతి విషయంలోనూ ఎంతోకొంత స్వతంత్రంగా పొందుతారు. వాహన యోగం.

**కుంభం :** క్రీడారంగంలోని వారికి ప్రత్యేక అభిరుచి. సంఘంలో పేరు ప్రఖ్యాతులు ఇనుమడిస్తాయి.

**మీనం :** భూముల కొనుగోలు వ్యవహారాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యంగా నలతగా ఉంటుంది.

- శ్రీమతి మలుగు శివజ్యోతి, కేశ, హైదరాబాద్

# ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ఫిక్కీ అవార్డు

## - ఉపాధి కల్పనలో ఉత్తమ యూనిర్సిటీగా గుర్తింపు



**మంగళగిరి,నవంబర్ 30,ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మరో ప్రతిష్టాత్మకమైన అవార్డును సొంతం చేసుకుంది.విద్యార్థులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించడంలో సమర్ధవంతమైన పనితీరు కనబరిచి ఉత్తమ యూనివర్సిటీగా ప్రతిష్టాత్మక ఫిక్కీ పురస్కారాన్ని దక్కించుకుంది.ఢిల్లీలోని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) ఏటా విద్యా సంబంధ అంశాల్లో ఉత్తమ పనితీరు కనబరిచే ఉన్నత విద్యా సంస ్థలను గుర్తించి జాతీయ స్థాయిలో అవార్డులను ప్రధానం చేస్తుంటారు.ఇందులో భాగంగా న్యూఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో ఫిక్కీ 9వ ఉన్నత విద్యా పురస్కారాల ప్రధాన కార్యక్రమం జరిగింది.వర్సిటీ తరుపున యూనివర్సిటీ అకాడమిక్ అఫైర్స్ డీన్ డాక్టర్ కల్లూరి వినాయకర్,క్వాలిటి అష్యూరెన్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ కార్తీక్ రాజేంద్రలు నిర్వాహకుల నుంచి అవార్డును అందుకున్నారు. ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీ 2017నుంచి ఏటా విద్యార్థులకు నూరుశాతం ప్లేస్‌మెంట్ కల్పిస్తూ ప్రత్యేక గురి ్తంపును సొంతం చేసుకుంది.పరిశ్రమల అంచనాలకు అనుకూలంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగు పర్చడమే పాఠ్యప్రణాళిక,బోధనల్లో సమగ్రమైన మార్పులు చేపటి ్ట ఉత్తమ ఫలితాలను సాధిసు ్తంది.ఫిక్కీ అవార్డు రావడానికి కారణమైన కార్పొరేట్ రిలేషన్స్ అండ్ కెరీర్ సర్వీసెస్ డైరెక్టరేట్‌కు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరాలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**-డాక్టర్ కార్తీక్‌కు యంగ్ సైంటిస్ట్ అవార్డు**

త్రివేంద్రం లోని బయోటిక్ రీసెర్చ్ సొసైటీ 2022సంవత్సరానికి గాను పరిశోధనా రంగంలో విశేష సేవలు అందిస్తున్న శాస్త్రవేత్తలకు అవార్డులను వెల ్లడించింది.ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని ఎన్విరాన్‌మెంట్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కార్తీ ్క్ రాజేంద్రను ప్రతిష్టాత్మక యంగ్ సైంటిస్ట్ అవార్డును ప్రకటించింది. త్రివేంద్రంలోని రెసిడెన్సీ హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ జిడి యాదవ్ చేతుల మీదుగా కార్తీక్ అవార్డును అందుకున్నారు.శాస్ర ్త సాంకేతిక రంగాల్లో డాక్టర్ కార్తిక్ రాజేంద్రన్ జరుపుతున్న పరిశోధనలు, పబ్లికేషన్లను దృష్టిలో పెట్టుకొని బయోటిక్ రీసెర్చ్ సొసైటీ అవార్డుకు ఎంపిక చేసింది.ఈ పురస్కారం కింద రూ.25వేల నగదు పారితోషికం, మెమోంటో, ప్రశంసాపత్రాన్ని కార్తీక్ రాజేంద్రన్‌కు అందజేశారు.

# కొత్త యేడాదిలో రాష్ట్రంలో 20 సాధారణ, 17 ఐచ్చిక సెలవులు

## - ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వచ్చే ఏడాది సాధారణ శెలవులను ప్రభుత్వం ప్రకటించింది. ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని అనుసరించి మొత్తం 20 సాధారణ శెలవులు,17 ఐచ్ఛిక శెలవులు వచ్చే ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతాయి. జనవరి15,16ను సాధారణ శెలవుల జాబితాలో ప్రభుత్వం చేర్చింది.బోగి,అంబేద్కర్ జయంతి ఆదివారం, దుర్గాష్టమి రెండ శనివారం వచ్చినట్లు వివరించింది. ఏప్రిల్ 9ని ఉగాది శెలవుగా ప్రకటించింది.జనవరి 15 మకర సంక్రాంతి,16న కనుమ,26న రిపబ్లిక్‌డే, మార్చి8న మహాశివరాత్రి, మార్చి 25న హోలి,మారి ్చ 29న గుడ్‌ఫ్రైడే, ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రామ్ జయంతి, ఏప్రిల్9 ఉగాది,ఏప్రిల్11న రంజాన్, ఏప్రిల్17న శ్రీరామనవమి,జూన్17న బక్రీద్,జూలై17న మెహరం, ఆగస్టు ్ట15న స్వాతంత్ర ్యదినోత్సవం, ఆగస్టు26న కృష్ణా ్ణష్టమి, సెప్టెంబరు 7న వినాయకచవితి,సెపె ్ట ్టంబరు 16న మహ్మమద్ ప్రవక్తి జయంతి,అక్టోబరు2న మహాత్మాగాంధీ జయంతి,అక్టోబరు 11న దుర్గాష్టమి, అక్టోబరు 31 దీపావళి,డిసెంబరు 25న క్రిస్మస్ శెలవులుగా ప్రభుత్వం ప్రకటించింది. ఐచ్ఛిక శెలవుగా న్యూ ఈయర్స్‌డేగా జనవరి1ని,జనవరి25న హజరత్ ఆలీ జయంతి,ఫిబ్రవరి7న షబ్బీమీరాజ్. ఏప్రిల్1న షాహదాత్ హజరత్ ఆలీ జయంతి,ఏప్రిల్5న జమాతుల్ వేదా,మే 10న బసవజయంతి, మే 23న బుద్ధపుర్ణిమ, జూన్25న ఈద్‌ఈ గదీర్,జూలై7న మోహర ం, ఆగస్టు 15న పారీ ్శ జయంతి.ఆగస్టు 16 వరలక్ష్మి వ్రతం,. అక్టోబర్2న మహాలయ అమావాస్య, అక్టోబరు15న యాజ్‌దాహుమ్ షరీఫ్,నవంబరు15న కార్తీక పౌర్ణమి/ గురునానక్ జయంతి, నవంబరు16న హజరత్ సయ్యద్ మహ్మమద్ జయంతి,డిసెంబరు 24న క్రిస్మస్‌ఈవ్,డిసెంబరు216న బాక్సి ంగ్ డేలను ఐచ్ఛిక శెలవులుగా ప్రభుత్వం స్పష్టీకరించింది.



మాకెన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న గిడుగు రుద్రరాజు

# ఏపి ఎన్నికలపై ఏఐసిసితో చర్చలు

**విజయవాడ, నవంబర్ 30, ప్రభాతవార్త' :** ఏఐసిసి కోశాధికారిగా నియమితులైన అజయ్ మాకెన్ గురువారం ఏపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ను ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఎన్నికలకు సంబంధించి పలు వివరాలు తెలుసుకున్నారు. గురువారం గిడుగు రుద్రరాజు ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని అభినందిస్తూ పుష్పగుచ్ఛమందించారు. ఈ సందర్భంగా మాకెన్ ఏపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించాల్సి వ్యూహాలు, పార్టీ అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలను చర్చించారు.

# వేదోక్తంగా గణపయ్యకు పూజలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 30, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మ ఆలయం లో వేంచేసివున్న శ్రీ సిద్ది, బుద్ది సమేత గణపతికి గురువారం అర్చకులు వేదోక్తంగా పూజలు నిర్వహించారు. సంకటహర చతుర్ది సందర్భంగా ఆలయ పాత రాజగోపురం వద్ద వున్న శ్రీ స్వామి అమ్మవార్లకు పూజాది క్రతువులు పూర్తి చేసి, ధూప, దీప, నివేదనలు సమర్పించారు.



**- సహస్ర లింగార్చన లో విశేష పూజలు:** దుర్గమ్మ ఆలయంలో అర్చక స్వాములు లోక సంక్షేమార్థం సహస్ర లింగార్చనను గురువారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

# ఎన్నికలొస్తున్నాయనే.. జగన్ ఇపుడు బిసిల జపం

## నాలుగేళ్లులో చేసింది శూన్యం - సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించిన సర్కార్

## వైఎస్సార్సీ పాలనలో ఒక్క బిసి నాయకుడికైనా ప్రాధాన్యం ఉందా?

## మీడియా సమావేశంలో టిడిపి నేత బుద్ధా వెంకన్న ధ్వజం

**అమరావతి, నవంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్ల పాలనలో జగన్‌రెడ్డి బిసిలకు చేసింది శూన్యమని, ఇపుడు ఎన్నికలు సమీపిస్తున్నాయనే జగన్ బిసిల జపం మొదలుపెట్టారని టిడిపి మాజీఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న ఆరోపించారు. తన భజన చేసే 50మంది బిసిలకు పదవులిస్తే మొత్తం బిసివర్గాన్ని ఉద్ధరించినట్టు కాదని జగన్‌రెడ్డి గ్రహించాలన్నారు. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తడిగుడ్డతో బిసిల గొంతు కోసింది ఎవరయ్యా అంటేచిన్నపిల్లలు కూడ జగన్‌రెడ్డి అని చెబుతారన్నారు. జగన్ సిఎం అయ్యాక 74 మంది బిసిల్ని దారుణంగా హత్యచేయించి దాదాపు 800మందిపై అక్రమ కేసులు పెట్టి వేధించారని వెంకన్న ధ్వజమెత్తారు.. జగన్‌రెడ్డి ముమ్మాటికీ బిసిల ద్రోహి అని అన్నారు. సజ్జల బిసిల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. బిసిల గురించి వైకాపా అధ్యక్షుడిగా, సిఎంగా జగన్ మాట్లాడాలని అన్నారు. బిసిల గురించి మాట్లాడటానికి ప్రభుత్వంలో, వైకాపాలో సరైన బిసి నాయకుడే లేరా? అనిప్రశ్నించారు. బిసిల సంక్షేమానికి వెచ్చించాల్సిన రూ.75 వేలకోట్ల సబ్‌ప్లాన్ నిధులను ప్రభుత్వం దారిమళ్లించిందన్నారు.. టిడిపి ప్రభుత్వంలో బిసి ఫెడరేషన్లు, కార్పొరేషన్ల ద్వారా 4 లక్షల మందికి రూ.3,700 కోట్ల స్వయం ఉపాధి రుణాలు అందిస్తే, జగన్‌రెడ్డి 56 ఉత్తుత్తి బిసి కార్పొరేషన్లు పెట్టి రూపాయి కూడ సాయం చేయంది నిజం కాదా? అని అన్నిప్రశ్నించారు. రాష్ట్రాన్ని 5 భాగాలుగా విడగొట్టి, తనవర్గం వారిని సామంతరాజులుగా నియమంచి, వారి ద్వారా జగన్ తనదోపిడీని సాగిస్తుంది నిజం కాదా? అని నిలదీశారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఒక్క జిల్లాలో అయినా ఒక్క బిసి నాయకుడికి తగిన ప్రాధాన్యత, ప్రాముఖ్యం జగన్ పాలనలో ఉందా? అని ప్రశ్నించారు. బిసి మంత్రులు బస్సుయాత్రం అనే దానికంటే బేవర్స్ మంత్రుల బస్సుయాత్ర అంటే సముచితంగా ఉంటుందన్నారు. పేరుకే బిసి మంత్రులని వారికి ఎలాంటి అధికారం, హక్కులు లేవన్నది ప్రజలకు కూడ బాగా తెలుసు అని అన్నారు. బిసిల్లో ఎక్కువ మంది పేదలే అని, వారిలో చాలా మంది పూటగడవటమే కష్టంగా జీవిస్తుంటారని అన్నారు. అలాంటి బిసిల కడుపుపై కొట్టేలా జగన్‌రెడ్డి ఇసుకదోపిడీకి తెరతీశారన్నారు. కల్తీమద్యాన్ని అధిక ధరకు నగదు చెల్లింపులకు అమ్ముతూ బిసల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు. టిడిపికి పడే బిసి ఓట్లు తొలగించటానికే కులగణన అంటున్న జగన్: త్వరలోనే తమ పార్టీ అధినేత చంద్రబాబుతో టిడిపి బిసి నేతలమైన తాము సమావేశమై. ప్రజల్లోకి వెళ్లేలా కార్యచరణ ప్రకటిస్తామన్నారు.. జగన్‌రెడ్డి ఆయనమంత్రులు బస్సుయాత్ర చేసినా బిసిలుఎవరూ వారిని ఆదరించటం లేదన్నారు.. టిడిపి బిసి నేతలమైన తాము ఆటోల్లో వెళితేనే బిసిలు తమను అక్కున చేర్చుకుంటారని అన్నారు. జగన్‌రెడ్డి చేయిస్తానంటున్న కులగణన ముమ్మాటికీ బిసిల మధ్య చిచ్చుపెట్టటానికే అని అన్నారు. తెలుగుదేశానికి పడే బిసిల ఓట్లు తొలగించడానికే జగన్ ఇపుడు కులగణన అంటున్నారన్నారు. బిసిలు ప్రతిరోజు తమ ఓటు ఉందో లేదో సరిచూసుకోవాలని ఆయన కోరారు..ఓటు లేకుంటే అధికారులకు ఫిర్యాదు చేసి పోరాడైనా ఓటుకార్డుపొందాలన్నారు.





# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగనన్నే ముఖ్యమంత్రి కావాలి

## ఎపి నీడ్స్ జగన్ సభలో ప్రసంగిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘువేంద్ర

**జగ్గయ్యపేట, నవంబర్ 30, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రం బాగుండాలన్నా, ప్రజలంతా ఆనందంగా జీవించాలన్నా, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరాఘాటంగా కొనసాగాలన్నా వైఎస్ జగన్మోహనరెడ్డే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం లోని 9వ సచివాలయం పరిధిలో 19, 20 వార్డులకు సంబంధించి ప్రభుత్వవిప్, టిటిడి బోర్డు డైరెక్టర్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఆదేశాలతో గురువారం ఏపి నీడ్స్ జగన్ సభ నిర్వహించారు. సభలో చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలనలో ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. జగనన్న పాలనలో ప్రతి ఇంటికి లక్షకుపైగా లబ్ధి చేకూరిందన్నారు. నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ ఉదయభాను కృషితో ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని, తిరిగి ఉదయభానును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. కాగా కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ లాలు, గృహ సారధులు పాల్గొన్నారు. విప్ ఉదయభాను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమంతో క్షుద్బాధ తీర్చుకున్నారు.

# కోర్టుకు రండి, కొలతలు తీయిస్తాం

## పోలీసు నియామకాల్లో అవకతవకలపై స్పందించిన హైకోర్టు

విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి: సబ్ ఇన్స్‌స్పెక్టరు ఆఫ్ పోలీసు నియామకాల్లో అభ్యర్థుల ఎత్తు కొలతల్లో అవకతవకలు జరిగాయనే అభియోగంపై దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు స్పందించింది.ఈ కేసు విచారణలో భాగంగా ఫిర్యాదుదారులందరిని డిసెంబరు4న హైకోర్టుకు రావాలని ఆదేశించింది.ఇప్పటికే ఏపీ హైకోర్టు గత విచారణ సందర్భంలో ఎత్తు కొలత విషయంలో అక్రమాలు జరిగాయనే అభియోగాలపై వాస్తవాలను నిర్ధారించడానికి పిటిషన్‌దారులను న్యాయస్థానం పరిధిలో మెజర్‌మెంట్లు తీసుకుంటామని స్పష్టం చేసింది.ఈ విషయంలో ఫిర్యాదుదారుల అభియోగం నిరూపణ కాకుంటే ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా విధిస్తామని వెల్లడించింది,.ఈ క్రమంలో ఈ కేసులో పిర్యాదుదారుల తరపు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ అఫ్‌డవిట్ దాఖలు చేసారు.ఈ పత్రంలో గతంలో రిజరుర్వ సబ్ ఇన్స్‌స్పెక్టర్‌గా పనిచేసిన వ్యక్తిని కుడా ఎత్తు సరిపోలేదంటూ తిరస్కరించారని వివరించారు.అంతే కాకుండా గతంలో హైకోర్టు సమక్షంలో ఎత్తు తీసుకుంటామన్న అంశానికి పిటిషన్‌దారులు సిద్దంగా ఉన్నారని తెలిపారు.2019లో ఎత్తు విషయంలో క్వాలిఫై అయిన అభ్యర్థులను 2023లో అనర్హులుగా ప్రకటించిన అంశంపై పలువురు పోలీసు ఉద్యోగాభ్యర్థులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.దీంతో ఎస్ఐ పరీక్షా ఫలితాల వెల్లడిపై హైకోర్టు స్టే ఇచ్చింది.పిటిషన్ దారులందరిని కొలతల కోసం హైకోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది.

**ధవళేశ్వరం బ్యారేజీ దగ్గరల్లో ఇసుక తవ్వకాలు జరపొద్దు** ధవళేశ్వరం బ్యారేజీ దగ్గరల్లో గోదావరి నదిలో ఇసుక తవ్వకాలు జరపొద్దు అని ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఇక్కడ తవ్వకాలను ఆపివేయాలని ఆదేశించింది. ఇసుక తవ్వకాలను నిలువరించడంలో విఫలమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్,జస్టిస్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను జారీ చేసింది.

# అల్లూరి జిల్లాలో చెట్టుకు వలకు మధ్య వేలాడిన చిరుత

**అడ్డతీగల, నవంబరు 30, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలం ఎల్లవరం..పాపంపేట మధ్య ఒరైతు వరిపొలాన్ని కోతులు నుండి రక్షణకు ఏర్పాటు చేసిన వలలో చిక్కుకున్న చిరుత సమీప చెట్టుకు వ్రేలాడి దృశ్యాన్ని ఒరైతు శుక్రవారం ఉదయం చూసి వెంటనే అటవీ, పోలీసు, రెవిన్యూ అధికారులకు సమాచారం ఇచ్చాడు. రెవిన్యూ అటవీశాఖ అధికారులు, పోలీసులు సుమారు 130 మంది శ్రమించారు. అప్పటికీ చిరుతను రక్షించడానికి మార్గం కన్పించలేదు. వైజాగ్ జూ నుండి డా.పురుషోత్తం, ప్రత్యేక బృందాలను రప్పించి 11 గంటలు శ్రమించారు. కాని చిరుత చనిపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి. చిరుతను ఒరైతు ఉదయం 6గం.లకు చూసి సమాచారం ఇవ్వడంతో రెవిన్యూ, అటవీ, పోలీసులు కాపాడటానికి శ్రమించారు. డిఎఫ్ఓ నరేంద్రన్ పర్యవేక్షణలో సబ్‌డిఫ్ఓ రామారావు, అడ్డతీగల రేంజర్ షేహ్వా కృషి చేసారు. రాజమండ్రి, వైజాగ్ అటవీశాఖ అధికారులకు చిరుత పరిస్థితిపై సమాచారం ఇచ్చారు. వైజాగ్ జూ నుండి వచ్చిన వైద్యులు డా.పురుషోత్తం, నలుగురు రెస్క్యూటీమ్ సభ్యులు ప్రణాళిక పద్ధతిలో చిరుతను దూరం నుండి పరిశీలించారు. గన్ ద్వారా చిరుతకు మత్తు మందును ఇచ్చారు. బోనులో బందించిన చిరుతను అరగంట తరువాత పరిశీలించారు. జూ డా.పురుషోత్తం, రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్‌కుమార్‌లు సంయుక్తంగా చిరుతను పరిశీలించి చనిపోయినట్లుగా ధ్రువీకరించారు. అడ్డతీగల మండల తహాశీల్దారు తాతరావు, సెక్రటరీ శ్రీనివాస్, విఆర్వో బాలయ్యల సమక్షంలో చిరుత మృతదేహానికి శవపంచనామాను నిర్వహించారు. అనంతరం చిరుత దొరికిన ప్రాంతానికి 40 మీటర్లు దూరంలో చిరుత దేహానికి ధహన సంస్కారాలను నిర్వహించారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా లక్షబిల్వార్చన



**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** హిందూపుణ్యక్షేత్రం తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న శైవాలయం తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో గురువారం లక్షబిల్వార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 3గంటలకు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి అబిషేకం, అలంకారం, అర్చన నిర్వహించారు. ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు లక్షబిల్వార్చన సేవ జరిగింది. లక్షబిల్వ పత్రాలతో స్వామివారిని అర్చించారు. సాయంత్రం చంద్రశేఖరస్వామి ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగించారు.

కార్తీకమాస విశేషపూజల్లో భాగంగా లక్షకుంకుమార్చన జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## పద్మావతి హృదయాలయంకు రూ.1.51కోట్లు వైద్యపరికరాలు విరాళం



**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు 1.51కోట్ల రూపాయలు విలువైన వైద్య పరికరాలు కొనుగోలుకు విరాళం అందించారు. బెంగుళూరుకు చెందిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ సిఎండి సిబి అనంతకృష్ణన్ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి ఈ విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు గురువారం ఉదయం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆధ్వర్యంలోపద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డితో హిందుస్థాన్ ఏరోనాటిక్స్‌లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ సిఎండి అనంతకృష్ణన్ మాట్లాడుతూ టిటిడి ఆధ్వర్యంలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ అద్భుతమైన సేవలందిస్తోందని, ఎంతోమంది పేదలు మెరుగైన గుండె వైద్యసేవలు పొందుతున్నారని కొనియాడారు. ఈ ఆస్పత్రికి అవసరమైన మూడు ఆపరేషన్ థియేటర్ అనస్థీషియా వర్క్‌స్టేషన్ వెంటిలేటర్స్ విత్ మానిటర్స్ కొనుగోలుకు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా విరాళం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, సివిఎస్ఓ నరసింహకిశోర్, సంస్థ హెచ్ఆర్ డైరెక్టర్ ఎబి ప్రధాన్, సీనియర్ మేనేజర్ సామెన్‌చౌదరి, ఎఫ్ఏసిఎఓ బాలాజీ, అదనపు ఎఫ్ఏసిఎఓ రవిప్రసాదు పాల్గొన్నారు.

## తిరుమలలో చంద్రబాబుకు సాదర స్వాగతం - నేటి ఉదయం తిరుమలేశుని దర్శనం



**తిరుమల,నవంబర్30ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. కుటుంబసభ్యులతో కలసి తిరుమలలోని రచన అతిధిగృహం వద్దకు విచ్చేసిన చంద్రబాబుకు టిటిడి నుండి సాదర స్వాగతం లభించింది. టిడిపి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి అమరనాధరెడ్డి, తెలుగుయువత రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ, తిరుపతి ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహ యాదవ్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. తిరుమల స్థానికులు, అభిమానులు పెద్దసంఖ్యలో అతిధిగృహం వద్దకు చేరుకుని అధినేతకు ఆత్మీయ స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేస్తున్న ఆయన శుక్రవారం ఉదయం 7గంటలకు విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కుటుంబసమేతంగా ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోనున్నారు. అనంతరం ఉదయం 9.30గంటలకు తిరుమలనుండి బయలుదేరి విజయవాడకు వెళతారు. తిరుమలలో ఆయన బసచేసిన ప్రాంతంలో అసాధారణ భద్రత కల్పించారు. చంద్రబాబు వెంట ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఉన్నారు. అంతకుముందు సాయంత్రం తిరుపతి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న చంద్రబాబుకు పార్టీ నేతలు, అభిమానులు, మాజీ ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికారు. దారిపొడవునా వర్షాన్ని లెక్క చేయకుండా అభిమానులు, కార్యకర్తలు తిరుపతిలో రోడ్లపై నిరీక్షించి తమ నేతకు స్వాగతం పలికారు. కాగా గురువారం రాత్రి చంద్రబాబు కుటుంబ సభ్యులు తిరుమల క్షేత్రసాంప్రదాయాన్ని పాటిస్తూ తొలుత వరాహస్వామి ఆలయం చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# గంగమ్మ తల్లి సరిహద్దురాళ్లు పునఃప్రతిష్ఠ

## - 5,6న ఏడుగంగమ్మల జాతర

**శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో ఈనెల 6వ తేదీన రాష్ట్రంలో ఎక్కడా నిర్వహించని విధంగా ఏడుగంగమ్మల జాతర నిర్వహించనున్నారు. ఇందుకు సంబందించి పట్టణంలో ఏడుచోట్ల సరిహదు ్దరాళ్ళకు పూజలు నిర్వహించడం ఆనవాయితీ. గురువారం శ్రీకాళహస్తి పట్టణానికి సకలశుభాలు చేకూరేలా తెట్టుసరిహద్దు రాళ్ళను శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరుతాకర శ్రీనివాసులు ఆధ్వర్యంలో పెండ్లి మండపం పొన్నాలమ్మ, బాబుఅగ్రహారం అంకమ్మ తెట్టురాళ్ళ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా స్థానిక ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి బియ్యపు శ్రీవాణి ముఖ్యఅతిధిగా విచ్చేసి తెట్టురాళ్ళకు భూమిపూజ చేశారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలో ఈనెల 5,6తేదీల్లో ఏడుగంగమ్మల జాతరను నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఆలయ ఛైర్మన్ అంజూరుతారక శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణ సరిహద్దులు తెలియజేసి గంగమ్మ తెట్టు రాళ్ళు కొన్ని కాల క్రమేనా శిధిలం కాగా వాటిని పునఃప్రతిష్ఠించే కార్యక్రమాన్ని శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఏడుగంగమ్మల కమిటీ చేపట్టిందన్నారు. పట్టణంలోని కోర్టు సమీపంలో పెండ్లి మండపం పొన్నాలమ్మ, సరిహద్దురాయి, అలాగే విజ్ఞానగిరి కుమారస్వామి తిప్ప సరిహద్దు, బాబుఅగ్రహారం అంకమ్మ, తెట్టురాయి పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత ఏడుగంగమ్మల ఆలయంలో తెట్టురాళ్ళకు విశేషపూజ కార్యక్రమాలును సంప్రదాయ పద్దతిలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఏడుగంగమ్మలను ఏడుచోట్ల ప్రతిష్ఠించడం ఆనవాయితీ. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంజూరుబాలసుబ్రమణ్యం, పోలస్వామి స్వర్ణ మూర్తి, షణ్ముగం, శేఖర్, గణేష్, జగదీష్, కార్తికేయన్, సత్య, కోట్నూరుహరనాధ్‌నాయుడు, జలగం కిషోర్‌కుమార్, గిరిప్రసాద్‌గౌడ్, కిరణ్, బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

సైన్యానికంటే చక్కని రక్షణ ఇచ్చేది ఉత్తమ శిక్షణ పొంది, నియంత్రణలో ఉన్న మనస్సు.

-స్వామి చిన్మయానంద

# ఖరీదైన వ్యాపారంగా ప్రజాస్వామ్యం?

రా జ్యం వీరభోజ్యం అన్నరాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని నేటికీ మన నేతలు మరిచిపోలేకపోతున్నారేమోననిపిస్తున్నది. డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులాపారించో, టక్కుటమార విద్యలు ఎన్ని అయినాప్రదర్శించి విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా అధికశాతం నేతలు వ్యవహరిస్తుండడంతో రాజకీయాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టిన సంప్రదాయం కాకపోయినా రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. రాత్రికిరాత్రే పార్టీలు మార్చడానికి వెనుకాడడం లేదు. ప్రజలు ఏమనుకుంటారో, వారికి ఏమని సమాధానం చెప్పుకోవాలో తదితర విషయాలు ఏమీ పట్టించుకోవడం లేదు. ఎవరు ఏమనుకున్నా, ఎన్ని చీదరింపులు ఎదురైనా పదవుల ఆరాటంలో అవేమీ కన్పించడం లేదు. ఈ ఆరాటపోరాటంలో చట్టం, నిబంధనలను ఖాతరు చేయడంలేదు. అధికారులన్నా, చట్టమన్నా జంకుబొంకు లేకుండాపోతున్నది. ప్రస్తుతం ఐదు రాష్ట్రాలకు జరుగుతున్నఎన్నికల్లో పట్టుబడుతున్న బంగారం,డబ్బు, చీరలు, తదితర వస్తువులను పరిశీలిస్తే ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు అవీఇవీ అనికాదు. ఏవి ఇస్తే వారు తమకు ఓటువేస్తారననే తర్జన భర్జనలు చేసి అందిస్తున్నారు. నువ్వెంత ఇస్తే నేనంత ఇస్తా పోటీపడి డబ్బులు పంచుతున్నారు. అందులోనూ దశలవారీగా డబ్బులు అందిస్తున్నారు. ఇలాంటివి ఎన్నో పోలీసులకు పట్టుబడిన వాటిల్లో ఉన్నాయి. ఇవి ఎవరో ఇచ్చిన సమాచారం మేరకో లేక ఆకస్మిక తనిఖీల్లో పట్టుబడుతున్నవి మాత్రమే. వారి దృష్టికి రాకుండా జరుగుతున్నవి ఇంతకు వందరెట్లు ఎక్కువగాఉండవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల తనిఖీల్లో దాదాపు ఎనిమిదివందల కోట్ల రూపాయల వరకు విలువ చేసే నగదు, మద్యం, మాదకద్రవ్యాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఒక్కరోజే మూడువందల కోట్ల రూపాయల విలువైన మద్యం, మాదకద్రవ్యాలు, నగదు పట్టుబడింది. బుధ వారం రాత్రి కూడా భారీగానే డబ్బు పంపిణీ జరిగింది.కొందరు పోలీసు అధికారులు కూడా ఈ అక్రమాల్లో భాగస్వాములు కావడం అత్యంత దురదృష్టకరం. బుధవారం నలుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు కూడా వేశారు. ఇందుకు ప్రధాన కారణం చట్టం పట్ల భయభక్తులు లేకపోవడమే. ప్రధానంగా ఈ కేసుల పరిష్కారంలో జరుగుతున్న తీవ్రజాప్యం ఇలాంటి వారికి ధైర్యాన్ని ఇస్తున్నది. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినట్లు దాఖలైన కేసులు యేళ్లతరబడి వివిధ స్థాయిల్లో కోర్టుల్లో పెం డింగులో ఉంటున్నాయి. వాటి తీర్పు వచ్చేసరికి ఐదేళ్ల కాలపరిమితి దాటి మళ్లీ కొత్తగా ఎన్నికలు వస్తున్నాయి. పెరుగుతున్న కేసులకు అనుగుణంగా కోర్టుల సంఖ్యను, సిబ్బందిని పెంచకపోవడం వల్ల ఇతర కేసులతో పాటు ఈ కేసులు కూడా పెండింగులో ఉంటున్నాయి. ఈ కేసులన్నీ పూర్తి కావడానికి ఎన్ని దశాబ్దాలు పడుతాయో చెప్పలేని పరిస్థితి.అందుకే 'సత్వర న్యాయం ముగింట న్యాయం'అనే నినాదంతో 1990లో ప్రారంభమైన న్యాయ సంస్కరణలు నేటికీ వాస్తవ రూపం దాల్చలేకపోతున్నాయి. కోర్టుల్లో జరుగుతున్న జాప్యం కారణమే ఈ వక్ర మార్గానికి దోహదం చేస్తున్నది. రాజకీయాల పట్ల ఏహ్యాభావం ఏర్పడుతున్నది. విద్యావంతులు, మేధావులు రాజకీయాల్లోకి రావడానికి అంతగా ఇష్టపడడం లేదు. భవిష్యత్తును తీర్చిదిద్ది దేశాన్ని పురోగాభివృద్ధివైపు నడిపించాల్సిన వారిపై ఈ భావం నెలకొనడం సమాజానికి ఏమాత్రం మంచిదికాదు. గతంలో ఎంతో పటిష్టంగా విద్యార్థి సంఘాలు ఉండేవి. వాటికి ఎన్నికలు జరిగేవి. అక్కడి నుంచి నాయకుడు ఉద్భవించేవాడు. విద్యాసమస్య లేకాక సాధారణ పౌరులసమస్యలకు కూడా ఆనాటివిద్యార్థి నాయకులు స్పందించేవారు, ఉద్యమించేవారు. ప్రజా సమస్యలపై విద్యార్థిసంఘాలకు ఒక అవగాహన ఉండేది. విశాఖ ఉక్కు ఉద్యమం విద్యార్థి నాయకులు నిర్వహించిందే. మొత్తంమీద ఎన్నికలు జరుగుతున్న తీరుచూస్తే ప్రజాస్వామ్యం ఖరీదైన వ్యాపారంగా మారిపోయింది. అంగ, ఆర్థికబలం ఉన్నవారి గుత్తసొత్తుగా రూపు దాల్చుకుంటున్నది. మూటలకొద్దీ నల్లధనం, సంచుల కొద్దీమద్యం, మాదకద్రవ్యాలు సరఫరా చేయగలిగినవారే ఎన్నికలకు అర్హులనే అభిప్రాయం బలపడుతున్నది. దశాబ్దాల తరబడి పార్టీ సేవలో కాలంగడిపిన సామాన్య కార్యకర్తలు ఈ పోటీలకు దూరమైపోతున్నారు. దాదాపు అన్ని పార్టీల్లో ఇదేధోరణి పెరిగిపోతున్నది.కులం,డబ్బుతోపాటు నేరచరిత కలిగినవారి అభ్యర్థిత్వాలే పరిశీలనలోకి వస్తున్నాయి. అలాంటి వారిని రెడ్‌కార్పెట్‌తో పార్టీల్లోకి స్వాగతం పలుకుతున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నికల్లో నెగ్గిన వ్యక్తి ఆ డబ్బు తిరిగిరాబట్టుకోకుండా ఉంటాడా? ఇందుకు ఆయన ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని దోచుకోకుండా ఎలా ఉండగలుగుతారు? అందుకే రాజకీయాలకు సామాన్య కార్యకర్తలే కాకుండాఆదర్శవిధానాలు, నీతినిజాయితీలు దూరంగా నెట్టబడుతున్నాయి.గెలుపుగుర్రాల కోసమే పార్టీలు అన్వేషిస్తున్నాయి. ఏమిచేసైనా, మరెన్ని తప్పులకు పాల్పడి అయినా విజయదక్కించుకోగలడనే నమ్మకంతో టిక్కెట్లు కేటాయించే దుస్సంప్రదాయానికి రాజకీయాలు దిగజారాయి.తాము చేసినతప్పులు ఎక్కడ తమను భూస్థాపితం చేస్తాయో అనే అనుమానంతో పదవీవ్యామోహంతో భయపడిపోయి ఆత్మవిశ్వాసం కోల్పోయి నైతిక విలువలకు తిలోదకాలిచ్చి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మంటగలుపుతున్న కొందరు రాజకీయ నేతల చర్యలు ఈ నీచ సంకుచిత పరిణామాలకు తోడ్ప డుతున్నాయి.ఈపరిస్థితి పెరిగిపోవడం ఆందోళన కలిగించే అంశం. దీనికి పరిష్కారం ప్రజాచైతన్యం ఒక్కటే.

# రేపటి ఉజ్వల భవితవైపు దిశానిర్దేశం

**జి20 అధ్యక్ష బాధ్యతల సమయంలో భారత్ అసాధారణ విజయాలు సాధించడం నాకెంతో సంతోషం కలిగిస్తోంది. ఇది బహుపాక్షికతను పునరుజ్జీవింపచేసింది. దక్షిణార్థగోళ దేశాల గళాన్ని మరింతగా వినిపించింది. ప్రగతి సాధనకు ప్రాముఖ్యమిచ్చింది. అన్నిరంగాల్లోనూ మహిళా సాధికారతకోసం పోరాడింది. ఈనేపథ్యంలో భూగోళం పచ్చగా పరిఢవిల్లడంతోపాటు ప్రపంచ ప్రజానీకానికి శాంతి-శ్రేయస్సు దిశగా ఇప్పటివరకూ మనం సమష్టిగా చేసినకృషి భవిష్యత్తులోనూ కొనసాగుతుందని విశ్వసిస్తూ జి20అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ దేశానికి అప్పగిస్తున్నాం.**



ప్రధాని నరేంద్రమోడీ

భా రతదేశం జి20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టి నేటితో 365 రోజులు పూర్తయ్యాయి. వసుధైక కుటుంబం అంటే ' ఒకే భూమి- ఒకే కుటుంబం- ఒకే భవిష్యత్తు' స్ఫూర్తిని చాటేలా పునరంకితమవుతూ పునరుజ్జీవనానికి బీజం వేసిన క్షణమది. మనం నిరుడు ఈ బాధ్యత స్వీకరించే నాటికి యావత్ ప్రపంచ బహుముఖ సవాళ్లతో సతమతం అవుతోంది. ఆ మేరకు క్షీణిస్తున్న బహుపాక్షికత నడుం కోవిడ్-19 మహమ్మారి దుష్ప్రభావం నుంచి కోలుకోవడం, నానాటికీ పెరుగుతున్న వాతావరణ మార్పుసమస్యలు, ఆర్థిక,అస్థిరత, వర్ధమాన దేశాల్లో రుణభారం తదితరాలన్నీ చోటు చేసుకున్నాయి. అలాగే ఘర్షణలు, వివాదాలు, స్పర్థాత్మకతల మధ్య ప్రగతి సంబంధిత సహకార భావన దెబ్బతిని, పురోగమనం కుంటుపడింది. ఈ నేపథ్యంలో జి20 నాయకత్వ బాధ్యతలు స్వీకరించిన భారతదేశం ఆనాటి దుస్థితి నుంచి ప్రపంచాన్ని గట్టెక్కించి ప్రత్యామ్నాయం చూపాలని నిశ్చయించుకుంది. ఇందులో భాగంగా జిడిపి కేంద్రక ప్రగతి నుంచి మానవ కేంద్రక పురోగమనం వైపు మళ్లాల్సిన అవసరాన్ని స్పష్టం చేసింది. మన మధ్య విభజన తెస్తున్న కారణాన్ని కాకుండా మనల్ని ఏదిఏకం చేయగలదో దానిగురించి గుర్తు చేయడం లక్ష్యంగా నిర్దేశించుకుంది. దీంతో అంతిమంగా అంతర్జాతీయ చర్చలు పరిణామశీలమై కొందరి స్వార్థానికి కాకుండా అందరి ఆకాంక్షలు, ప్రయోజనాలకు పెద్దపీట వేయక తప్పలేదు. అయితే ఇందుకోసం ముఖ్యంగా చేయాల్సిఉందల్లా బహుపాక్షికతలో మూలాల నుంచి సంస్కరణలు తేవడం. 'సార్వజనీనత ఆకాంక్షాత్మకత, కార్యాచరణాత్మకత, నిర్ణయాత్మకత' అనే నాలుగు పదాలు జి20 అధ్యక్ష బాధ్యతల నిర్వహణలో మన విధానమేమిటో సుస్పష్టంగా నిర్వచించాయి.అటుపైన జి20 సభ్యదేశాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదించిన 'న్యూఢిల్లీ దేశాధినేతల తీర్మానం (ఎన్డీఎల్డీ)ఈ సూత్రాల అమలులో మన నిబద్ధతను ప్రస్ఫుటం చేసింది. సార్వజనీనత అన్నది మన అధ్యక్ష పదవికి ఆత్మవంటిది. దీనికి అనుగుణంగా ఆఫ్రికా సమాఖ్య (ఎయు)కు జి20లో శాశ్వతసభ్యత్వం కల్పించడం ద్వారా 55 ఆఫ్రికా దేశాలను ఈ వేదికమీదకు చేర్చాం. దీంతో ప్రపంచ జనాభాలో 80 శాతానికి ప్రాతినిధ్యం వహించే విధంగా జి20 విస్తరించింది. తద్వారా అంతర్జాతీయ సవాళ్లు, అవకాశాలపై మరింత సమగ్ర చర్చలను ఈ క్రియాశీలవైఖరి ప్రోత్సహించింది. ఇక దక్షిణార్థగోళం దేశాల గళం పేరిట భారతదేశం తొలిసారిరెండు దఫాలుగా నిర్వహించిన శిఖరాగ్ర సదస్సు బహుపాక్షికత నవోదయానికి శుభారంభం పలికింది. ఈ విధంగా దక్షిణార్థగోళ దేశాల సమస్యలను భారతదేశం అంతర్జాతీయ చర్చల ప్రధాన స్రవంతిలోకి తెచ్చింది. తద్వారా ప్రపంచ ప్రగతికి మార్గ ప్రణాళికలో వర్ధమాన దేశాలు తమవంతు ప్రాతినిధ్యం వహించే కొత్త శకానికి నాంది పలికింది. సార్వజనీనత అన్నది భారతదేశీయ విధాన ఉత్తేజాన్ని జి20కి వ్యాపింపచేసింది.ఆ మేరకు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి తగినట్లుగా జి20కి భారత నాయకత్వం ప్రజాధ్యక్షతగా రూపొందింది. ఈ మేరకు ప్రజాభాగస్వామ్యం కింద నిర్వహించిన అనేక కార్యక్రమాల ద్వారా 140కోట్ల మంది పౌరులకు జి20 చేరువైంది. ఇందులో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకూ భాగస్వామ్యం ఇవ్వబడింది.అలాగే జి20 నిర్దేశాలకు అనువుగా వాస్తవిక అంశాలపై అంతర్జాతీయ దృష్టిని విస్తృతప్రగతి లక్ష్యాలవైపు మళ్లించేలా భారత్ బాధ్యత వహించింది. ప్రపంచం సాధించాల్సిన లక్ష్యాలపై 2030 నాటి గడువుకు నేడు మనం అత్యంత కీలకమైన మధ్యకాలంలో ఉన్నాం. అందువల్ల 2023కు సంబంధించి జి20 కార్యాచరణ ప్రణాళికను భారత్ రూపొందించింది. ఇది సుస్థిరఅభివృద్ధి లక్ష్యాలను వేగవంతం చేయడంతో పాటు ఆరోగ్యం,విద్య,లింగ, సమానత్వం,పర్యావరణ సమతౌల్యం, పరస్పర అనుసంధానిత సమస్యల పరిష్కారం కోసం విస్తృత కార్యాచరణ ఆధారిత విధానం వగైరాలను సూచించింది.




ఈ ప్రగతి ప్రణాళిక పురోగమనానికి జనహిత మౌలిక సదుపాయాలు (డిపిఐ) అత్యంత కీలకం. ఆ మేరకు 'ఆధార్, యుపిఐ, డిజిలాకర్' వంటి డిజిటల్ ఆవిష్కరణల విప్లవాత్మక ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూసిన భారత్ తనవంతుగా నిర్ణయాత్మక సిఫారసులు చేసింది. జి20 ద్వారా మనం జనహిత మౌలిక సదుపాయాల భాండాగారం ఏర్పాటును విజయవంతంగా పూర్తి చేశాం. దీన్ని ప్రపంచ సాంకేతిక సహకారంలో గణనీయ పురోగమనంగా పేర్కొనవచ్చు. ఈ భాండాగారంలో 16దేశాల నుంచి 50కిపైగా దేశాలు 'డిపిఐ'లున్నాయి. సమగ్రాభివృద్ధి శక్తిని సద్వినియోగం చేసుకునే దిశగా దక్షిణార్థగోళ దేశాలు వీటిని అనుసరించడమేకాక తమదైన 'డిపిఐ'ల నిర్మాణం,వినియోగం కోసం ఈ భాండాగారాన్ని చక్కగా వాడుకోవాలి. మన ఏకైక భూగోళం కోసం తక్షణ,శాశ్వత, సమాన మార్పు సృష్టి లక్ష్యంగా మనం ప్రతిష్టాత్మక, సమగ్రమైన లక్ష్యాలను అనుసరిస్తున్నాం.భూగోళ పరిరక్షణ,పేదరిక నిర్మూలన నడుమ మన ఎంపికకు ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడం ఎలాగో 'ఎన్డీఎల్డీ' నిర్దేశిత 'హరిత ప్రగతి ఒప్పందం' వివరిస్తుంది. పరస్పర పూరకాలైన ఉపాధి-పర్యావరణ వ్యవస్థలు, వాతావరణ స్పృహతో వినియోగం, భూగోళహిత ఉత్పాదనకు తగిన ప్రణాళికను సూచిస్తుంది. ఇక 2030 నాటికి ప్రపంచ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ప్రతిష్టాత్మక రీతిలో మూడురెట్లు పెంచాలని కూడా జి20 తీర్మానం పిలుపునిచ్చింది. మరోవైపు ప్రపంచ జీవ ఇంధన కూటమి ఏర్పాటు, హరిత ఉదజని కోసం సమిష్టి కృషి, పరిశుభ్ర, హరిత ప్రపంచ నిర్మాణంపై జి20 ఆదర్శాలు కాదనలేని నిజాలు. భారత్ అనాదిగా అనుసరిస్తున్న విలువలు ఇవే. అలాగే సుస్థిర జీవనం కోసం జీవనశైలి (లైఫ్) వంటివాటి ద్వారా ప్రపంచం మన ప్రాచీన అనుసరణీయ సంప్రదాయాల ద్వారా ప్రయోజనం పొందవచ్చు. ఉత్తరార్థగోళ దేశాల నుంచి గణనీయ ఆర్థిక సహాయంతో పాటుసాంకేతిక చేయూతను కోరడంద్వారా వాతావరణ న్యాయం-సమానత్వం విషయంలో మన నిబద్ధతను కూడా ఎన్డీఎల్డీ నొక్కి చెప్పింది. కాగా అభివృద్ధికి ఆర్థికచేయూత పరిమాణంలో తొలిసారిగా ఆశించిన మేర రెట్టింపు పెరుగుదల నమోదైంది. ఆ మేరకు ఈ సాయం బిలియన్ల స్థాయి నుంచి ట్రిలియన్ల స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో వర్ధమాన దేశాలు 2030 నాటికి తమ దేశీయ ప్రగతి లక్ష్యాల (ఎన్డీసీ)ను సాధించడానికి 5.9ట్రిలియన్ డాలర్లు అవసరమని జి20 అంగీకరించింది.భారీస్థాయిలో నిధులసమీకరణ అవసరం దృష్ట్యా మెరుగైన, విస్తృత, ప్రభావశీల బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల ప్రాముఖ్యాన్ని కూడా జి20సుస్పష్టం చేసింది. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు చేపట్టాలన్న డిమాండ్ విషయంలోనూ భారత్ ప్రముఖపాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా ఐరాస భద్రతామండలి వంటిప్రధానాంగాల పునర్నిర్మాణం మరింత సమాన ప్రపంచక్రమాన్ని నిర్ధారిస్తుంది.న్యూఢిల్లీ దేశాధినేతల తీర్మానం లింగసమానత్వానికి పెద్దపీట వేసింది. ఆ మేరకు ఇది వచ్చే యేడాదికల్లా మహిళా సాధికారతపై ప్రత్యేక కార్యాచరణ బృందం ఏర్పాటు అవసరాన్ని నొక్కిచెప్పింది. భారత మహిళా రిజర్వేషన్ బిల్లు-2023 ద్వారా పార్లమెంటు రాష్ట్ర శాసనసభలలో మూడింట ఒకవంతు స్థానాలను మహిళలకు కేటాయించడంద్వారా మహిళాచోదక ప్రగతిపై భారత్‌నిబద్ధతను జి20 ప్రతిబింబించింది. విధానపరమైన సమన్వయం, విశ్వసనీయ వాణిజ్యం, ప్రతిష్టాత్మక వాతావరణ కార్యాచరణపై దృష్టిసారిస్తూ ఈ కీలక ప్రాధాన్యాలన్నిటా పరస్పర సహకార స్ఫూర్తిని ఎన్డీఎల్డీ చాటిచెప్పింది.మన అధ్యక్షత సమయంలో జి20 ద్వారా 87నిర్ణయాలుతీసుకోవడంతోపాటు 118పత్రాలకు ఆమోదం సాధించడం గర్వించదగిన అంశం.మును పటితో పోలిస్తే ఇదెంతో గణనీయమైన పెరుగుదల. మన జి20 అధ్యక్షత సమయంలో భౌగోళిక-రాజకీయాంశాలు, ఆర్థికవృద్ధి-ప్రగతిపైవాటి ప్రభావం వగైరాలపైనా చర్చలకుభారత్ నాయకత్వం వహించింది. ఉగ్రవాదం,విచక్షణరహితంగా పౌరుల ప్రాణాలు తీయడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టంచేసింది. అంతేకాకుండా ఉగ్రవాదాన్ని తుదముట్టించడమనే విధానంతోనే ఈ బెడదను నిర్మూలించడం సాధ్యమని స్పష్టంచేసింది. మనం శత్రుత్వం స్థానంలో మానవత్వాన్ని స్వీకరించాలి.ఆమేరకు ఇది యుద్ధయుగం కాదనే వాస్తవాన్ని పునరుద్ఘాటించాలి. జి20 అధ్యక్ష బాధ్యతల సమయంలో భారత్ అసాధారణ విజయాలు సాధించడంనాకెంతో సంతోషం కలిగిస్తోంది.ఇది బహుపాక్షికతను పునరుజ్జీవింపచేసింది. దక్షిణార్థగోళ దేశాల గళాన్నిమరింతగా వినిపించింది. ప్రగతి సాధనకు ప్రాముఖ్యమిచ్చింది.అన్నిరంగాల్లోనూ మహిళా సాధికారతకోసం పోరాడింది.ఈనేపథ్యంలో భూగోళం పచ్చగా పరిఢవిల్లడంతోపాటు ప్రపంచ ప్రజానీకానికి శాంతి-శ్రేయస్సు దిశగా ఇప్పటివరకూ మనం సమష్టిగా చేసినకృషి భవిష్యత్తులోనూ కొనసాగుతుందని విశ్వసిస్తూ జి20అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ దేశానికి అప్పగిస్తున్నాం.●

# ఎయిడ్స్ గురించి అవగాహన అవసరం


రామ కిష్టయ్య సంగన భట్ల

మా నవాళి మనుగడకు పెనుసవాలుగా మారిన ఎయిడ్స్ గురించి ఎన్నో అపోహలు, అనుమానాలు, భయాలు చోటు చేసుకుంటున్నాయి. హెచ్ఐవి ఇప్పటికీ చాలా దేశాలను వణికిస్తోంది. దీనిబారిన కోట్లాది మంది పడగా, తద్వారా లక్షల మంది హెచ్ఐవి సంబంధిత వ్యాధుల కారణంగా చనిపోయారు. డిసెంబరు 1 ప్రపంచ ఎయిడ్స్ దినం. సంభోగాలవల్ల, రక్త మార్పిడి వల్ల,తల్లినుండి బిడ్డకు,కలుషిత సిరంజిలవల్ల ఎయిడ్స్ అనే వ్యాధి సంక్రమిస్తుంది. ముందు ఈ వ్యాధిని ప్రాణాంతక వ్యాధిగా పరిగణించేవారు.కాని శక్తివంతమైన మందులు,ఎయిడ్స్ వల్ల వచ్చే రుగ్మతలను నయం చేసేవి ఉన్నందున ఇప్పుడు ఈ వ్యాధిని మధుమేహం, హైపర్ టెన్షన్ లాంటి వ్యాధుల లాగే ఈ వ్యాధిని కూడా దీర్ఘకాలిక, నియంత్రించడానికి వీలు కలిగే వ్యాధిగా వ్యవహరిస్తున్నారు. ఇది హెచ్.ఐ.వి అను వైరస్ వలన వస్తుంది.ఎయిడ్స్ ఏది ఎక్వైర్డ్ ఇమ్యూన్ డెఫిషియన్సీ సిండ్రోంకు పొట్టిపేరు. శరీరంలో రోగనిరోధక శక్తి, బాహ్యాకారణాల వల్ల తగ్గడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయి. హెచ్ఐవి వైరస్ మనుషులకు మాత్రమే సోకుతుంది.హెచ్ఐవి వైరస్ మనుషులలో చేరిన వెంటనే రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తుంది. తద్వారా వ్యాధిగ్రస్తులు జలుబు తదితర అంటు రోగాలబారిన త్వరగా పడతారు.అంతేకాక వ్యాధి నిరోధకత తగ్గినకొద్దీ ఎయిడ్స్ ఆహ్వానిత వ్యాధులు రావడం మొదలు పెడతాయి. మనుషులలో సహజంగా రోగనిరోధక శక్తి ఎన్నో రోగాలను అడ్డుకుంటుంది. ఆ నిరోధకశక్తి నశించినప్పుడు రుగ్మతలు శరీరంలోకి చేరుకుంటాయి. ఎయిడ్స్ కలిగించే రుగ్మతలు సాధారణంగా, ఆరోగ్యవంతులెవరికీ రావు.జ్వరం,నోటిపూత,చర్మవ్యాధులు, నీరసం, నీళ్లవిరేచనాలు, ఆకలి తగ్గిపోవడం, అలసట, పది శాతం బరువుని కోల్పోవడం,గ్రంథులవాపు, మొదలైనవి హెచ్ఐవి వ్యాధి ప్రధాన లక్షణాలు. కేవలం అపోహ కారణంగానే చాలా ఏళ్లపాటు హెచ్ఐవి బాధితులపై వివక్ష చూపారు.ప్రపంచవ్యాప్తంగా ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ 2016లో యూకేలో నిర్వహించిన ఓ సర్వే ప్రకారం 20 శాతం మంది ప్రజలు లాలాజలం ద్వారా లేదా ఒకరి నొకరుతాకడం ద్వారా హెచ్ఐవి సోకుతుందని నమ్ముతున్నట్లు తేలింది.కానీ తాకడంవల్లో,కన్నీళ్లు, చెమట, లాలాజలం,మూత్రం ద్వారానో హెచ్ఐవి సోకదు. హెచ్ఐవి రక్తం ద్వారా వ్యాపించినప్పటికీ దోమల ద్వారా లేదా రక్తాన్ని పీల్చే పురుగుల ద్వారా అది సంక్రమించదు.హెచ్ఐవి వైరస్ కొద్దిసేపు మాత్రమే వాటి లోపల జీవించగలుగుతుంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం హెచ్ఐవి ఉన్న ప్రతి నలుగురిలో ఒకరికి తమకు హెచ్ఐవి సోకినట్లు తెలీదు.దాంతో ఇతరులకు కూడా అది వ్యాపించే అవకాశాలు చాలా ఎక్కువ. ఎలాంటి హెచ్ఐవి లక్షణాలు బయటపడకుండా ఓ మనిషి 10-15 యేళ్లు జీవించే అవకాశం ఉంది. జ్వరం, తలనొప్పి, గొంతులో పుళ్లు లాంటి లక్షణాలు వైరస్ సోకిన తొలివారంలోకనిపించొచ్చు. ఇన్ఫెక్షన్ రోగనిరోధక శక్తినితగ్గించే కొద్దీ ఇతర లక్షణాలు బయటపడతాయి. హెచ్ఐవి సోకిన 47 శాతం మంది రక్తంలో ఆ వైరస్ చాలా తక్కువస్థాయిలో ఉంటుందని, రక్తపరీక్షల్లో కూడా అది బయటపడదని 'యూఎన్ఎయిడ్స్' చెబుతోంది. ప్రతిసారీ వైరస్ తల్లుల నుంచి పిల్లలకు సోకాలని లేదు. వైరస్ 'సప్రెస్డ్' దశలో ఉన్న తల్లులు దాన్ని వ్యాపింప చేయకుండా కూడా పిల్లలకు జన్మనివ్వొచ్చు. ●

# ప్రాణాలను హరిస్తున్న రోడ్డు ప్రమాదాలు


డి.జె.మోహన్

ఒ కదేశం సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అభివృద్ధిలో రవాణా వ్యవస్థకీలకభాగాన్ని పోషిస్తుంది. సువిశాలమైన భారతదేశంలో రవాణా జాతీయ, రాష్ట్ర,గ్రామీణ రహదారులు గుండా జరుగుతుంది. మనదేశంలో అన్నిరహదారులు కలిపి 63.31 లక్షల కిలోమీటర్ల పొడవుతో ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రోడ్డు వ్యవస్థగా ఉన్నది. మొత్తం రవాణా వ్యవస్థలో సరుకు రవాణాలో 71 శాతం, ప్రయాణీకుల రవాణాలో 85 శాతం రోడ్డు మార్గం ద్వారానే జరుగుతున్నాయి. ఈ తరుణంలో రోడ్డు ప్రమాదాలు ఆందోళనలు కలిగిస్తున్నాయి. ఇటీవల జాతీయ రోడ్డు రవాణా,రహదారుల మంత్రిత్వశాఖ న్యూఢిల్లీ వారు 2022 సంవత్సరానికి గాను రోడ్డు ప్రమాదాలపై నివేదికను విడుదల చేశారు. దీనిప్రకారం జాతీయ రహదారులు 1.32 లక్షల కి.మీ (2.1శాతం) రాష్ట్ర రహదారులు 1.80 లక్షల కి.మీ (2.8 శాతం) ఇతర రహదారులు 60.58 లక్షల కి.మీ (95.1శాతం) పొడవు కలిగి ఉన్నాయి. ఈ నివేదిక ప్రకారం 2022 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 4,61,312 రోడ్లు ప్రమాదాలలో (జాతీయ రహదారులలో 1,51,990 రాష్ట్ర రహదారులలో 1,06,682, ఇతర రహదారులలో 2,05,633) 1,68,491 మంది ప్రాణాలు కోల్పోగా (జాతీయ రహదారులపై 61,038,రాష్ట్ర రహదారులలో 41,012 ఇతర రహదారులలో 66,441) 4,43,366 మంది గాయాల పాలయ్యారు.(జాతీయ రహదారులపై 44,352, రాష్ట్ర రహదారులలో1,06,485 ఇతర రహదారులలో 1,92,529) అదే 2021 సంవత్సరంలో మొత్తం 4,12,432 రోడ్డుప్రమాదాలలో 1,53,972మంది మృత్యువాతపడగా 3,84,448 మంది క్షతగాత్రులయ్యారు. 2021 కంటే 2022లో పెరిగిన శాతం వరుసగా 11.9 శాతం, 9.4 శాతం,15.3 శాతంగాఉంది. సగటున ప్రతి గంటకు 53 ప్రమాదాలలో 10 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మొత్తం ప్రమాదాలలో 33.80శాతం మంది అక్కడికక్కడే ప్రాణాలు వదులుతున్నారు. ఇందులో గుర్తుతెలియని వాహనాల వలనే అత్యధికంగా 30,486 (18.10శాతం) మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక లక్ష జనాభాకు పెరుగుతున్న ప్రమాదాల సంఖ్య 2021 సంవత్సరంలో 30.3 ఉండగా 2022 సంవత్సరం వచ్చేసరికి ఇది33.5కి పెరిగింది. 100ప్రమాదాల్లో ఎంత మంది చనిపోయారో తెలియచేసే సంఖ్యని రోడ్డు ప్రమాద తీవ్రత అంటారు. ఇది 2021 సంవత్సరంలో 37.3గా ఉంటే 2022 సంవత్సరం వచ్చేసరికి 36.5కి తగ్గింది. ఈ సంఖ్య అత్యధికంగా మిజోరాం (85),బీహార్ (82.4), పంజాబ్ (77.50)గా ఉంది. మధ్యప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఈ తీవ్రత జాతీయ సగటు 36.5కంటే తక్కువగానే ఉంది.దేశ సగటు కంటే ఎక్కువగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్,రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. దేశం మొత్తంమీద ఉన్న పదివేల వాహనాలకు 1970 సంవత్సరంలో 103.5 మంది,1980సం॥లో 53.10 మంది, 1990సం॥లో 28.20 మంది, 2000 సం॥లో



16.2మంది, 2010 సం॥లో 10.50 మంది చనిపోగా 2020 సం॥లో వచ్చేసరికి 4.2 మంది మాత్రమే చనిపోయారు. చూడడానికి ఇవి తగ్గుతున్నట్లు అనిపిస్తున్నా రానురాను వాహనాల సంఖ్య పెరిగిపోతుండడంతో ప్రమాదాలు, మరణాలు ఎక్కువగుతున్నాయి. 31 మార్చి 2020నాటికి రిజిష్టర్ కాబడిన 32.6కోట్ల వాహనాల్లో ద్విచక్ర వాహనాలు 74.7 శాతం కార్లు, జీపులు, టాక్సీలు 13.4 శాతం ఇతర వాహనాలు 6.9 శాతం సరుకు రవాణా వాహనాలు 4.4 శాతం,బస్సులు 0.7శాతం వాటాలు కలిగిఉన్నాయి. మొత్తం రహదారుల్లో జాతీయ, రాష్ట్ర రహదారుల వాటా కేవలం ఐదు శాతమే అయినప్పటికీ, మొత్తం ప్రమాదాలలో 56.1 శాతం ఈ రెండు రహదారుల్లో జరగడం గమనార్హం. దేశంలో 2022లో జరిగిన ప్రమాదాలలో తమిళనాడు 18,972 (12.5 శాతం) మొదటి స్థానంలో ఉండగా, కేరళ 17,627 (11.6 శాతం), ఉత్తరప్రదేశ్ 14990 (9.9శాతం) మధ్యప్రదేశ్ 13,860 (9.1శాతం) కర్ణాటక 13,384 (8.8శాతం) తరువాత నాలుగు స్థానాల్లో ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లోఆంధ్రప్రదేశ్ 8650(5.7శాతం) తెలంగాణా 7505 (4.9శాతం)తో వరుసగా ఏడు,ఎనిమిది స్థానాల్లోఉన్నాయి. ప్రమాదాలకు కారణాలలో మొదటిది అతివేగం. దీనవలన 2022 సం॥లో 72.3శాతం ప్రమాదాలు జరిగాయి. 71.2 శాతం మంది ప్రాణాలు కోల్పోయారు.72.8 శాతం మంది గాయాలపాలయ్యారు. తరువాత కారణాలతో మద్యం లేదా డ్రగ్స్ సేవించి డ్రైవింగ్ చేయడం, ఇంకా రాంగ్‌రూట్లలో వెళ్లడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, మొబైల్ ఫోన్లతో డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం, కారులలో సీటు బెల్టు పెట్టుకోకపోవడం, లైసెన్స్ లేకుండా మైనర్లు డ్రైవింగ్ చేయడం వంటి కారణాలతోపాటుగా గతుకులతో కూడిన రహదారులు కూడా మరో ప్రధానమైన కారణం. ఇంకా పాదాచారుల నిర్లక్ష్యం. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, రోడ్డు నిర్మాణంలో లోపాలు, నిద్ర లేకుండా సుదీర్ఘంగా వాహనాలను నడపడం, కాలం చెల్లిన భద్రతా ప్రమాణాలు లేని వాహనాల్లో ప్రయాణం చేయడం,అర్థరాత్రి తరువాత కూడా వాహనాలు నడపడం, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, వయస్సు మళ్లిన వారు డ్రైవింగ్ చేయడం, నోపార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపడంతోపాటుగా స్పీడ్‌బ్రేకర్స్ మీద తెలుపుచారలు గుర్తించకపోవడం, మలుపుల దగ్గర సైన్‌బోర్డు ఏర్పాటు చేయకపోవడం వంటివి కూడా ఇతర కారణాలు. ప్రమాదాలలో కుటుంబ యజమాని మృత్యువాత పడితే ఆ కుటుంబాలు వీధిన పడతారు. నైపుణ్యంగల వారు చనిపోతే వారి సేవలు లభించక దేశ జిడిపిపై ప్రభావం పడుతుంది.సరుకులతో వెళ్తున్న వాహనాలు ప్రమాదానికి గురైతే యాజమానులు ఆర్థికంగా నష్టపోతారు. వాహనాలు పనికి రాకుండాపోతాయి. బీమా సంస్థలకు కూడా ఎంతోనష్టం వాటిల్లుతుంది.అతివేగంగా వాహనాలు నడుపరాదు. బ్లూటూత్స్, మొబైల్ వాడుతూ డ్రైవింగ్ చేయరాదు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు,కార్లలో ప్రయాణం చేయువారు సీటుబెల్టులు ధరించాలి. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి. స్పీడ్ బ్రేకర్స్ మీద తెలుపు రంగు, రేడియం ఎరుపురంగు చారలు ఉండేటట్లు చూడాలి. అవసరం లేని వారికి స్పోర్ట్స్ బైక్స్ నిషేధించాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై జరి మానాతోపాలుగా ఐదు సంవత్సరాల వరకు కొత్తగా లైసెన్సులు జారీ చేయకూడదు. మైనర్లు పట్టుబడితే వారిపైనే కాకుండా ఆ బండి యజమానులపైనా జరిమానాతోపాటుగా వారి లైసెన్సులు కూడా రద్దు చేయాలి. ●

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



గాంధీజీ

# ప్రజావాక్కు



## సుఖాంతమైన టన్నెల్ ప్రమాదం

ఉత్తరాఖండ్‌లో హైవే నిర్మాణంలో భాగంగా నిర్మితమవుతున్న సిల్క్యారా టన్నెల్ కూలి 41 మంది కార్మికులు చిక్కుకున్న ఉదంతం సుఖాంతం కావడం ఆనందదాయకం. 17 రోజుల పాటు బాహ్య ప్రపంచానికి దూరంగా బిక్కుబిక్కుమంటూ గడిపిన వారంతా క్షేమంగా, ఆరోగ్యంగా తిరిగి రావడంలో కీలక పాత్ర వహించినరెస్క్యూ టీమ్స్‌కు అభినందనలు. ప్రమాదం జరిగిన వెంటనే రంగంలోకి దిగిన జాతీయ విపత్తు నిర్వహణ శాఖ,రాష్ట్రశాఖ, ఇతరసంబంధిత శాఖలు చక్కటి సమన్వయంతో పనిచేశాయి.అయితే అడుగడుగునా ఊహించని అవాంతరాలు,యంత్రపరికరాల వైఫల్యాలు ఎదురయ్యాయి. ఆపరేషన్ మొదట్లోనే కార్మికులతో కమ్యూనికేషన్ ఏర్పాటు చేయగలిగి, వారికి నిరంతరాయంగా ఆహారం, నీరు సరఫరా చేయగలగడంతో సహాయ చర్యల విజయంపై ఆశలు నిలిచాయి. పలు మార్లుఆశనిరాశల మధ్య ఊగిసలాట,అవసరానికి అనుగుణంగా మార్చుతూపోయే ప్రణాళికలు, వాటి విజయాలు, వైఫల్యాలు ఉత్కంఠభరితంగా మారాయి. ఏమైనా భద్రతా ప్రమాణాల ఉల్లంఘన జరిగి ఉంటే సరిదిద్దాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## వృత్తిపరంగా ఆదుకోవాలి

ప్రభుత్వాలు ఇచ్చే ప్యాకేజీలవల్ల ప్రయోజనంలేదు. ఇచ్చిన రోజే డబ్బుని ఖర్చుచేసేస్తారు. ప్రతిఇంటికి కనీసం ఏదైనా ప్రభుత్వ ఉద్యోగమిస్తే ఆర్థిక భద్రతఉంటుంది. ఆ కుటుంబానికి ఆసరా ఉంటుంది. జాగ్రత్తగాఖర్చు చేస్తూ పొదుపు చేసినట్లయితే ఆ కుటుంబం భవిష్యత్తు బాగుంటుంది. రైతు భరోసా, ఆటో భరోసా వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు. చేతివృత్తుల వారికి డబ్బులు ఇవ్వకుండా కిట్‌లు ప్రభుత్వం ఇవ్వాలి. గంగపుత్రులకు వలలు, రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇలా వృత్తిపరంగా అందించాలి.

-కిశోర్‌కుమార్, విశాఖజిల్లా

## ఆరోగ్య స్కీమ్ అమలు చేయండి

ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల సిబ్బందికి ఆరోగ్యస్కీమ్ వర్తింపచేయాలి. అత్యవసర పరిస్థితుల్లో హెల్త్‌కార్డులు అవసరం ఏర్పడుతుంది. హెల్త్‌కార్డుల జారీపై ప్రీమియం చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలి. ప్రభుత్వ ఉద్యోగులందరికీ వర్తింపచేసే ఇతర స్కీముల్లాగే ఆదర్శ పాఠశాలల సిబ్బందికి కూడా వర్తింప చేయాలి. ఆదర్శపాఠశాలల సిబ్బంది కూడా ఒక రకంగా ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తింపబడతారు.

- పి.రాజు, శ్రీకాకుళం జిల్లా

## పర్యావరణంపై దృష్టి సారించాలి

తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలు పర్యావరణ రహితంగా ఉన్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యను పరిష్కరించే విధాన పత్రాలుగా కాక, వివిధ సామాజిక అస్తిత్వాల కోరికల చిట్టాకు సంబంధించిన వాగ్దాన ప్రకటనలుగా ఉన్నాయి.ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని పర్యావరణ సంక్షోభం చుట్టుముట్టిన నేపథ్యంలో దేశంలో, రాష్ట్రంలో అమలు చేయవలసిన పర్యావరణహిత వ్యవసాయ, పారిశ్రామికవిధానాలపై ఏఒక్క రాజకీయ పార్టీఎన్నికల ప్రణాళికలో దృష్టి కేంద్రీకరించ లేదు. ఓట్లకోసం తక్షణం లబ్ధి చేకూర్చే పింఛన్లు ఇస్తామంటూ వాటిని పెంచుతామంటూ అన్ని పార్టీలు పోటాపోటీగా వాగ్దానాలు చేశాయి. మొక్కలు నాటి అడవులను 50 శాతానికి పెంచుతామని ఏఒక్కనాయకుడు చెప్పడంలేదు.వాతావరణ మార్పులకారణంగా తీవ్రదుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. ఎన్నికల సమయంలో ఏఒక్క రాజకీయ పార్టీ కూడా పర్యావరణాన్ని కాపాడుతాం అంటూ వాగ్దానం చేయలేదు.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

## వంతెనలు నిర్మించాలి

చాలా కల్వర్టులపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. చాలా గ్రామాలకు వేళ్లే రహదారులపై ఉన్న కల్వర్టులపై రక్షణ గోడలు లేవు. కల్వర్టులపై రక్షణ గోడలు లేని కారణంగా ప్రమాదాలు తరచు సంభవిస్తున్నాయి.ప్రజాసంక్షేమం కొరకుఎన్నో పథకాలు పెడుతున్న ప్రభుత్వం ప్రమాదాల భారీనపడుతున్న కల్వర్డలపై వంతెనలు నిర్మించాలి. ఎక్కడెక్కడ కల్వర్టులపై రక్షణ గోడలు అవసరమో అక్కడ సంబంధిత అధికారులు ప్రతిపాదనలు తీసుకొని అవి నిర్మితం కావడానికి నిధులు విడుదల చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## సమాజాన్ని భ్రష్టుపట్టిస్తున్న దురలవాట్లు!

అతిచిన్న వయసులోనే మత్తు మందులకు బానిసలూ అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలో విచక్షణజ్ఞానం కోల్పోయి చెడుస్నేహాల బారినపడి ఇటు ధుమపానం అటు మధుపానం(మద్యపానం) చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకు, జనినీజనకులకు పుట్టెడు దుఃఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమధర్మరాజులా మారుతున్న నేటి యువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళనకరం, ఆవేదన కలిగించే విషయం.

-బి.మధుసూదన్, నంద్యాలజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## 'యువగళం' ప్రభంజనంతో తాడేపల్లి ప్యాలెస్‌కు బీటలు : 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,నవంబర్30,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో పున:ప్రారంభం అయిన యువగళం పాదయాత్ర ప్రభంజనంతో తాడేపల్లి ప్యాలెస్‌కు బీటలు వారుతున్నాయని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, జోన్2 ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. జనజాతరలా సాగుతున్న యువగళానికి అన్ని వర్గాల ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తుందని, వారి కష్టాలు వింటూ కన్నీళ్లు తుడుస్తూ లోకేష్ ముందుకు సాగిపోతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలతో మమేకం అవుతూ లోకేష్ వేస్తున్న ప్రతి



అడుగు జగన్ గుండెల్లో గుబులు పుట్టిస్తుందన్నారు. యువగళం పాదాయత్రపై కాకినాడ టిడిపి కార్యాలయంలో నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, ముఖ్య నేతలతో జోన్2 ఇన్‌ఛార్జి అయిన ప్రత్తిపాటి పుల్లారావు గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. యాత్రసాగే నియోజకవర్గాల పరిధిలో కార్యక్రమం అద్భుతంగా సాగేలా ఎర్పాట్లు చేయాలని వారందరికి సూచించారు. లోకేష్ పాదయాత్ర శుక్రవారం ఉదయంకు కాకినాడ నగర పరిధి బాలయోగి సెంటర్‌కు చేరుకుంటుందని ప్రత్తిపాటి తెలిపారు. ఈ సందర్భంగా పాదయాత్రలో టిడిపి, జనసేన శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. లోకేష్ కాకినాడలో మధ్యాహ్న భోజన విరామం, రాత్రి బస చేయనున్న ప్రాంతాలను టిడిపి నేతలతో కలిసి ప్రత్తిపాటి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ తీరుపైన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చేతులలో అవకాశం ఉన్నప్పుడు కృష్ణా, గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోని జగన్‌రెడ్డి ఇప్పుడు నాగార్జున సాగర్ వద్ద పోలీసుల మోహరింపుతో కొత్త నాటకాలకు తెరలేపారని ప్రత్తిపాటి విమర్శించారు. జగన్ నాలుగున్నరేళ్ల పాలనలో సాగునీటి ప్రాజెక్టలను పూర్తిగా గాలికి వదిలేసిన కారణంగా రాష్ట్రానికి ఈ దుస్థితి తలెత్తిందని, రానున్న రోజులలో చుక్కనీటికి కూడా కటకటలాడాల్సిన దుస్థితి దాపురిస్తుందని ప్రత్తిపాటి ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎస్ఆర్ఎంకు 'ఫిక్కీ' పురస్కారం

### -ఉపాధి కల్పనలో ఉత్తమ వర్సిటీగా గుర్తింపు

మంగళగిరి,నవంబర్ 30,ప్రభాతవార్త : ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మరో ప్రతిష్టాత్మకమైన అవార్డును సొంతం చేసుకుంది. విద్యార్థులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించడంలో సమర్థవంతమైన పనితీరు కనబరిచి ఉత్తమ యూనివర్సిటీగా ప్రతిష్టాత్మక ఫిక్కీ పురస్కారాన్ని దక్కించుకుంది. ఢిల్లీలోని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) ఏటా



విద్యా సంబంధ అంశాల్లో ఉత్తమ పనితీరు కనబరిచే ఉన్నత విద్యా సంస్థలను గుర్తించి జాతీయ స్థాయిలో అవార్డులను ప్రధానం చేస్తుంటారు. ఇందులో భాగంగా న్యూఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో ఫిక్కీ 9వ ఉన్నత విద్యా పురస్కారాల ప్రధాన కార్యక్రమం జరిగింది. వర్సిటీ తరుపున యూనివర్సిటీ అకాడమిక్ అఫైర్స్ డీన్ డాక్టర్ కల్లూరి వినాయకర్, క్వాలిటి అష్యూరెన్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ కార్తీక్ రాజేంద్రలు నిర్వాహకుల నుంచి అవార్డును అందుకున్నారు. ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీ 2017నుంచి ఏటా విద్యార్థులకు నూరుశాతం ప్లేస్‌మెంట్ కల్పిస్తూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. పరిశ్రమల అంచనాలకు అనుకూలంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపర్చడమే పాఠ్యప్రణాళిక, బోధనల్లో సమగ్రమైన మార్పులు చేపట్టి ఉత్తమ ఫలితాలను సాధిస్తుంది. ఫిక్కీ అవార్డు రావడానికి కారణమైన కార్పొరేట్ రిలేషన్స్ అండ్ కేరీర్ సర్వీసెస్ డైరెక్టరేట్‌కు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరాలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**--డాక్టర్ కార్తీక్‌కు యంగ్ సైంటిస్ట్ అవార్డు**

త్రివేంద్రం లోని బయోటిక్ రీసెర్చ్ సొసైటీ 2022సంవత్సరానికి గాను పరిశోధనా రంగంలో విశేష సేవలు అందిస్తున్న శాస్త్రవేత్తలకు అవార్డులను వెల్లడించింది. ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని ఎన్విరాన్‌మెంట్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కార్తీక్ రాజేంద్రను ప్రతిష్టాత్మక యంగ్ సైంటిస్ట్ అవార్డును ప్రకటించింది. త్రివేంద్రంలోని రెసిడెన్సీ హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ జిడి యాదవ్ చేతుల మీదుగా కార్తీక్ అవార్డును అందుకున్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో డాక్టర్ కార్తిక్ రాజేంద్రన్ జరుపుతున్న పరిశోధనలు, పబ్లికేషన్లను దృష్టిలో పెట్టుకొని బయోటిక్ రీసెర్చ్ సొసైటీ అవార్డుకు ఎంపిక చేసింది. రూ.25వేల నగదు పారితోషికం, మెమోంటో, ప్రశంసాపత్రాన్ని రాజేంద్రన్‌కు అందజేశారు.

## వర్సిటీ ఎన్‌సిసి విభాగానికి ప్రశంసాపత్రం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు30, ప్రభాతవార్త: వర్సిటీలోని డాక్టర్ వై.యస్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సిసి విభాగంకు ప్రశంసాపత్రం లభించింది. గత కొంతకాలంగా ఎన్‌సిసి విభాగంలో కెడెట్ల శిక్షణ ,క్యాంపుల నిర్వహణ అంశాల్లో వర్సిటీకి ప్రత్యేక స్థానం లభించింది. ఎన్‌సిసి 76వ వార్షికోత్సవంలో ఎన్‌సిసి గ్రూప్ కమాండర్ కల్నల్ యస్.చంద్రశేఖర్ ప్రశంసాపత్రాన్ని



అందజేశారు. ఈసందర్భంగా ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఎన్‌సిసి కెప్టెన్ బాలాజిని అభినందించారు. వర్సిటీకి మరింత గుర్తింపు తెచ్చేలా ఎన్‌సిసి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, డీన్ ఆచార్య ఈ.శ్రీనివాసరెడ్డి తదితరులు ఎన్‌సిసి అధికారులను అభినందించారు.

## 'మార్పును కోరుకోవటం ప్రజాస్వామ్య హక్కు'

గుంటూరు కల్చరల్,నవంబర్ 30,ప్రభాతవార్త : ఏ పార్టీ గెలిచినా,ఏ అభ్యర్థి గెలిచినా ప్రజలకు కలిగే సాధికారత పెద్దగా ఉండకపోవచ్చుని,తక్కువ హింస,తక్కువ హానీ జరుగుతాయో తెలుసుకొని అందుకు తగ్గ ఎంపిక చేసుకోవాలని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. సంస్థ కార్యాలయంలో మార్పుని కోరుకోవడం ప్రజాస్వామిక హక్కు అన్న అంశంపై చర్చ జరిగింది. చర్చలో పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ




పరిపాలనలో అవినీతి అవకాశాలు,వాటిని అందుకోవడానికి అనైతికంగా మారిపోయిన రాజకీయాలు అధికార సోపానంగా మారిన ఎన్ని ప్రక్రియ కలసి ఓటర్లకు నిజమైన ఎంపిక అవకాశాలను అందించడం లేదన్నారు. రాజ్యాంగ చర్చావేదిక కార్యదర్శి ఎ.హరి, విశ్లేషకులు నరసింహారావు ప్రసంగించారు.

# గుంటూరు వార్త

## యార్డుకు 41వేలకు పైగా మిర్చిబస్తాల రాక



గుంటూరు,నవంబర్ 30, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 41,974 బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 40,321 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 12,731 బస్తాల మిర్చి నిల్వఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 22,800వరకు,ఐదవ నంబర్ రకం రూ.9,000నుంచి 18,500 వరకు, 273 నంబర్ రకం రూ.16,000 నుంచి రూ.18,000 వరకు, 341 నంబర్ రకం రూ.10,000 నుంచి 19,000 వరకు, తేజ రకం రూ.8,500నుంచి రూ.24,000వరకు, బాడిగి రూ.14,000 నుంచి 24,500వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.13,500 వరకు ధరపలికింది.

# సాగర్ డ్యాం వద్ద ఉద్రిక్తత!

మాచర్ల, నవంబర్ 30 ప్రభాతవార్తః నాగార్జున సాగర్ డ్యాం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. డ్యాంపై తమ పరిధిలో ఫెన్సింగ్ వేసుకోవడానికి ఇరిగేషన్ అధికారులు పోలీసుల సహకారం కోరారు. వారికి సెక్యూరిటీ కల్పించడానికి ఏపీ పోలీసులు డ్యాంపైకి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఏపీ ఇరిగేషన్, పోలీసు అధికారులను డ్యాంపైకి వెళ్లకుండా చేసేందుకు తెలంగాణ పోలీసులు గేటు వేసి అడ్డుకున్నారు. గేటు తీయాలని శాంతియుతంగా కోరినప్పటికీ తెలంగాణ పోలీసులు వినలేదు. ఆంధ్రప్రదేశ్ వైపు ఉన్న గేటుకు సంబంధించిన సెన్సార్‌ను తెలంగాణ పోలీసులు పగులకొట్టారు.








ఏపీ ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదుతో పోలీసులు వారికి సెక్యూరిటీ కల్పించారు. పోలీసుల సహకారంతో సాగర్ డ్యాంపై ఏపీ సరిహద్దుల్లో తమ పరిధిలో ఇరిగేషన్ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అనంతరం నాగార్జున సాగర్ కుడి కాలువ 5వ గేటు ద్వారా 2 వేల క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. ఎట్టకేలకు ఆంధ్ర అధికారులు నీటిని విడుదల చేశారు. డ్యాంపై 13వ నంబరు గేటు వద్ద ఆంధ్ర పోలీసులు మోహరించారు.

## 'తెలుగు భాషకు వెలుగుజాడ గురజాడ'

గుంటూరు కల్చరల్,నవంబర్ 30,ప్రభాతవార్త : తన రచనల ద్వారా వాడుకభాష వ్యాప్తికై,సమాజ సంస్కరణకు కృషిచేసిన గురజాడ అప్పారావు అభ్యుదయ కవితా పితామహుడు గా కీర్తిగడించారని అవగాహన సంస్థ సభ్యులు నివాలులర్పించారు. అవగాహన సంస్థ కార్యాలయంలో గురజాడ వర్థంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సాహితీవేత్త ముప్పాళ్ళ వి.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ తెలుగు




సాహిత్య రంగంలో తనకంటూ ప్రత్యేకముద్ర వేసుకున్న సాహితీకారుడు, ధృవతార గురజాడ అప్పారాడు అన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషా సాహిత్యాలను సామాజిక చైతన్యాన్ని ముందంజ వేయించి సంస్కర్త, మహాకవి గురజాడ అప్పారావు అన్నారు. మరణించిన తర్వాత కూడా జీవించటం ప్రారంభించిన కలంయోధుడు గురజాడ అన్నారు. తెలుగుజాతికి అడుగు గురజాడ, తెలుగు భాషకు వెలుగు గురజాడ అన్నారు. సభానంతరం గురజాడ రచించిన దేశమును ప్రేమించుమన్నా, పుత్తడిబొమ్మ పూర్ణమ్మ గేయాలను గాయకుడు మురళీకృష్ణ ఆలాపించారు. భావన్నారాయణ, సదాశివమ్ తదితరులు కార్యక్రమంలో ప్రసంగించి గురజాడకు ఘనంగా నివాళులర్పించారు.

## 'లోటస్' విద్యార్థుల రాణింపు

గుంటూరు కల్చరల్,నవంబర్ 30,ప్రభాతవార్త : కర్నూలుజిల్లా గార్గేయపురంలో ఈనెల 25,26తేదీల్లో 11జిల్లాల జట్లతో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ అండర్ ఆర్మ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 20 20 అండర్-16క్రికెట్ పోటీల్లో గుంటూరు జిల్లా జట్టులో తమ పాఠశాలకు చెందిన ఆరుగురు క్రీడాకారులు అద్భుతంగా రాణించి మొదటి స్థానంలో నిలిచారని లోటస్ హైస్కూల్ డైరెక్టర్ పరుచూరి వెంకటేశ్వరరావు సంతోషం వ్యక్తంచేశారు. కృష్ణనగర్ లోటస్




హైస్కూల్ విద్యార్థులను అభినందిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేవలం ప్రత్యర్థి ప్రకాశం జిల్లా జట్టుపై ఆరు ఓవర్లలోనే విజయం సాధించటం గర్వకారణమన్నారు. పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్యాబోధన అందించడంతోపాటు క్రీడలు, సాంస్కృతిక అంశాల్లో శిక్షణిస్తూ ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి, క్రికెట్ శిక్షకులు పవన్ చక్ర, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారం



గుంటూరు విద్య,నవంబర్ 30,ప్రభాతవార్త : నేషనల్ ఇండిపెండెన్స్ స్కూల్స్ ఆలయన్స్ హర్యానా రాష్ట్రంలోని చండీగఢ్‌లో నిర్వహించిన "స్కూల్ లీడర్స్ సమిట్ 2023లో నగరానికి చెందిన విద్యాసంస్థ కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ ను నిసా చైర్మన్ కులభూషణ్ శర్మ, హర్యానా స్కూల్స్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ వి.పి.యాదవ్‌లు "డైనమిక్ లీడర్"అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా చక్రనాగ్ మాట్లాడుతూ గత 25సంవత్సరాలుగా పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు అందిస్తున్న క్వాలిటీ ఎడ్యుకేషన్‌తో పాటు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి చేస్తున్న కృషి సందర్భంగా జాతీయ అవార్డుతో సత్కరించారని తెలిపారు. కరస్పాండెంట్ చక్రనాగ్ జాతీయ పురస్కారం అందుకోవడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు.

## తెనాలి కౌన్సిల్ అత్యవసర సమావేశంలో

## అజెండా అంశాలు ఆమోదం

తెనాలి, నవంబర్ 30, ప్రభాత వార్త : మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం గురువారం ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన నిర్వహించారు. ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టాక తొలి కౌన్సిల్ సమావేశం కావడంతో ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు ఛైర్‌పర్సన్‌కు అభినందనలు తెలియజేశారు. అనంతరం 23అంశాల అజెండాలో కొన్ని అంశాలపై మున్సిపల్ అధికారులకు, కౌన్సిల్ సభ్యులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. కౌన్సిల్ సభ్యులు అడిగిన సమస్యల పట్ల మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సుధాకర్, ఎం.ఈ.మల్లేశ్వరరావులు వివరణ ఇచ్చారు.



ప్రధానంగా అజెండాలోని అంశాలన్ని పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు సంబంధించినవి కావడంతో కౌన్సిల్ సభ్యులందరూ అజెండాకు ఆమోదం పలికారు. ఈ క్రమంలో మున్సిపల్ వాటర్ ట్యాపుల ద్వారా మంచినీటి సరఫరా చేసే అంశంపై కౌన్సిల్ సభ్యులు తమ వార్డులో ఉన్న సమస్యలను ఛైర్‌పర్సన్ దృష్టికి తీసుకురాగా ఈ అంశానికి మున్సిపల్ కమీషనర్ వివరణ ఇచ్చారు. మంచినీరు సరఫరా చేయకుండానే నీటిపన్ను వసూళ్ళు చేస్తున్నారంటూ వచ్చిన అభియోగంపై క్షేత్రస్థాయిలోసర్వే చేసి 120కుటుంబాల వారికి మంచినీటి పన్నును తొలగించే విధంగా కౌన్సిల్‌లో 11వ అంశాన్ని ఆమోదించారు. అదే విధంగా పురపాలక సంఘ పరిధిలో పారిశుద్ధ్య పనులకు పూర్తి స్థాయిలో సిబ్బంది లేకపోవడంతో మరో 40మందిని రూ.500వేతనంపై పనులోకి తీసుకునే విధంగా 15వ అంశాన్ని ఆమోదించారు. పట్టణ మహిళా సమాఖ్య ద్వారా కార్మికులను తీసుకునే విధంగా 110రోజుల పాటు 40మందికి రూ.22,52,800లు చెల్లించే అంశానికి ఆమోదం లభించింది. కాగా జీరో అవర్‌లో ఆయా వార్డులోని సమస్యలను కౌన్సిల్ సభ్యులు అధ్యక్ష స్థానంలో ఉన్న ఛైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. 13వ వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత, ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు అన్నం పిన్నారావు, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు వారి వార్డుల్లోని సమస్యలను, అజెండాలోని కొన్ని అంశాలకు వివరణ కోరారు. కౌన్సిల్ సమావేశం సాదాసీదాగా ముగిసింది.

## ఫార్మశీ ర్యాలీ ప్రారంభం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు30, ప్రభాతవార్త: జాతీయ ఫార్మశీ వారోత్సవాల్లో భాగంగా గురువారం వర్సిటీ ఫార్మశీ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగి భద్రతను



నిర్ధారించడానికి ఫార్మశిస్టులలో చేరండి అనే నినాదంతో ఈ ర్యాలీని నిర్వహించినట్లు పేర్కొన్నారు. రోజురోజుకు ఫార్మశీ రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.ప్రమీళారాణి, అధ్యాపకులు డాక్టర్ రవిశంకర్ రెడ్డి, డాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం విదార్థులకు రంగోలీ, మెహందీ పోటీలను నిర్వహించారు.

## నేడు,రేపు ఫైన్‌ఆర్ట్స్ విభాగంలో నేషనల్ ఆర్ట్స్ ఎగ్జిబిషన్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యం, నవంబరు30, ప్రభాతవార్త: వర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్లు విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ జి.అనిత, అసిస్టెంట్ కోఆర్డినేటర్ బి.శేఖర్ బాబు తెలిపారు. ఉదయం 10గంటలకు ఆర్కిటెక్చర్ కళాశాలలోని ఫైన్‌ఆర్ట్స్ విభాగంలో ఈ ప్రదర్శనను వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.స్వరూపరాణి, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఈ.శ్రీనివాసరెడ్డి పాల్గొంటారన్నారు. చిత్రకళ, శిల్పకళ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శనలు ఉంటాయన్నారు.



# దళిత శంఖారావం

చిలకలూరిపేట,నవంబర్30,ప్రభాతవార్త: రాష్ట్రంలో నిత్యం దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, హత్యాచారాలు, దమనకాండలు మరియు దళిత వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా




తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్‌సి విభాగంలో తలపెట్టిన దళిత శంఖారావం సమావేశంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు చిలకలూరిపేట నియోజకవర్గ ఎస్‌సి సెల్ వివిధ విభాగాలలో ఉన్న నాయకులు గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర కార్యాలయంలో మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబును వీరంతా కలసి దళిత సమస్యలపై చర్చించారు.

# 'పేట'లో పత్తాలేని పారిశుద్ధ్యం

## -దోమలు వ్యాప్తి : కౌన్సిల్ సమావేశంలో పతిపక్ష నేత శ్రీనివాసరావు ఆరోపణ

చిలకలూరిపేట,నవంబర్30,ప్రభాతవార్త: పట్టణంలో పారిశుధ్యం అడుగుంటిందని దోమలతో వ్యాధులు విజృంభిస్తున్నాయని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, టిడిపి కౌన్సిలర్లు పాములపాటి శివకుమారి, కొత్త కుమారిలు కౌన్సిల్ సమావేశంలో ధ్వజమెత్తారు. మున్సిపల్ సాధారణ సమావేశం గురువారం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్‌లో జరిగింది. సమావేశానికి మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. తొలుత అజెండాలోని 46 అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం సక్రమంగా లేదని, దీని కారణంగా ప్రజలు ఆసుపత్రుల





పాలవుతున్నారని దీనిపై సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. చైర్మన్ మాట్లాడుతూ పారిశుధ్య అధికారులను సమాధానం చెప్పాలని ఆదేశించారు. పారిశుధ్య అధికారి షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో లోపం లేదని చెప్పుకొచ్చారు. డెంగి వ్యాధి ఏ విధంగా వస్తుందో వివరిస్తూ,





దానికి ప్రజలంతా సహకారం అందిస్తే నివారించడం తేలికవుతుందన్నారు. అయితే ప్రస్తుతం పట్టణంలో డెంగి కేసులు ఏమీ లేవని ప్రభుత్వ వైద్యాధికారిని ఫోన్‌లో సమావేశం జరుగుతుండగానే మాట్లాడి ఆయన మాటలను మైక్‌లో వినిపించారు. పారిశుధ్య వాహనాలు ఎక్కడికక్కడ మరమ్మత్తులకు నోచుకోక మూలన పడవేయడంతో పట్టణంలో పారిశుధ్య పనులు దిగజారిపోతున్నాయని టిడిపి కౌన్సిలర్లు తెలిపారు. ముఖ్యంగా రెండవ డివిజన్ పరిధిలో పారిశుధ్య పనులు నిర్వహణ పరిశీలించవలసిన కార్యదర్శులు ఎక్కడా కన్నెత్తి చూసే పరిస్థితి లేదని, ఆయా సచివాలయ పరిధిలో క్లాప్ వసూళ్ల యూజర్ చార్జిలను సచివాలయ కార్యదర్శులు కాకుండా ప్రైవేటు వ్యక్తులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ ఖజానాకు చేరవలసిన ఆదాయం గోల్‌మాల్ చేస్తున్నారని సభ దృష్టికి తెచ్చారు. సభలో10వ వార్డు అధికార పార్టీ కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ గత కౌన్సిల్ సమావేశాలలో పట్టణంలోని పలు ప్రజా సమస్యలను సభ దృష్టికి తెచ్చానని, వాటిని ఇంతవరకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. ముఖ్యంగా పట్టణంలో ముఖ్యమైన సెంటర్లలో బస్ షెల్టర్లు ఎర్పాటు చేయాలని, పాతవాటికి మరమ్మత్తులు చేయాలని కోరారని అన్నారు. అదేవిధంగా కళామందిర్ సెంటర్ ముందు 5 షాపులు సంవత్సరాల కాలంనుంచి అద్దె చెల్లించకపోయినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని సభ దృష్టికి తెచ్చారు. కుక్కల బెడద గురించి 2 సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్నా, దానికి పరిష్కారం మున్సిపల్ అధికారులు గానీ, పాలకులు గాని చేయడం లేదని విమర్శించారు. టిడిపి కౌన్సిలర్ కొత్త కుమారి మాట్లాడుతూ తన వార్డులో అభివృద్ధి పనుల విషయంలో వివక్షత చూపుతున్నారని, టిడిపి మద్దతు దారులు ఉన్న వీధిలో అభివృద్ధి పనులు చేయడంలేదని ఆరోపించారు. శిలాఫలకాలు ఎర్పాటుకోసం లక్షల రూపాయిలు వెచ్చించడం ఏమిటి అని ప్రశ్నించారు. నిర్మాణం చేసిన కాంట్రాక్టర్లే వాటిని ఎర్పాటు చేస్తారు కదాప్రత్యేకంగా మున్సిపల్ నిధులు ఎర్పాటు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అడ్డరోడ్డు సెంటర్ వద్ద నిర్మిస్తున్న ఆర్చి నిర్మాణం డిజైన్ బాగాలేదని మార్చడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినట్లేనని ఆరోపించారు. డిజైన్ బాగా లేకపోవడంతో తిరిగి నిర్మించే ఆర్చి నిర్మాణానికి ప్రైవేటు వ్యక్తుల నుంచి విరాళాలు సేకరించి వారి పేరు పెట్టడం కన్నా మున్సిపల్ నిధులు వాడి మున్సిపాలిటి పేరు పెడితే బాగుంటుందని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ మేనేజర్, పారిశుధ్య అధికారులు, టౌన్‌ప్లానింగ్ అధికారి, మున్సిపల్ ఎఈలు పాల్గొన్నారు.

# గిరిజన బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన అధికారిణి

చిలకలూరిపేట,నవంబర్30,ప్రభాతవార్త: పట్టణంలోని పురుషోత్తమపట్నంలో ఉన్న గిరిజన పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల వసతిగృహంలో విద్యార్థులు పలు సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భవనం పెచ్చులూడూటమే కాకుండా చాలీచాలని గదులలో నిద్రిస్తున్నారని ఎపి



గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బి శ్రీనునాయక్ గత వారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలసి పిర్యాదు చేయడం జరిగింది. డీనిలో బాగంగా గురువారం పల్నాడు జిల్లా గిరిజన వెల్ఫేర్ అధికారి వరలక్ష్మి, స్థానిక తహసిల్దార్ జి సుజాతలు గిరిజన వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన భవనం ఎర్పాటుకు మండలంలోని కమ్మవారిపాలెం సర్వేనెంబర్ 105,140 లో ఉన్న 2.50 ఎకరాలలో భవనం ఎర్పాటుకు రాసి పంపించడం జరిగిందని తహసిల్దార్ జి సుజాత తెలిపారు. త్వరలో నూతన భవనం ఎర్పాటు

# 17వ వార్డులో రోడ్డుకు చైర్మన్ షేక్ రఫాని శంకుస్థాపన



చిలకలూరిపేట టౌన్, నవంబర్ 30, ప్రభాతవార్త: పట్టణంలోని 17వ వార్డు పరిధిలోని వడ్డెర కాలనీనందు రూ7లక్షలతో నిర్మించనున్న రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు గురువారంమున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, ఎఈ జ్యోతి, వార్డు ఇన్‌చార్జి భరత్, మోషే, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## కర్లకుంటలో రూ.14.50 కోట్లతో అభివృద్ధి: ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, నవంబర్ 30 ప్రభాతవార్త : రొంపిచర్ల మండలంలోని కర్లకుంటలో రూ.14.50 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. నేరుగా గ్రామస్తులకు రూ.12 కోట్ల 7 లక్షలు సంక్షేమ పథకాల ద్వారా అందించడం జరిగిందన్నారు. మొత్తం 1600 మంది ఓటర్లు ఉంటే ప్రతి ఇంటికి రూ.2 లక్షలకు పైగా లబ్ది చేకూరిందన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ.2 కోట్ల 17 లక్షలతో గ్రామంలో పైపులైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా




పాఠశాల అభివృద్ధి, సచివాలయం, ఆర్‌బికేల నిర్మాణానికి రూ.2 కోట్ల 15 లక్షలు అందించడం జరిగిందన్నారు. ప్రతిపక్షాలు గ్రామానికి ఏం చేశారో చెప్పాలన్నారు. కళ్ళ ఎదుట ఇంత అభివృద్ధి కనిపిస్తుంటే ప్రజలు ఏ విధంగా ప్రతిపక్ష పార్టీకి మద్దతు తెలుపుతారని ప్రశ్నించారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యసురక్ష వంటి కార్యక్రమాలతో ప్రతి ఇంటికి నేరుగా వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. గడిచిన నాలుగున్నరేళ్ళ కాలంలో ప్రతి ఇంటికి అందించిన సంక్షేమాన్ని నేరుగా ప్రజలకు తెలియజేశామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## శైవక్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్ సర్వీసులు: డిఎం

నరసరావుపేట, నవంబర్ 30 ప్రభాతవార్త : శైవక్షేత్రాలకు నరసరావుపేట ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్ సర్వీసులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ బత్తుల వీరస్వామి గురువారం తెలియజేశారు. స్థానిక డిపోలో ఆయన మాట్లాడుతూ 3వతేదీ ఆదివారం రాత్రి, 10 తేదీలలో డిపో నుండి శైవక్షేత్రాలకు బస్ సర్వీసులు నడుపుతామన్నారు. పంచారామాలైనటువంటి సామర్లకోట, ద్రాక్షారామం, పాలకొల్లు, భీమవరం, అమరావతి ఒకే రోజు భక్తులు దర్శించుకోవచ్చన్నారు. కార్తీకమాసం ప్రతి సోమవారం ఐదు క్షేత్రాలు దర్శించుకునే విధంగా ప్రత్యేక బస్ సర్వీసులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అల్ట్రా డీలక్స్ బస్సు ఒక్కొక్కరికి రూ.1300లు మాత్రమేనన్నారు. ఇతర వివరాలకు : 7382896041ను సంప్రదించాలని వీరాస్వామి తెలియజేశారు.

## పట్టణంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటన

నరసరావుపేట, నవంబర్ 30 ప్రభాతవార్త : పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం పర్యటించారు. ఆయా వార్డులకు సంబంధించి స్థానికులను కలిశారు. మాలమహానాడు



రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. స్థానిక క్రిష్టియన్‌పాలెంలో కిషోర్ మాతృమూర్తి నందీశ్వరి కన్నుమూశారు. ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటమి భయంతో అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారు : 'నాగోతు'



నకరికల్లు, నవంబర్ 30 ప్రభాతవార్త : అధికార వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీ ఓట్లు తొలగిస్తున్నారని తెలుగుదేశంపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. గురువారం ఆయన స్థానిక కార్యాలయంలో మాట్లాడారు. ఇప్పటికే పార్టీ నాయకులు ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అర్హులైన ఓట్లను ఏ విధంగా తొలగిస్తారో అధికారపార్టీ సమాధానం చెప్పాలన్నారు. ఇదే సమయంలో స్థానికంగా లేనటువంటి ఇతర నియోజకవర్గాలలో ఉన్నవారు సైతం ఆయా నియోజకవర్గాలలో చేర్పిస్తున్నారని విమర్శించారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఇదే కార్యక్రమాన్ని వైకాపా చేస్తుందన్నారు. స్థానికంగా ఉన్నప్పటికీ టిడిపి వారైతే మీ ఓటు ఎందుకు తొలగించకూడదంటూ నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది నుండి మండల, జిల్లా స్థాయి అధికారుల వరకు పూర్తిగా అధికారపార్టీకి సహకరిస్తున్నారని తెలిపారు. ఐప్యాక్ సిబ్బంది, వాలంటీర్లు దొంగ ఓట్లను ఒక వైపు చేర్చుతూ అర్హులైన ఓట్లను, టిడిపి సానుభూతిపరుల ఓట్లను ప్రత్యేకంగా తొలగించడం దుర్మార్గంగా ఉందన్నారు. తక్షణమే ఓట్ల అవకతవకలపై ఎన్నికల సంఘం స్పందించాలని జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య కోరారు.

## విద్యార్థులకు అవగాహన సమావేశం

నరసరావుపేట, నవంబర్ 30 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయ్ వారి ఆదేశాల మేరకు విద్యార్థులకు సత్ ప్రవర్తన సామాజిక స్పృహ అనే అంశాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. వినియోగదారుల హక్కులు, ఆడపిల్లలకు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ అనే అంశాలపై పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం, గురుకుల పాఠశాలల్లో వసతుల గురించి ఆంధ్రప్రదేశ్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ ఫోరం స్టేట్ కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముప్పాళ్ళ




గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో, గురుకుల పాఠశాలలో అవగాహన కల్పించారు. వస్తువుల కొనుగోలుకు బిల్లు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.కృష్ణకుమారి, సెక్రటరీ లాజర్, టౌన్ అధ్యక్షులు పిడతల రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వేనెంబర్లపై పూర్తి విచారణ: గురజాల ఆర్డీఓ

గురజాల క్రైమ్, నవంబర్ 30, ప్రభాతవార్త : గురజాల మండల కార్యాలయ సిబ్బంది స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు లేకుండానే కొన్ని పదుల సంఖ్యలో సర్వేనెంబర్లు ఆన్‌లైన్ చేయటం పట్టణంలో చర్చనీయాంశమైంది. పట్టణంలో ఏ ఒక వ్యక్తిని కదిలించినా ఈ విషయమే మాట్లాడుకుంటున్నారు. ఆదివారం వచ్చిందంటేచాలు పదుల సంఖ్యలో సర్వేనెంబర్లు ఆన్‌లైన్‌లోకి వచ్చేస్తున్నాయి. ప్రజలు ఎమైనా పనిమీద ఆర్జీ ఇవ్వడానికి వెళ్ళితే విసుక్కునే కార్యాలయ సిబ్బంది ఆదివారం కూడా పనిచేయటం ప్రజలను ఆలోచింప చేస్తుంది. వారు ఆన్‌లైన్ చేసిన సర్వేనెంబర్లలో ఎక్కువగా అసైన్డ్ భూమి ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. దీనికోసం లక్షల రూపాయలు చేతులు మారినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. తహశీల్దారు కారా ్యలయంలో లేకుండానే సిబ్బంది సర్వేనెంబర్లను ఆన్‌లైన్ చేయటం చాలా పెద్ద నేరం. తహశీల్దారు కార్యాలయం దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు తయారైందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.



ఈ విషయమై తహశీల్దారు దానియేలు మాట్లాడుతూ ఆదివారం తాను కార్యాలయంలో లేనని ఆన్‌లైన్ చేసిన సర్వేనెంబర్లపై పూర్తిగా విచారించి ఆన్‌లైన్ చేసిన కార్యాలయ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో ఆదివారం తహశీల్దారు లేకుండానే సర్వేనెంబర్లు ఆన్‌లైన్ చేస్తున్న విషయం తెలుసుకున్న ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి సర్వేనెంబర్లపై విచారణ జరిపి బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరిని ఉపేక్షించేదిలేదన్నారు. ఇక నుంచి కార్యాలయ సిబ్బందిపై నిఘా ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు.

# ఓటర్ల తొలగింపుపై కలెక్టర్‌కు జివి ఫిర్యాదు

వినుకొండ,నవంబర్30,ప్రభాతవార్త: డబుల్ ఎంట్రీ ఓట్లు తొలగించాలని ఆధారాలతో సహా బిఎల్‌వోలకు తెదేపా నాయకులు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని వినుకొండ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో అవకతవకలపై చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటిని కలిసి ఫిర్యాదు చేశారు. గురువారం వినకొండకు వచ్చిన జిల్లా కలెక్టర్‌ను స్థానిక తహశీల్ధార్ కార్యాలయంలో జీ.వీ తెదేపా నేతలతో కలసి ఫిర్యాదు అందజేశారు. షేక్ మౌలాలి,ఫరీజా భార్యభర్తల ఓట్లు బూత్ నెంబర్ 34,207,194 మూడు బూత్‌ల్లో ఉన్నాయని అలాగే దేవెళ్ళ రాము, పిచ్చమ్మ భార్యభర్తల



ఓట్లు 274,205లో ఉన్నాయని అలాగే కుందేలు నరసింహ ఓటు 255,245,46 బూత్‌ల్లో ఉన్నట్లు ఇలా సుమారు 100 ఓట్లుకు పైగా డబుల్ ఎంట్రీలు ఉన్నట్లు ఆధారాలతో ఓటర్ జాబితాను కలెక్టర్ ముందు ఉంచి సాక్షాదారాలతో జీ.వీ వివరించారు. దీనిపై స్పందిచిన కలెక్టర్ బాధ్యులైన బిఎల్‌వోలకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఎన్నికల అధికార శ్రీరాములురెడ్డిని ఆదేశించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ అధికార పార్టీ ఒత్తిళ్ళతో తెదేపా సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు కుట్ర జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే బొల్లా ఓటమి భయంతో దొంగ ఓట్లు చేర్చుకొని లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఓటర్ జాబితా అవకతవకలపై అధికారులు చర్యలు తీసుకోకపోతే న్యాయ పోరాటం చేస్తామన్నారు. నాయకులు సుబ్బారావు, మురళీకృష్ణయాదవ్, బ్రహ్మయ్య, గోవిందరాజులు, అజీజ్, అనిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 20వ వార్డులో 'బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ'

వినుకొండ,నవంబర్30,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని 20వ వార్డు నందు బాబు షూరిటి-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం గరువారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నాయకులు వార్డులోని ఇంటింటికి వెళ్లి మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. యూనిట్ ఇంచార్జి ఎస్.కె.జానీ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని వైకాపా రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిందన్నారు.



అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. చంద్రబాబునాయుడు మళ్లీ సీఎం అయితే ఈ రాష్ట్రం బాగుపడుందని చెప్పారు. ప్రజలు వైకాపాకు గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాములు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీరాముని అక్షింతల కలశ ఊరేగింపు

వినుకొండ,నవంబర్30,ప్రభాతవార్త: మానవజాతికి ఆదర్శమూర్తి అయిన శ్రీరాముని దేవాలయ నిర్మాణం అయోధ్యలో పురస్కరించుకొని అయోధ్య నుంచి బాల రాముని అర్చించిన పవిత్ర



అక్షింతలతో కూడిన కలశం వినుకొండ ప్రాంతానికి చేరాయి. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, హిందుసమాజం ఆధ్వర్యంలో పవిత్ర అక్షింతలతో కూడిన కలశం ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిలా ్ల అధ్యక్షులు భాగవతుల రవికుమార్, సభ్యులు, హిందుబంధుగణం తదితరులు పాల్గొన్నారు.

# గణపవరంలో 'భవిష్యత్‌కు గ్యారెంటీ'పై సమీక్ష



నాదెండ్ల,నవంబర్30,ప్రభాతవార్త: గణపవరం గ్రామంలో 3వ వార్డు పరిధిలోని చవిటిపాలెంలో చేపట్టనున్న భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం, నూతనంగా ఓట్లు చేర్పులు, మార్పులు గురించి, వార్డులో సమస్యల గురించి సమీక్షా సమావేశాన్ని గురువారం మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు వార్డు నాయకులతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

# 33వ వార్డులో 'ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం



చిలకలూరిపేట,నవంబర్30,ప్రభాతవార్త: పట్టణంలోని 33వ వార్డులో గురువారం సాయంత్రం ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులోని సమస్యలను చైర్మన్ దృష్టికి ఆ ప్రాంత ప్రజలు తీసుకువచ్చారు. వాటిని వెంటనే పరిష్కరిస్తానని చైర్మన్ తెలిపారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, పట్టణ వైసిపి అధ్యక్షులు పఠాన్ తలహఖాన్, విడదల కమలేంద్ర పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ పోటీలకు 'మోడరన్' విద్యార్థినుల ఎంపిక



చిలకలూరిపేట, నవంబర్30, ప్రభాతవార్త: కెఎల్ యూనివర్సిటీలో రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి, 31వ జాతీయస్థాయి బాలల సైన్స్ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ పాఠశాలలకు చెందిన 100కు పైగా బాలశాస్త్రవేత్తల సైన్స్ ప్రాజెక్ట్ అంశాలను ప్రదర్శించారు. ఇందులో స్థానిక మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు పువ్వాడ జ్యోత్స్న, దేవులపల్లి రామకృష్ణ మనోజ్ఞలు తయారుచేసిన ప్లాస్టిక్‌ను నియంత్రించేందుకు ప్రత్యామ్నాయంగా అరటిచెట్టు కాండంనుంచి బయోడిగ్రేడబుల్ క్యారీబాగ్స్, అరటిపీచుతో తయారుచేసిన బుట్ట, శానిటరి ప్యాడ్ తయారుచేసిన ప్రాజెక్ట్ జాతీయ స్థాయికి ఎంపికయ్యింది. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయురాలు కె పద్మజ, విజేతలైన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ చేబ్రోలు మహేష్, ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్‌లు అభినందించారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చిలకలూరిపేట,నవంబర్30,ప్రభాతవార్త: పట్టణంలోని సెక్షన్2 పరిధిలోని ఎన్‌ఆర్‌టి సెంటర్, పాత సంత రోడ్డు, సరళాదేవి హస్పటల్ రోడ్డు, ఎన్‌టిఆర్ కాలనీ, సాయిబాబ గుడివీధి, భారత్ పెట్రోల్‌బంక్ వరకు, గణపవరంలో కొత్త లైన్ల ఎర్పాటుకొరకు చవిటిపాలెం, వేలూరు రోడ్, రాజీవ్‌గాంధి కాలనీ, ఎస్ఎస్ ఇండస్ట్రీస్, మేఘనా అయిల్‌మిల్, సంజీవరెడ్డి గౌడౌన్, మరియు విజయసారధి డీలెంట్ ఇండస్ట్రీ వరకు శుక్రవారం ఉదయం 9గంటలనుంచి మద్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబదుతుందని విద్యుత్ శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ గురువారం తెలిపారు. కావున విద్యత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## 65 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

మంగళగిరి,నవంబర్ 30,ప్రభాతవార్త : మంగళగిరిలో మహిళల జీవనోపాధి,ఆదాయ మార్గాలను పెంచడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీశక్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ అన్నారు.స్త్రీశక్తి ద్వారా



మంగళగిరి పట్టణం,మంగళగిరి రూరల్ మండలాల్లో కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు మంగళగిరి టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో గురువారం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ ఆధ్వర్యంలో సర్టిఫికేట్లు,కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 34వ బ్యాచ్‌లో 60రోజులపాటు శిక్షణ పొందిన 65మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీచేశారు. కుట్టుమిషన్లు అందుకున్న లబ్దిదారులు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మీ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి,ఉపాధికి కుట్టు శిక్షన తరగతులు ఎంతో దోహదపడుతున్నాయన్నారు. నారా లోకేష్ సహకారంతో కుట్టుమిషన్లను ఉచితంగా అందించడంతోపాటు శిక్షణాకాలంలో కావల్సిన స్టేషనరీ,మెటీరియల్‌ను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,మంచికలపూడి వైష్ణవి,సింహాద్రి బేబీరాణి,ఎలమంచిలి పద్మజ,గడ్డిపాటి తులసీ,తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవే 'భజరంగ్' లక్ష్యం: 'అంబటి'

పొన్నూరు, నవంబరు 30,ప్రభాతవార్త: సొంత లాభం కొంత మానుకొని పొరుగువారికి సహాయపడాలనే ఉద్దేశంతోనే బజరంగ్ ఫౌండేషన్ స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరికో ఆదరువుగా నిలవడం సంతోషంగా ఉందని బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ



అన్నారు. చేబ్రోలు మండలం, సుద్దపల్లి గ్రామంలో నేత్ర జ్యోతి కార్యక్రమం ద్వారా ఉచితంగా కళ్ళ జోళ్ళ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో గత 11నెలల నుంచి వేలాది మందికి నేత్రజ్యోతి ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు, మందులు, శస్త్ర చికిత్సలు చేయిస్తున్నామన్నారు. సుద్దపల్లి గ్రామంలో వేలాది మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన 689మందికి కళ్ళజోళ్లను అందించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మురళకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఆటవిడుపు వనసమారాధన: ఎమ్మెల్యే శివ



తెనాలి, నవంబర్ 30, ప్రభాత వార్త : కార్తీక మాస ప్రాధాన్యత క్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక చినరావూరు పార్కులో ఏర్పాటు చేసిన వన సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఒత్తిళ్ళను అధిగమిస్తూ సేవలందిస్తున్న ఉద్యోగులకు ఆటవిడుపుగా వనసమారాధన కార్యక్రమం తోడ్పడుతుందని కార్తీక వనసమారాధ ప్రాధాన్యతను ఎమ్మెల్యే శివకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమీషనర్ ఎం.జస్వంతరావు, వైస్ ఛైర్మన్ అత్తోట నాగవేణి, తదితర మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 7వ సచివాలయ పరిధిలో రూ.20.26కోట్ల సంక్షేమం పంపిణీ: చైర్‌పర్సన్ రాధిక

తెనాలి, నవంబర్ 30, ప్రభాత వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఓ నిర్దిష్టమైన ప్రణాళికతో సంక్షేమ కార్యక్రమాలకు ఇచ్చిన ప్రాధాన్యత ప్రశంసనీయమని అందుకు అనుగుణంగా స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ వాస్తవంగా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమం అందేందుకు కృషి చేయడం శ్లాఘనీయమని ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. గురువారం 7వ సచివాలయ పరిధిలో పంపిణీ చేసిన సంక్షేమ పథకాలు నిధుల వివరాలను తెలియజేసే బోర్డులు



ఏర్పాటు చేసే కార్యక్రమంలో తాడిబోయిన రాధిక ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 7వ సచివాలయ పరిధిలో 25సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు నగదు రూపంలో, మరో ఎనిమిది నగదు రహిత పథకాలను, ఐదు ప్రాధాన్యత పథకాలను ప్రజలకు చేరువ చేయడం జరిగిందని ఆ దిశగా రూ.20.26కోట్ల మేరా లబ్ధిదారులకు సంక్షేమం రూపంలో వారి ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు. అనంతరం సచివాలయ ప్రాంగణంలో సంక్షేమ వివరాలు తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు మద్దాలి శేషాచలం, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగ్గడిగుంటపాలెంలో 'భవిష్యత్‌కు గ్యారెంటీ' బాండ్లు పంపిణీ

తెనాలి, నవంబర్ 30, ప్రభాత వార్త : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అసమర్ధ పరిపాలన తీరును నిరశిస్తూ ఉమ్మడి అజెండాతో ప్రజాక్షేత్రంలో రానున్న రోజుల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం యువత, మహిళ అభ్యున్నతి కోసం చేపట్టబోయే అంశాల ప్రచార కార్యక్రమంలో భాగంగా



మండలంలోని జగ్గడిగుంటపాలెంలో ఇంటింటికి భవిష్యత్ గ్యారెంటీ బాబు షూరిటీ అంటూ బాండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కంచర్ల ఏడుకొండలు మల్లవరపు విజయ్, గ్రామ పార్టీ నాయకులు తాటి చంద్రమౌళి, కాటం రవి, పోలురాజు, మైలా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఐతానగర్ 1వ వార్డులో రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు నీదర వెంకట పూర్ణచంద్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్ 6 పథకాలు అమలు ద్వారా వనగూరే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఇదే క్రమంలో ఇంటింటికి వెళ్ళి బాబు సూరిటీ భాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కన్నెగంటి మురళీకృష్ణ, వి.సుమంత్, నాగేశ్వరరావు, దత్తు, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## 'తెలుగు సాహిత్య కవిభాస్కరుడు గురజాడ'

తెనాలి, నవంబర్ 30, ప్రభాత వార్త : తెలుగు సాహిత్యం సంధికాలంలో ఉదయించిన కవిభాస్కరుడు గురజాడ అప్పారావు అని ఇప్టా జాతీయ కార్యదర్శి గని అన్నారు. గాంధీనగర్‌లోని సిపిఐ



కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో గురువారం గురజాడ అప్పారావు 108వ వర్ధంతి సభను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న గని మాట్లాడుతూ గురజాడ సాహిత్య విలువల గురించి, సాహితీ సేవల గురించి వివరించారు. ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి రామారావు సమావేశానికి స్వాగతం పలుకగా ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. తొలుత గురజాడ అప్పారావు చిత్రపటం చెంత పువ్వులుంచి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బెల్లంకొండ వెంకట్, పరుచూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలంటూ భాజపా ఆందోళన

తెనాలి, నవంబర్ 30, ప్రభాత వార్త : పట్టణంలోని అన్ని వార్డుల్లోను అనేక సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పట్టించుకోవాల్సిన పురపాలకులు వారి ప్రయోజనాలు చూసుకుంటున్నారే కాని ప్రజాప్రయోజనాలు పట్టడం లేదంటూ గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట పట్టణ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఓ వైపు పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం కొనసాగుతుండగా మరోవైపు బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో పురపాలక సంఘ ప్రధాన ద్వారం వద్ద ఆందోళన కార్యక్రమం కొనసాగింది. పట్టణ బిజెపి అధ్యక్షులు



మంచారత్నరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు ఆందోళన కార్యక్రమంలో పాల్గొని ప్లే కార్డుల ద్వారా సమస్యలను ఎకరువుపెట్టారు. ప్రజా శ్రేయస్సుకు ప్రజలు ఇచ్చిన అధికారం ప్రజా శ్రేయస్సుకా? పాలకుల శ్రేయస్సుకా? అభివృద్ధి అన్ని వార్డులకు అవసరమే, దోమపోటకు ఏది పరిష్కారం కుటుంబ నియంత్రణతో కుక్కల అభివృద్ధిని నియంత్రించగలిగారా, ప్రతి వార్డులో కుక్కల బెడదతతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. పెండింగ్ వర్కులను పూర్తి చేయాలి అంటూ వివిధ సమస్యలను ఏకరువు పెడుతూ బిజెపి నాయకులు తమ ఆందోళనను కొనసాగించారు. ఈ క్రమంలో



పోలీసు సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకుని ఆందోళన కారులు పురపాలక సంఘ కార్యాలయంలోకి వెళ్ళే ప్రయత్నంను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆందోళన కారులు లోకల్ సమస్యలు పట్టించుకోలేని లోకల్ నాయకులు అవసరమా అంటూ నినాదాలు చేశారు. కౌన్సిల్ సమావేశం అనంతరం బిజెపి నాయకులు మున్సిపల్ కమీషనర్‌ను కలసి తమ డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ప్రధానంగా మున్సిపల్ అధికారులు అమలు చేసే నిబంధనలు ప్రజలకేనా, పాలకపక్ష నాయకులకు వర్తించవా అంటూ ప్రశ్నించారు. ప్రధాన కూడళ్ళలో బారీగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్ కటౌట్ వల్ల అనుకోని సంఘటనలు చోటు చేసుకుంటే నష్టపోయేది ప్రజలేనంటూ వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి కమీషనర్ సమాధానం ఇస్తూ తనకు పార్టీలతో సంబంధం లేదని, అధికారిగా ప్రజల సమస్యలు పరిష్కరించడమే బాధ్యతగా తీసుకున్నానని అన్ని పార్టీల వారు తనకు అనుకూలమేనంటూ సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. వార్డుల్లో మంచినీరు వృద్దా అవుతున్నా అంశాన్ని, తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. బిజెపి నాయకులు డిమాండ్స్‌ను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని కమీషనర్ హామీ ఇచ్చిన క్రమంలో నాయకులు వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో బిజెపి నెల్లూరు జిల్లా ఇన్‌చార్జి గాజుల వెంకయ్యనాయుడు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుందూరు ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ప్రశాంతి, జిల్లా యువమోర్చ అధ్యక్షులు మైలా హరికృష్ణ, మద్దిల కృష్ణకాంత్, టి.అనంతాచార్యులు, అడపా సంపత్‌రాయుడు, విజయభాస్కర్‌రెడ్డి, శిఖా రవీంద్ర, బిట్రా కనకదుర్గ, సింగంరాజు కనకదుర్గ, గానకళావతి, యువమోర్చ నాయకులు రమిశెట్టిగోపి, ఫణి, చంద్ర, రాఘవ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## 3న బ్రాహ్మణ పరిషత్ కార్తీన వనసమారాధన

తెనాలి, నవంబర్ 30, ప్రభాత వార్త : బ్రాహ్మణ పరిషత్ తెనాలి 63వ వార్షికోత్సవ వేడుకలు కార్తీక వనసమారాధన కార్యక్రమాలను డిసెంబర్ 3వ తేదిన తాలూకా జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు బ్రాహ్మణ పరిషత్ కార్యవర్గం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజున ఉదయం 9గంటల నుండి హరిహర నామస్మరణతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఈ



సందర్భంగా సంఘీయ మెరిట్ విద్యార్థులక స్కాలర్‌షిప్‌లు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం విశిష్ట వ్యక్తుల పురస్కారాలు ఉంటాయన్నారు. ఈ విశేష కార్యక్రమాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణ సంఘీయ ముఖ్యులు హాజరు కానున్నట్లు తెలియజేశారు. విదేశాల్లో ఉంటున్న బ్రాహ్మణ సంఘీయుల ప్రోత్సాహంతో సామాజిక సేవా దృక్పదంతో వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బ్రాహ్మణ పరిషత్ కార్యవర్గం తెలియజేసింది. ఈ సందర్భంగా వనసమారాధన ప్రచార బ్రోచర్లను ఆవిష్కరించారు.

## చేనేత కార్మికుల ధృవీకరణ పత్రాలు పంపిణీ

తెనాలి, నవంబర్ 30, ప్రభాత వార్త : స్థానిక వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో 20మంది చేనేత కార్మికులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. బట్టు కనకదుర్గ, ఘంటా నాగరత్నం, చిలుకోటి లక్ష్మీ, పడవల గోపి, అవ్వారు భాస్కర్, జంజనం



వెంకట్రావు, గోలి వెంకటేశ్వర్లు, ధృవీకరణ పత్రాలు ఎమ్మెల్యే శివకుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతికుమార్, గోలి లక్ష్మీనారాయణ, పి.శ్రీనివాసరావు, బి.నాగేశ్వరరావు, బిట్రా రామలింగేశ్వరరావు, కౌతవరపు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు. కార్మికులకు ప్రయోజనకరమైన ధృవపత్రాలు అందజేయడం పట్ల హర్షం ప్రకటించారు.

## ఎస్ఎస్ కళాశాల ప్రిన్సిపాల్‌కు ఎమ్మెల్యే 'అన్నాబత్తుని' అభినందన

తెనాలి, నవంబర్ 30, ప్రభాత వార్త : ఉన్నత విద్యతో పాటు విద్యార్థి దశలోనే ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతూ ఎంతో మందికి క్యాంపస్ సెలక్షన్స్ ద్వారా వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కళాశాల ప్రిన్సిపల్ రామ్‌చంద్ కృషి ప్రశంసనీయమని



ఎస్ఎస్ విద్యా సంస్థల ఛైర్మన్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రశంసించారు. గురువారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల కళాశాలకు దక్షిణాధి రాష్ట్రాల్లో మొదటి ప్రాధాన్యత లభించడం పట్ల అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ కళాశాల ప్రిన్సిపల్ కొలసాని రామ్‌చంద్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## 'విధుల్లో అలసత్వం వహిస్తే కమీషన్ ఉపేక్షించదు'

పొన్నూరు, నవంబరు 30,ప్రభాతవార్త: ఎన్నికలకు సంబంధించిన విధుల్లో అలసత్వం వహిస్తే ఎన్నికల కమీషన్ ఉపేక్షించదని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ హెచ్చరించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో గురువారం జరిగిన బిఎల్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితా తుది అంకానికి వచ్చిందని, ఇప్పుడే బిఎల్వోలు చాలా శ్రద్ధగా, జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు



నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో పారదర్శకత వహించామని, ఇక మీదట కూడా ఇదే ఊపును, అంకితభావాన్ని చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వచ్చిన క్లెయిములను 48గంటల్లో పరిష్కరించాల్సి ఉందన్నారు. మిగతా అన్ని పనులు పక్కన పెట్టైన సరే ఓటర్ల జాబితా తయారీలో నిమగ్నమవ్వాలన్నారు. ఈ నెల 2,3తేదీలలో జరిగే ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో ప్రతి బిఎల్వో నిర్ధేశించిన బూత్‌లో తప్పనిసరిగా ఉండాలన్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు బూత్‌ను విడిచి వెళ్ళడానికి లేదన్నారు. అదే విధంగా అర్హులందరూ ఓటు హక్కు పొందేందుకు, ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చైతన్యం తేవడంలో బిఎల్వోలు ప్రధానభూమిక పోషించాలన్నారు. బిఎల్వోలు అంకితభావంతో పనిచేసినప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. ఇప్పటీ డబుల్ ఎంట్రీలు, ఒకే డోర్ నెంబర్‌పై పెద్ద సంఖ్యలో ఓటర్లు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వాటికి సంబంధించిన రిమార్క్స్‌కు నమోదు చేయడంలో బిఎల్వోలు విఫలమయ్యారన్నారు. నియోజకవర్గం మొత్తం మీద 43ఎంట్రీలు ఉంటే ఒక్క పురపాలక సంఘ పరిధిలోనే 27 ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. 180వ పోలింగ్ బూత్‌లో మరీ ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుందన్నారు. సంబంధిత బిఎల్వోలు,సూపర్‌వైజర్లు, ఎఈఆర్వోలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సమావేశంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, మునిసిపల్ కమిషనర్ సీఎంఏ నయీం అహ్మద్, ఎఎస్ఓలు నల్లాని ప్రసాద్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రజాప్రభుత్వం: ఎంపిపి పద్మలీల

పొన్నూరు, నవంబరు 30,ప్రభాతవార్త: తమది ప్రజా ప్రభుత్వమని, పేద, బడుగు, బలహీన వర్గాలకు చేయూతనందిస్తూ, వారి జీవిన ప్రమాణాలను పెంచుతున్నామని ఎంపిపి భవనం పద్మలీల అన్నారు. మండల పరిధిలోని కట్టెంపూడి గ్రామంలో గురువారం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపిపి పద్మలీల మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా జగన్మోహనరెడ్డి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు పేద



వర్గాలను ఓటు బ్యాంకుగా వాడుకొన్నారే తప్పా వారి ప్రయోజనానికి కృషి చేయలేదన్నారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం నుంచే జగన్ నవరత్నాలను పూర్తిస్థాయిలో అమలు చేసి అందిస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా పథకాలను అమలు చేసిన ఘనత జగన్‌దేనన్నారు. పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు, పారదర్శకతకు వార్డు, గ్రామ సచివాలయ వ్యవస్థను తెచ్చారన్నారు. రైతుల ప్రయోజనానికి రైతు భరోసా కేంద్రాలను తెచ్చారన్నారు. ఇటువంటి పాలనను గత ప్రభుత్వాలు ఎందుకు అందించలేకపోయారో వారే ప్రజలకు వివరించాలన్నారు. తాను చేసిన పాలనను చూసి ఓటెయ్యండని అడిగే దమ్మున్న నాయకుడు ఒక్క జగన్ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు, దాసరి శివరామకృష్ణ, మనోహర్, సర్దార్, వడాలశెట్టి శివనాగులు, కిలారి శివప్రసాద్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'విజ్ఞాన్స్' కు జాతీయస్థాయి పేటెంట్

పొన్నూరు, నవంబరు 30,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి జాతీయస్థాయి పేటెంట్ మంజూరయిందని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన అధ్యాపకులు డాక్టర్ ఎన్ఎస్ సంపత్‌కుమార్, డాక్టర్ దిరిశాల విజయరాము, ముగ్గురు విద్యార్థులు సంయుక్తంగా ప్రతిపాదించిన యాన్ ఎడిబుల్ ఫ్లేవర్ ఎన్‌హ్యాన్స్ ఫ్రమ్ పెరిగోప్తలిస్ పార్దలిస్ అనే అంశానికి ప్రముఖ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఇండియా అథారిటీ పేటెంట్‌ను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిందన్నారు. వీరు ప్రతిపాదించి ఈ పెటెంట్‌కు 20సంవత్సరాల పాటు హక్కులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ పేటెంట్ ప్రతిపాదనలో బయోటెక్ విద్యార్థులైన కె.మృదులా చౌదరి, టి.సతీష్ కుమార్, జె.జాస్మిన్‌రెడ్డి ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. పెరిగోప్తలిస్ అనే చేప కొల్లేరు సరస్సుల్లో విరివిగా లభిస్తూ మిగిలిన అన్ని చేపలకు హానికలగచేస్తూ పర్యావరణ అసమతుల్యానికి కారణమవుతున్న తరుణంలో ఈ ఇద్దరు అధ్యాపకులు, బయోటెక్నాలజీ విద్యార్థులు కలిసి ఈ సమస్యను విశ్లేషించారు. ఈ చేప నుంచి పోషక విలువలు కలిగిన పొడిన బయోటెక్ పద్ధతిలో రూపొందించి తినుబండారాల తయారీలో వీటిని ఉపయోగించవచ్చునని కనుగొన్నారు. మిక్కిలి ఇష్టముగా తీసుకునే తినుబండారాలలో ఉండుట వల్ల పిల్లల్లో పోషక విలువలు పెరుగుటకు అంతర్లీనంగా ఈ పొడి దోహదపడుతుందని చెప్పారు. జాతీయస్థాయి పేటెంట్ పొందిన అధ్యాపకులు డాక్టర్ ఎన్ఎస్ సంపత్‌కుమార్, డాక్టర్ దిరిశాల విజయరాములను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ ప్రత్యేకంగా అభినందించారు.



## మత్స్యకారులకు ప్రభుత్వం భరోసా: ఎమ్మెల్యే 'కిలారి'

పొన్నూరు, నవంబరు 30,ప్రభాతవార్త: మత్స్యకారులకు భరోసా ఇచ్చిన ప్రభుత్వం వైకాపా అని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాత్రమేనని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. చేబ్రోలులో అప్పాపురం కెనాల్ సమీపంలో గురువారం ఫిష్ ఆంధ్రా స్టాల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం మత్స్యకారులను అవహేలన చేస్తే జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వారిని తలెత్తుకునే విధంగా చేసిందన్నారు. ప్రతి మత్స్యకార



కుటుంబంలో ఆర్థిక పరిపుష్టిని పెంచుకొనేందుకే ఇలాంటి స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. నాణ్యమైన చేపలను ఫిష్ ఆంధ్రా స్టాల్స్ ద్వారా విక్రయాలు జరుపుతున్నట్లు చెప్పారు. మంచినీటి చెరువుల్లో పెంచిన చేపలను, నాణ్యమైన వాటిని విక్రయిస్తున్నట్లు చెప్పారు. నిరుద్యోగుల జీవన ప్రమాణాలు పెంచేందుకు కూడా ఇలాంటివి తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, కుర్రా పాములు తదితరులున్నారు.

## 'శంకర వైద్యశాల సేవలు శ్లాఘనీయం'

పొన్నూరు, నవంబరు 30,ప్రభాతవార్త: శంకర్ ఐ హాస్పిటల్ సేవలు శ్లాఘనీయమని అర్బన్ సిఐ అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ రోటరీ క్లబ్‌లు వారి సేవలను విస్తృతం చేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముందుకు సాగుతున్నాయన్నారు. రోటరీ సేవలు అభినందనీయమన్నారు. పొన్నూరు ప్రాంతంలోని ప్రజలకు అనేక విధాలుగా సేవలు అందిస్తూ రోటరీక్లబ్ తనదైన పంథాలో ముందుకు దూసుకు పోతుందన్నారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ గవర్నర్ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ కంటి వైద్యంలో దేశంలోనే అత్యాధునిక పరికరాలతో నిరుపేదలకు సైతం అందుబాటులో అందిస్తున్న శంకర ఐ హాస్పిటల్ రానున్న కాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవల అందించే విధంగా ముందుకు వెళుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాసరావు, రవీంధ్రనాథ్, నారాయణ మేఘనాథ్, జిఎంఎస్‌గుప్తా, గోగినేని రాధాకృష్ణ, ఆంజనేయులు, ఎండి జిలాని తదితరులు పాల్గొన్నారు.



## నాగులవరంలో 'వికసిత భారత్' సంకల్ప యాత్ర

మాచర్ల, నవంబర్ 30 ప్రభాతవార్త: మండలంలోని నాగులవరంలో గురువారం ఎంపీడీవో సరోజిని దేవి ఆధ్వర్యాన వికసిక భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ



పథకాలపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు, లబ్ధిదారులపై పథకాల ప్రభావాన్ని తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చెప్పారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగయ్య, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, సర్పంచ్ వెంకట్రావమ్మ, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పీఆర్కే



మాచర్ల, నవంబర్ 30 ప్రభాతవార్త: రెంటచింతల మండలం రెంటాలలో నూతనంగా రూ. 20.8 లక్షలతో నిర్మించిన విలేజ్ క్లినిక్‌ను గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ప్రజల వద్దకు మెరుగైన వైద్యం చేరవేసేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పేద రైతులకు పట్టాలు పంపిణీ

మాచర్ల, నవంబర్ 30 ప్రభాతవార్త: వెల్దుర్తి మండలానికి చెందిన 36 మంది రైతులకు గురువారం మాచర్ల పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి 54.42 ఎకరాల డీకే పట్టాలను అందించారు. ఎన్నో యేళ్లుగా భూమిని



సాగుచేసుకుంటున్న పేద రైతులకు పట్టాలు అందించడం ఎంతో శుభపరిణామమన్నారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సునామీ తప్పదుః డాక్టర్ రామచంద్రారెడ్డి

మాచర్ల, నవంబర్ 30 ప్రభాతవార్తః రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని, కాంగ్రెస్ సునామి తప్పదని ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ



కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి వార్డుల్లో ప్రజలను కలుసుకొని సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వంగపాటి నాగరాజు, చిమట వెంకటేశ్వర్లు, షేక్ బాబు, కొమ్ము కోటేశ్వరరావు, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## 'భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి'

గురజాల, నవంబర్ 30 ప్రభాతవార్తః రాష్ట్రంలో నూతనంగా ప్రవేశపెట్టిన భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. గురువారం వారు తమ విధులను బహిష్కరించి ఆందోళన జరిపారు. కోర్టు ప్రాంగణం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.




భూహక్కు చట్టం వలన రైతులు, ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జానీబాషా, న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కలివెల ప్రభుదాసు, హరిసత్యనారాయణ, జ్ఞాన సుందరి, శ్రీనివాసరావు, చలమరాజు, చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బాలనాగేంద్రస్వామి తిరునాళ్ల

దుర్గి, నవంబర్ 30, ప్రభాతవార్త : ధర్మవరం శ్రీహరిహరబాలనాగేంద్రస్వామి తిరునాళ్ళ గురువారం వైభవంగా జరిగింది. తెల్లవారుజామునుంచే స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని మొక్కుబడులు చెల్లించారు. సాయంత్రం సా ్వమివారి రథోత్సవం గ్రామ పురవీధుల్లో అంగరంగ



వైభవంగా జరిగింది. రాత్రి సినీమ్యూజికల్ నైట్, గైవో పాఖ్యానం, దేవనర్తకి పౌరాణిక నాటకాలు భక్తులను ఎంతగానో ఆటకట్టుకున్నాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ సన్నిధిలో భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. తిరునాళ్ళ సందర్భంగా శుక్రవారం తెలుగురాష్ట్రాల స్థాయిలో ఎడ్లబండలాగు పోటీలు జరగనున్నాయి.

## అరుణాచలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సు సర్వీసు



దుర్గి, నవంబర్ 30, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం అరుణాచలానికి ప్రత్యేక బస్సు ఏరా ్పటు చేసినట్లు మాచర్ల ఆర్టీసి డిపో మేనేజర్ ఆర్.పిచ్చయ్య తెలిపారు. మాచర్ల బస్టాండ్ నుండి డిసెంబర్ 24వ తేదీన రాత్రి 7 గంటలకు అరుణాచలానికి బస్సు బయలుదేరి 25వ తేదీన శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం గోల్డ్ టెంపుల్ దర్శనం అనంతరం, 26వ తేదీన అరుణాచలంలోని గిరిప్రదర్శన, అరుణాచలేశ్వరుని దర్శనం ఉంటుందన్నారు. స్వామి దర్శనం అనంతరం అదేరోజు సాయంత్రం బసు ్స బయలుదేరి 27వ తేదీ ఉదయం 7 గంటలకు మాచర్లకు చేరుతుందన్నారు. సూపర్‌లగ్జరీబస్సు రానుపోను టిక్కెట్ ఒక్కరికి రూ.2750లు అన్నారు. భక్తులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. వివరాలకు సూపర్‌వైజర్ లాలునాయక్ 7382895100, అసిస్టెంట్ మేనేజర్ 7382801048, డియం 9959225432 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## అమ్మవారి హుండీ ఆదాయం రూ.16,93,056



దుర్గి, నవంబర్ 30, ప్రభాతవార్త : అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి హుండి ఆదాయం రూ. 16,93,056 వచ్చినట్లు ఆలయ కార్యా నిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. గత 48 రోజులుగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీలను లెక్కించగా ఈ ఆదాయం సమకూరిందన్నారు. గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి సైదమ్మభాయి ఆధ్వర్యంలో హుండి లెక్కింపులు జరిగాయి. ఈ కార్యక్రమంలో కరాలపాటి సుబ్బారావు, కలవల వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ ఫుట్‌బాల్ టీమ్‌కు ఎంపికైన మహేశ్వరికి సత్కారం

సత్తెనపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త : జాతీయ ఫుట్‌బాల్ టీమ్‌కు ఎంపికైన పట్టణానికి చెందిన క్రీడాకారిణి మహేశ్వరిని గురువారం మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ సత్కరించారు. స్థానిక శరభయ్య హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. శివసాయి క్లబ్‌లో



శిక్షణ తీసుకుంటూ అండర్-14 బాలికల టీమ్‌కు మహేశ్వరి ఎంపిక కావడం అభినందనీయమని కన్నా లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా తెలిపారు. జాతీయస్థాయి పోటీలలోనూ మంచి గుర్తింపుతో విజయం సాధించాలని మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ మహేశ్వరిని అభినందించారు. కోచ్ సురేష్, నాయకులు పూజల వెంకటకోటయ్య, బాపయ్యచౌదరి, చిన్నయ్య, ఆంజనేయులు, అజయ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెదేపా నేతకు డాక్టర్ శివరామ్ పరామర్శ

సత్తెనపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త : ముప్పాళ్ళ మండలం మాదల గ్రామానికి చెందిన టీడిపి సీనియర్ నాయకులు గుంటూరు సుబ్బారావును యువనేత డాక్టర్ కోడెల శివరామ్ గురువారం పరామర్శించారు. ఆయన అనారోగ్యంతో ఉన్నట్లు సమాచారం తెలుసుకొని శివరామ్ ఆయన ఇంటికి



వెళ్ళి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివరామ్ వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 16వ వార్డులో తెదేపా నేతల పర్యటన



సత్తెనపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త : పట్టణంలోని 16వ వార్డులో టిడిపి నాయకులు గురువారం పర్యటించారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి అన్నివర్గాలపై దాడులు పెరిగాయన్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణతో పాటు మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, కటకం రామకృష్ణ, ఎ.నాగేశ్వరరావు, అబ్రహం, నాగరాజు, సంగీతరావు, నూర్‌బాషా, జానీబాబు పాల్గొన్నారు.

## ఓటు రిజిస్ట్రేషన్‌పై అవగాహన ర్యాలీ

పెదకూరపాడు, నవంబర్ 30 ప్రభాతవార్త : ఓటర్ రిజిస్ట్రేషన్ అవగాహన కోసం అమరావతిలో అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అమరావతిలోని ఆర్‌వివిఎన్ ప్రైవేట్ కళాశాలలో ఓటు హక్కు





రిజిస్ట్రేషన్ గురువారం నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు కావాలన్నారు. పట్టణంలో ప్రత్యేకంగా దీనిపై ప్రచార కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. నైతిక విలువలతో ఓటింగ్ వైపు దృష్టి సారించాలన్నారు. డిసెంబర్ 9 వరకు ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. బ్రహ్మం, స్థానిక గ్రామ పెద్దలు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గురువారం పిడుగురాళ్లలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య బాలరాముని పూజాక్షతల ఆగమన ఊరేగింపు నిర్వహించిన చిత్రం (పిడుగురాళ్ల-ప్రభాతవార్త)

## 'లెక్చరర్స్‌కు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలి'

తాడేపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త : స్థానిక వైసిపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఏపి ఏయిడెడ్ కాలేజెస్ లో పనిచేసే పార్ట్‌టైమ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరిగ జోషిరావు, అసోసియేషన్ సభ్యులు కృష్ణా గుంటూరు టీచర్స్ అసోసియేషన్ ఎమ్మెల్సీ టి.కల్పలతారెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు జూపూడి ప్రభాకర్‌రావు, ప్రభుత్వ సలహాదారుడు సజ్జల



రామకృష్ణారెడ్డిని కలసి కాలేజెస్‌లో పనిచేసే లెక్చరర్స్‌కు మినిమం టైమ్ స్కేల్ అమలు పరచాలని కోరారు. 2018లో జగన్మోహనరెడ్డి పాదయాత్రలో తూర్పుగోదావరి జిల్లాలోని మహారాణి కాలేజి దగ్గర కలసి చెప్పడం జరిగిందన్నారు. దానికి సానుకూలంగా స్పందించి త్వరలో ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేసే పార్ట్‌టైమ్ లెక్చరర్స్ అందరికి కూడా మినిమం టైమ్ స్కేల్ వచ్చే విధంగా ప్రయత ్నం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ కాలేజెస్ పార్ట్‌టైమ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అరిగ జోషి, రాష్ట్ర కార్యదర్శి పి.సంజీవరావు, రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ డి.అంబేద్కర్, రాష్ట్ర కోశాధికారి టి.ప్రేమ్‌కుమార్ ఇతర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## 'మౌలిక వసతులు కల్పిస్తాం..గృహ నిర్మాణాలు చేపట్టండి'

కొల్లిపర, నవంబరు 30 ప్రభాతవార్త: జగనన్నకాలనీ ల్లోని లబ్ధిదారులందరూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగించుకుని గృహ నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి కృష్ణారావు అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో



మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి గృహ నిర్మాణాలపై అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్నకాలనీల్లో అనేక మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. లబ్ధిదారులు గృహ నిర్మాణం పూర్తయిన వెంటనే ప్రభుత్వం నగదు జమ చేస్తున్నట్లు చెప్పారు. గృహ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ విజయలక్ష్మీ, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, ఈవోఆర్‌డి పూర్ణశంకరరావు, డిఆర్‌డిఏ ఏపిఎం ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## 'మంచి విత్తనాలతోనే అధిక దిగుబడి'


కొల్లిపర, నవంబరు 30 ప్రభాతవార్త: మాగాణీలో రెండవ పంట వేసే రైతులు నాణ్యమైన విత్తనాలు తీసుకోవటంతో పాటు డీలరు వద్ద నుండి బిల్లును తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి



కె.వెంకట్రావు అన్నారు. గురువారం మ ండల పరిధిలోని అన్నవరం రైతు భరోసా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న, జొన్న విత్తనాలను అధీకృత విత్తన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకున్న రశీదును పంట కాలం పూర్తయ్యేటంత వరకు భద్రపరచాలన్నారు. కొందరు డీలర్లు వద్ద విత్తనాలను తక్కువ ధరకు ఇచ్చే అవకాశం ఉందని..ఆ విత్తనాలు నకిలీ విత్తనాలు అయ్యే అవకాశం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు రెండ పంట వేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా భూమిలో విత్తనం నాటేటప్పుడు తేమ శాతం అనువుగా ఉండేవిధంగా చూచు కోవాలన్నారు. సమావేశంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి అవసరాల కోసం సాగర్ జలాలు: జలవనరుల శాఖ ఎస్ఇ వరలక్ష్మి

కారంపూడి, నవంబరు 30 ప్రభాతవార్త: ప్రజల దాహార్తిని తీర్చేందుకు సాగర్ జలాలను అందిస్తున్నట్లు జలవనరుల శాఖ ఎస్ఈ వరలక్ష్మి గురువారం తెలిపారు. సాగర్ కుడి కాలువ నుండి పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల వరకు తాగునీరు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో కుడి కాలువ నుండి నీటిని విడుదల చేసినట్లు ఆమె తెలిపారు. సాగర్ జలాశయంలో నీరు తక్కువగా ఉన్నప్పటికీ ఎగువ నుండి నీరు రాకపోవడం, వర్షాభావ పరిస్థితులు



సానుకూలంగా లేకపోవడంతో ఈ ఏడాది నీటి ఎద్దడి ఏర్పడిందని ఆమె తెలిపారు. తాగు, సాగు నీరు కష్టసాధ్యమైనప్పటికీ తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆమె తెలిపారు. నీటిని వృథా చేయకుండా తాగునీటి అవసరాల కోసం మాత్రమే ఉపయోగించుకోవాలని కోరారు. జలవనరుల శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు కాలువలపై నిఘా ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

**ఎమ్మెల్యే పీఆర్కేకు ప్రత్యేక అభినందనలు తెలిపిన పల్నాడు ప్రజలు**

తాగునీటితో ఇబ్బందులకు గురవుతున్న పల్నాడు ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో తాగునీటి సమస్యను తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి నీటి విడుదలకు చర్యలు చేపట్టారు. సాగర్ కుడి కాలువ ద్వారా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న గ్రామాలను దృష్టిలో ఉంచుకొని నీటిని విడుదల చేయాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. డిసెంబరు 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు కారంపూడిలో ప్రపంచ చరిత్ర కలిగిన పల్నాటి వీరుల తిరునాళ్లను దృష్టిలో పెట్టుకొని నాగులేరు అడుగంటిపోవడంతో సాగర్ జలాలను నాగులేరుకు మళ్లించి పల్నాటి వీరారాధనోత్సవాలకు వచ్చే ఆచారవంతులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఆలోచనతో నిర్ణయం తీసుకోవడంతో ఎమ్మెల్యే పీఆర్కేకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కుడి కాలువ నుండి ఎస్కేప్ ఛానల్ ద్వారా నాగులేరుకు నీటిని మళ్లించి నీటిని నిలువ చేసి ఉత్సవాలకు వచ్చే ఆచార వంతులు, భక్తులు నీటి కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయంతో ఎమ్మెల్యే పీఆర్కేకు పట్టణ వాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## తిరునాళ్లకు వీర్ల దేవాలయం ముస్తాబు

కారంపూడి, నవంబరు 30 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలోని పల్నాటి వీరారాధనోత్సవాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు చెట్లు తొలగింపు కార్యక్రమానికి గురువారం శ్రీకారం చుట్టారు. దేవాలయ ప్రాంగణంలో ఉన్న పిచ్చి చెట్లను జేసీబీతో తొలగింపు కార్యక్రమం చేపట్టారు. నాగులేరు పరిసర ప్రాంతాలలో ఉన్న చెట్లను శుభ్రం చేయించారు.



ఉత్సవాలకు వచ్చే వీరాచార వంతులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని పంచాయతీ అధికారులు మరమ్మతులు చేశారు. కార్యక్రమంలో పీఠాధిపతి పిడుగు తరుణ్‌చెన్నకేశవ అయ్యావారు, పీఠం నిర్వాహకులు బొగ్గరం విజయ్, జడ్పీటీసీ షేక్ షఫి, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, సర్పంచ్ తేజానాయక్ ప్రమీలాబాయి, పాతూరి రామిరెడ్డి, కోరె సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

రాజుపాలెం, నవంబర్ 30 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందిన సంఘటన మండలంలోని రెడ్డిగూడెం వద్ద గురువారం చోటు చేసుకుంది. గుంటూరుకు చెందిన షేక్.పెద్దనాగూర్ హుస్సేన్, పఠాన్ నాజర్, షేక్.మస్తాన్ సైదాలు మార్బుల్ పని చేస్తుంటారు. ఈ నెల 27వతేదీన గురజాల మార్బుల్ పనికి వెళ్ళారు. పని అనంతరం 30వతేదీ మధ్యాహ్నం స్కూటీపై వారు గుంటూరుకు తిరిగి ప్రయాణమయ్యారు. ఈ నేపథ్యంలో రెడ్డిగూడెం సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్ దాటిన సమయంలో వెనుక నుండి వచ్చిన లారీ స్కూటీని ఢీకొనడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. కాగా వీరిలో ఒకరు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

## అచ్చెన్నాయుడును కలిసిన తెదేపా నేత గంగార్


పెదకూరపాడు, నవంబర్ 30 ప్రభాతవార్త : రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చెన్నాయుడును బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు, బిసి విభాగం ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగధార్ మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం నాయీ బ్రాహ్మణ సామాజికవర్గ వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. దీనిపై అన్ని నియోజకవర్గాలలో ప్రచారం నిర్వహిస్తామన్నారు. టిడిపి హయాంలో నాయీ



బ్రాహ్మణుల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలన్నారు. నాదెండ్ల వెంకటేశ్వరరావు, అద్దంకి రవి, ఆదిబాబు పాల్గొన్నారు. ఫోటోలు

## పర్యావరణానికి హానికలిగించే విధంగా చెట్ల తొలగింపు

పెదకూరపాడు, నవంబర్ 30 ప్రభాతవార్త : పెదకూరపాడు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు పర్యావరణానికి హాని కలిగించేలా ఎడాపెడా చెట్లను తొలగిస్తున్నారు. గ్రామస్తుల కథనం మేరకు తొలగించిన చెట్లను బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. త్రాగునీటి చెరువు అభివృద్ధి పేరుతో జెంగిల్ క్లియరెన్స్ అంటూ చెరువు



చుట్టూ ఉన్న సుబాబుల్‌పై సదరు నాయకుల కన్ను పడింది. అనుకున్నదే తడవుగా చెరువు అభివృద్ధి పేరుతో రెండు రోజులుగా ట్రాక్‌పై ఉన్న సుబాబుల్ చెట్లను యంత్రాల సహాయంతో తొలగించి ట్రాక్టర్లపై బహిరంగ మార్కెట్‌కు తరలిస్తున్నారు. గతంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సైతం భారీ చెట్లను సదరు నాయకులు తొలగించారు. అదే విధంగా శనగళ్ళపాడు రోడ్డులో రహదారి పక్కన ఉన్న సుబాబుల్‌ను తొలగించి సొమ్ము చేసుకున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.

# భారత్ నౌకాదళం చేతికి మూడు అత్యాధునిక నౌకలు!



**న్యూఢిల్లీ,నవంబరు 30 :** శత్రు జలాంతర్గములను ఎదుర్కొనేందుకు నౌకదళానికి అదనపు శక్తి లభించింది. మూడు సరికొత్త యుద్ధ నౌకలు నేడు నౌకదళానికి అందుబాటులోకి వచ్చాయి. భారత నౌకదళంచేతికి యాంటి సబ్‌మెరైన్ వార్ఫేర్‌లో ఉప యోగించే అత్యాధునిక యుద్ధ నౌకలు అందాయి. కొచ్చి షిప్ యార్డులో నిర్మిస్తున్న మొత్తం ఎనిమిది నౌకల్లో భాగంగా తయారైన మూడు షిప్‌లను నేడు ప్రారంభించారు. ఈ నౌకలకు ఐఎన్ఎస్ మహె, ఐఎన్ఎస్ మల్వాన్, ఐఎన్ఎస్ మాంగ్రోల్ అని పేర్లు పెట్టారు. వైస్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ సంజయ్ జె.సింగ్, స్ట్రాటజిక్ ఫోర్స్ కమాండ్ అధిపతి సురాజ్ బెర్రీ, ఇండియన్ నేవల్ అకాడమీ కమాండంట్ పునీత్ భల్ సతీసమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ అడ్మిరల్ సంజయ్ జె.సింగ్ మాట్లాడుతూ.. భారత్‌కు అద్భుతమైన నౌక నిర్మాణ సంస్థ వ్యవస్థ ఉందని పేర్కొన్నారు. మొత్తం ఎనిమిది మహె ఏఎస్‌డబ్ల్యూ నౌకలను నిర్మించేందుకు 2019లో కొచ్చిన్ షిప్‌యార్డ్ భారత ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొంది. ఈ నౌకలు ఇప్పటికే నేవీలో ఉన్న అభయ్ శ్రేణి ఎఎస్‌డబ్ల్యూ కార్వెట్టీల స్థానాన్ని భర్తీ చేయనున్నాయి. ఈ కొత్త నౌకలు తీర ప్రాంతాల్లో యాంటీ సబ్‌మెరైన్ ఆపరేషన్లు, సముద్రంలో సబ్‌మెరైన్ వార్ఫేర్‌లో వినియోగించే రాకెట్లు, మైన్స్, 30 ఎంఎ గన్స్, 12.7 ఎంఎం స్టెబిలైజ్డ్ రిమోట్ కంట్రోల్ గన్స్ ఉన్నాయి. ప్రతినౌక 78 మీటర్ల పొడవు, 11.36 మీటర్ల వెడల్పుతో 896 టన్నుల బరువు ఉన్నాయి. ఇవి సముద్ర జలాల్లో అత్యధికంగా గంటలకు 25 నాట్స్ (45 కిలో మీటర్లు) వేగంగా ప్రయాణించగలవు. ఒక్కసారి ప్రయాణం ప్రారంభిస్తే.. 1800 నాటికల్ మైళ్లు వెళ్లగలవు. ఈనౌకలో 57మందిసిబ్బంది ఉంటారు. దేశ నౌకాశక్తి ఇది నిదర్శనంగా నిలిచిందన్నారు. ఇక షిప్‌యార్డ్ సీఎండీ మధు మాట్లాడుతూ కరోనా మహమ్మారి వంటి సమస్యలను ఎదుర్కొన్నా, విదేశీ మారకద్రవ్య, ఉక్రెయిన్ యుద్ధ సమస్య లున్నా.. ఈనౌకలను తాము నిర్ణీత ధరకే అంద జేశామని పేర్కొన్నారు.

**భారత్‌కు మరిన్ని యుద్ధ విమానాలు..**

మరిన్ని యుద్ధ విమనాలను భారత్ సమకూర్చు కోనున్నది. దీనికి సంబంధించిన భారీ డీల్‌కు డిఫెన్స్ ప్యానెల్ ఒకే చెప్పింది. భారత వైమానిక దళం (ఐఎఫ్)కోసం 97 తేజస్ లైట్ కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్‌ల కొనుగోలుకు కేంద్ర రక్షణమంత్రిత్వ శాఖ గురువారం అమోదం తెలిపింది. భారత్ వైమానిక దళం (ఐఎఫ్)కోసం 97తేజస్ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం ఆమోదం తెలిపింది. అలాగే మరిన్ని యుద్ధ విమానాలు పొందేందుకు లైన్ క్లియర్ చేసింది.

156 ప్రచండ్ యుద్ధ హెలికాప్టర్ల కొనుగోలుకు కూడా అనుమతించింది. వీటిలో 90 హెలికాప్టర్లు ఆర్మీకి, 66 హెలిక్వార్లు ఐఎఫ్‌కు కేటాయించ నున్నారు. కాగా, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఫ్)కు చెందిన ఎస్‌యూ-30ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ అప్‌గ్రేడ్ ప్రోగ్రామ్‌కు కూడా డిఫెన్స్ ఆక్విజిషన్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. దేశీయంగా తయారు చేస్తున్న తేజస్ విమానాలు, ప్రచండ్ హెలికాప్టర్ల డీల్ విలువ రూ.1.1 లక్షల కోట్లు అని రక్షణ మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి. తేజస్ మార్క్-1ఏ ఫైటర్ జెట్ 65 శాతానికి పైగా స్వదేశీ భాగాలతో దేశీయంగా రూపొందించి అభి వృద్ధి చేసిన యుద్ధ విమానమని పేర్కొన్నారు.



## బందీలు విడుదలవుతున్న వేళ.. హమాస్ చెరలో
# 10 నెలల చిన్నారి మృతి!

**కివ్, నవంబరు 30:** రెండువైపులా బందీల విడుదల కోసం ఇజ్రాయెల్-హమాస్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని మరో మారు పొడిగించారు. ఈ మేరకు ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టింది. 'బందీలను విడుదల కోసం మధ్యవర్తుల ప్రయత్నాల నేపథ్యంలో కాల్పుల విరమణ కొనసాగుతోంది' అని పేర్కొంది. గడువు పూర్తి కావడానికి కొద్ది నిమిషాల ముందు ఈ ప్రకటన వెలువడింది. అయితే ఆ ఒప్పందం గురించి మాత్రం ఏ వివరాలు వెల్లడించలేదు. శుక్రవారం వరకు ఈ సంధి కొన సాగుతుందని ఖతార్ తెలిపింది. అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడి జరిపి దాదాపు 240 మందిని హమాస్ కిడ్నాప్ చేసింది. వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ఆ పిల్లల్లో 10 నెలల చిన్నారి మృతి చెందినట్లు హమాస్ తాజాగా ప్రక టించింది. ఆ పిల్లాడితో పాటు అతడి తల్లి, నాలుగేళ్ల సోదరుడు కూడా చనిపోయినట్లు తెలిపింది. ప్రస్తుత కాల్పుల విరమణకు కొద్దిరోజుల ముందు గాజాపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో వీరు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పింది. హమాస్ ప్రకటనలో వాస్తవాలను అంచనా వేస్తున్నట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. 'గాజాలోని బందీల భద్రతకు హమాస్‌దే పూర్తి బాధ్యత. హమాస్ చర్యలు తొమ్మిది మంది చిన్నారులతో సహా బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నాయి' అని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ చిన్నారి తొమ్మిది నెలల వయసులో బందీగా మారాడు.

## అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ కన్నుమూత

**వాషింగ్టన్, నవంబరు 30:** అమెరికా విదేశాంగ విధానాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ దౌత్యవేత్త హెన్రీ కిసింజర్ (100) కన్ను మూశారు. నోబెల్ శాంతిబహుమతి గ్రహీత అయిన ఆయన అమెరికాకు రెండు పర్యాయాలు విదేశాంగ మంత్రి పనిచేశారు. అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, జెరాల్డ్‌ఫోర్డ్ హయాంలో ఆయన ఈ శాఖ బాధ్యతను నిర్వర్తించారు. కనెక్టికట్‌లోని నివాసంలో బుధవారం ఆయన తుదిశ్వాస విడిచినట్లు 'కిసింజర్ అసోసియేట్స్' ప్రకటించింది. 1923 మే 7న జర్మనీలో కిసింజర్ జన్మించారు. 1938లో ఆయన కుటుంబం అమెరికాకు వలస వెళ్లింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా సైన్యంలో సేవలు అందించారు. హార్వర్డ్ నుంచి పట్టా పొందిన ఆయన అదే యూనివర్శిటీలో 17 యేళ్ల పాటు ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఆ సమయంలో ఆయన ప్రభుత్వ ఏజెన్సీలకు కన్సల్టెంట్‌గా కూడా వ్యవహరించారు. వియత్నాంలో విదేశాంగ శాఖకు మధ్యవర్తిగా సేవలు అందించారు. నాటి అధ్యక్షుడు లిండన్ జాన్సన్ అడ్మినిస్ట్రేషన్‌లోని సత్సంబంధాలను ఉపయోగించుకొని అక్కడి సమాచారాన్ని నిక్సన్ వర్గాలకు చేరవేసేవారు. వియత్నాం యుద్ధానికి ముగింపు పలుకుతానని ప్రకటించి అధికారంలోకి వచ్చిన నిక్సన్, ఆయన్ను జాతీయ భద్రతా సలహాదారు హోదాలో శ్వేతసౌధానికి ఆహ్వానించారు. 1973లో విదేశాంగ బాధ్యతలూ స్వీకరించి అమెరికా దౌత్యవిధానాలపై చెరగని ముద్ర వేశారు. అరబ్-ఇజ్రాయెల్ వివాదాన్ని పరిష్కరించడంలో కిసింజర్ కీలక పాత్ర పోషించారు. దాదాపు 32 రోజుల పాటు జెరూసలెం, డమస్కస్ మధ్య నిరంతర పర్యటనలు చేస్తూ, సిరియా, ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలకు ముగింపు పలికారు.

# రేపు అఖిలపక్ష సమావేశం

### 32 పెండింగ్ బిల్లులపైనే ఎన్టీయేపక్షం ఫోకస్

**న్యూఢిల్లీ,నవంబరు 30:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు వచ్చేనెల నాల్గవ తేదీనుంచి ప్రారంభించనున్నదున డిసెంబరు 2వ తేదీ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ శీతాకాల సమావేశాల్లోనే కీలక బిల్లుల ముసాయిదాలపై చర్చించి ఆమోదింపచేసుకునేందుకు అధికార ఎన్డీయే యోచనచేస్తుంటే ప్రతిపక్షాలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సార్లు సభల సమావేశాలుంటాయి. డిసెంబరు 22వ తేదీవరకూ కొనసాగుతాయని ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. ఈలోపు అఖిలపక్ష సమావేశం నిర్వహించి అన్ని పార్టీను సంప్రదించి సమన్వయంతో చర్చలు జరిపి కీలక బిల్లులు ఆమోదింపచేసుకోవాలని అధికార బిజెపి యోచిస్తోంది. వీటిలో కొన్ని బ్రిటిష్ కాలంనాటి చట్టాలస్థానంలో వచ్చే కొత్త బిల్లులు కూడా ఉన్నాయి. వీటన్నింటినీ ఆమోదింప చేసుకునేందుకు శీతాకాల సమావేశాలు ఇపుడు వేదిక అవుతున్నాయి.పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి ప్రహ్లాద్ జోషి ఇందుకు సంబంధించి శనివారం సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. వివిధ పార్టీల సీనియర్ నాయకులతోపాటు రాజ్‌నాథ్, వాణిజ్యమంత్రి పియూష్‌గోయాల్ తదితరులు హాజర వుతారు.

## పన్నూ హత్య కుట్ర కేసు..
# భారత్ వ్యక్తిపై అమెరికా అభియోగాలు



**వాషింగ్టన్, నవంబరు 30:** ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు అమెరికాలో కుట్ర జరిగిందంటూ కొద్దిరోజుల క్రితమే తెలిసింది. ఈ హత్య కుట్రలో భారత్‌కు చెందిన నిఖిల్ గుప్తా అనే వ్యక్తి ప్రమేయం ఉందంటూ తాజాగా అమెరికా అటార్నీ కార్యాలయం ఆరోపించింది. 'సిక్కులకు ప్రత్యేక దేశం కావాలని బహిరంగంగా ప్రచారం చేసే భారత సంతతికి చెందిన అమెరికా పౌరుడిపై న్యూయార్క్‌లో హత్యకు కుట్ర జరిగింది. ఈ నిమిత్తం నిందితుడికి భారత్‌నుంచి ఆదేశాలు అందాయి' అని యుఎస్ జస్టిస్ విభాగం అభియోగాలు మోపించింది.

అయితే ఈ అభియోగ పత్రాల్లో పన్నూ పేరును ప్రస్తావించలేదు. నిఖిల్‌గుప్తాను ఈ యేడాది జూన్‌లో చెక్ రిపబ్లిక్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడికి తమకు అప్పగించాలని ఆదేశంపై అమెరికా ఒత్తిడి తెస్తోంది. ఈ కేసును తాము పరిశీలిస్తున్నామని, ఈ హత్యకోసం నిఖిల్‌కు భారత్ నుంచి ఆదేశాలు అందాయని ఆరోపించడం సరికాదని భారత వర్గాలు పేర్కొన్నాయి. ఈ హత్య కుట్రలో అతడి ప్రమేయం లేకపోవడంతో అమెరికా వద్ద ఎలాంటి ఆధారాలు లేవని వ్యాఖ్యానించాయి. ఈ కేసుల కారణంగా అమెరికా-భారత్ మధ్య సంబంధాలు దెబ్బతినకుండా సంప్రదింపులు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే అవసమైతే, గుప్తాకు న్యాయ సాయం అందిస్తామన్నాయి. ఇక ఈ కేసులో నిఖిల్ గుప్తా దోషిగా తేలితే గరిష్టంగా 20యేళ్ల జైలుశిక్షపడనుంది. పన్నూ హత్య కుట్రను అగ్రరాజ్యం భగ్నం చేసిందని, ఈ విషయాన్ని అమెరికా అధికా రులు భారత ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లు గతంలో కథనాలు వెలువడిన విషయం విదితమే. ప్రస్తుతం ఈ ఘటనపై అమెరికా ఎఫ్‌బిఐ దర్యాప్తు చేస్తున్నట్లు అక్కడి అధికారిక వర్గాలు వెల్లడిం చాయి. దీనిపై అప్పుడు భారత విదేశాంగ స్పందించింది. 'భారత్-అమెరికా భద్రతా సహకారంపై ఇరు దేశాల మధ్య ఇటీవల కొన్ని చర్చలు జరిగాఇ. వీటిలో భాగంగా వ్యవస్థీకృత నేరగాళ్లు, ఉగ్రవా దులు, వారి మధ్య సంబంధాలు తదితర అంశాల గురించి అమెరికా అధికారులు కొంత సమాచార మిచ్చారు. 'ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుచేశాం. దర్యాప్తులో గుర్తించిన అంశాల ఆధారంగా భారత్ ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుంది' అని తాజాగా భారత విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి వెల్లడించారు.

## పట్టపగలు మహిళా టీచర్ కిడ్నాప్


**హాసన్(కర్ణాటక), నవంబరు 30:** రాష్ట్రంలోని హాసన్ జిల్లాలో పట్టపగలు 23 ఏళ్ల మహిళా టీచర్‌ను దుండగులు ఎస్‌యువిలోకి బలవంతంగా ఎక్కించి కిడ్నాప్‌చేసిన వైనం కలకలం సృష్టించింది. సిసిటివి విజువల్స్ చూస్తుంటే ఈ కిడ్నాప్ ఎంతో గగుర్పాటుకు గురిచేసింది. హసన్ జిల్లాలో జరిగిన ఈ సంఘటనపై పోలీసులు స్పందించి గాలింపు చేపట్టారు. మహిళా టీచర్ సమీపంలోనే ఎస్‌యువిని నిలిపిఉంచిన దుండగులు అటుగా ఎదురు వస్తున్న ఒక దుండగుడు మరోఇద్దరు కలిసి మహిళా టీచర్‌ను కిడ్నాప్‌చేసారు. మహిళాటీచర్‌పేరు అర్పిత అని తేలింది. ఆమె తల్లి ఈ కిడ్నాప్‌పై స్పందించి సమీప బంధువు రాము అనే యువకుడు ఈ దురాగ తానికి పాల్పడినట్లు తెలిపింది. నాలుగేళ్ల పాటు ఇద్దరూ కలిసిమెలిసి ఉన్నారని కొంతకాలం నుంచి దూరంగా ఉంటుండటంతో సహించలేక రాము ఈ దురాగతానికి ఒడిగట్టాటని తెలిపింది. కిడ్నాప్‌పై స్పందించిన పోలీసులు మూడు గాలింపు బృందాలను రంగంలోనికి దించారు. మహిళ ఒక స్కూలులో పనిచేస్తోంది. స్కూలు మూసివేసిన తర్వాత తిరిగి వస్తున్న తరుణంలోనే ఈ కిడ్నాప్ జరిగింది.

కనకదాస జయంతం సందర్భంగా కర్నాటకలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. ఈక్రమంలో అటుగా వస్తున్న అర్పితను వెంబడిస్తూ ఒక దుండగుడు కనిపించాడు. మరొక వ్యక్తి పక్కనే నిలుచుని ఉండటం, ఎస్‌యువి నెమ్మదిగా వచ్చి అక్కడ ఆగి ఉండటం ఆ తర్వాత డోర్ తెరిచి ఆమెను అందులోకి బలవంతంగా తోసివేయడం సిసిటివిలో రికార్డు అయింది. పోలీసులు క్రైమ్ సీన్‌ను సందర్శించి స్థానికులను కొంత సమాచారం కోసం వాకబుచేసారు.

# కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు
## ఏడుగురు కార్మికులు మృతి

**గాంధీనగర్, నవంబరు 30 :** కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు జరిగింది. మంటల్లో కాలి ఏడుగురు సజీవ దహనమయ్యారు. మరో 27 మంది కార్మికులు కాలిన గాయాలయ్యాయి. గుజరాత్‌లోని సూరత్‌లో ఈ సంఘటన జరిగింది. ఏథర్ ఇండస్ట్రీస్‌లో కెమికల్ స్టోరేజీ ఈ ట్యాంకులో మంటలు చెలరేగాయి. దీంతో భారీగా పేలుడు సంభవించింది. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు పదుల సంఖ్యలో గాయపడ్డారు. మరికొందరు అదృశ్యమయ్యారు. కాగా, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిన తర్వాత అదృశ్యమైన కార్మికుల కోసం గురువారం వెతికారు. ఈ నేపథ్యంలో ఏడుగురు కార్మికులు కాలి బూడిదగా మారినట్లు గుర్తించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు, ఫైర్ అధికారులు తెలిపారు.

# పోలీస్ స్టేషన్ నుండి విడియోకాల్
## రూ.3.7 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు




**బెంగళూరు, నవంబరు 30:** మన దగ్గర సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయి. వేలు, లక్షలే కాదు కోట్లు కొట్టేసే రేంజ్‌కి సైబర్ మోసగాళ్లు ఎదిగిపోయారు. ఎదుటోడి వీక్ పాయింట్ మీద దెబ్బ కొడుతూ వారికి ఏ మాత్రం అనుమానం రాకుండా కోట్లు గుంజేస్తున్నారు. తాజాగా బెంగళూరుకు చెందిన ఇన్ఫోసిస్ ఉన్నతోద్యోగి దగ్గర్నుంచి అక్షరాలా మూడు కోట్ల డెబ్భై లక్షలు గుంజేశారు. ట్రాయ్ అధికారులు, సిబిఐ అధికారులు, ముంబై పోలీసుల పేరిట బెదిరించి భారీ మొత్తం కొట్టేశారు. మేం టెలికాం రెగ్యులేటరీ అధికారులం, మీ పేరుతో ఉన్న సిమ్ కార్డ్‌ను దుర్వినియోగం చేశారంటూ బాధితుడికి ఫోన్‌కాల్ వెళ్లింది. చట్టవిరుద్ధమైన ప్రకటనలను ప్రచారం చేశారంటూ ఆయన్ను భయపెట్టారు. ఆ తర్వాత ముంబై పోలీస్ విభాగానికి చెందిన సీనియర్ ఆఫీసర్ మీతో మాట్లాడతారంటూ ఫోన్‌కాల్‌ను మరొకరికి షిఫ్ట్ చేశారు. మీరు విచారణ కోసం ముంబై, ఢిల్లీ రావాల్సి ఉంటుంది. మిమ్మల్ని అరెస్ట్ చేసే అవకాశమూ ఉందని హడలగొట్టారు. మేము చెబుతుంటే మీకు ఆషామాషీగా ఉందనుకుంటాకదా, లైట్ తీసుకుంటే మీరే ఇబ్బంది పడతారు. మేం చెప్పేది మీరు నమ్మడం లేదనుకుంటా. అయితే ఇదిగో చూడండి అంటూ ఓ పోలీస్‌స్టేషన్ నుంచి ఆయనకు వీడియో కాల్ చేశారు. ఆ వీడియో కాల్‌లో ఇన్ఫోసిస్ ఉద్యోగికి ఖాకీ దుస్తుల్లో ఉన్న పోలీసులు కనిపించారు. వారంతా తమ ఐడి కార్డులు, కంప్లెయింట్ కాపీని చూపించారు. మీరు అరెస్ట్ కావద్దంటే మేం చెప్పినంత నగదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెద్ద సంఖ్యలో బ్యాంక్ ఖాతాల వివరాలు పంపించారు. దీంతో బాధితుడు నవంబర్ 21 నుంచి 23 తేదీల మధ్య ఆ ఖాతాలకు డబ్బును పంపించాడు. ఆ తర్వాత గానీ తాను మోసపోయానని ఆ పోలీస్‌స్టేషన్ అంతా సెట్టింగ్ అని, ఐడి కార్డులు, కంప్లెయింట్ కాపీ ఫేక్ అని ఇన్ఫోసిస్ ఉద్యోగికి తెలియలేదు. దీంతో నవంబర్ 25. పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఐటి యాక్ట్, ఐపిసి సెక్షన్లు 419, 420 కింద సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. రూ.3 కోట్లకు పైగా మొత్తం కావడంతో కేసును సిఐడికి ట్రాన్స్‌ఫర్ చేయాలని నిర్ణయించారు. బాధితుడు ఏయే ఖాతాలకయితే నగదు పంపించాడో ఆ ఖాతాలను ఫ్రీజ్ చేసేందుకు బ్యాంకు అధికారుల సాయం కోరుతున్నారు. మీకుకూడా ఇలాంటి కాల్స్‌వస్తే స్పందించవద్దని అధికారులు ప్రజలను కోరుతున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. ఇన్ఫోసిస్‌లో పెద్ద స్థాయిలో ఉన్న ఉద్యోగినే బురిడీ కొట్టించారంటే ఈ కేటుగాళ్లు మామూలోళ్లు కాదు మరి.



# తమిళనాడులో కుండపోత వర్షాలు

**చెన్నై, నవంబరు 30:** తమిళనాడులో చెన్నైతో సహా పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతున్నాయి. వరదనీటితో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎక్కడ చూసిన వర్షపు నీరే దర్శనమిస్తున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా చెన్నైలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. భారీ వర్షాల నేపథ్యంలో చెన్నై, చెంగల్‌పట్టు, రాణిపేట్, కంచిపురం జిల్లాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు సెలవులు ప్రకటించారు. అదే విధంగా తిరువళ్లూర్‌లోని స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించారు. చెన్నైతో పాటు పలు జిల్లాల్లో బుధవారం రాత్రి కూడా భారీ వర్షం నమోదైంది. చెన్నై, కాంచీపురం, తిరువళ్లూర్‌లోని అనేక వీధులు దాదాపు మోకాళ్ల లోతు నీటితో నిండిపోయాయి. వర్షానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. డిసెంబర్ 2, 3 తేదీల్లో తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ మేరకు ఆ తమిళనాడులోని 25 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది.

# చిరంజీవి ఆరోగ్యబీమాను దేశవ్యాప్తంగా అమలుచేస్తాం
## ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ




**వాయనాడు, నవంబరు 30:** రాజస్థాన్‌లోని తమ పార్టీప్రభుత్వం ప్రవేశపెట్టిన చిరంజీవి ఆరోగ్య పథకానికి మంచి గుర్తింపు లభించిందని, నిరుపేదలకు అత్యంత విలువైన వైద్యసౌకర్యాలు అందాయని పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా చిరంజీవి ఆరోగ్యపథకం అమలు చేస్తామని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇదేవిధమైన అనేక పథకాలనుకూడా అధికారంలోనికి వచ్చినవెంటనే అమలుకు తెసానతమన్నారు. సుల్తాన్ బాథేరిలోని ఒకప్రైవేటు ఆసుపత్రిని కొత్తబ్లాక్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడిన రాహుల్ గాంధీ ఈసందర్భంగా మాట్లాడుతూ చిరంజీవి ఆరోగ్యపథకంవల్ల నిరుపేదలు విలువైన సేవలు పొందుతున్నారని అన్నారు. జాతీయ స్థాయిలో వైద్య ఆరోగ్యవ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. కారుచౌక ధరలకే ఖరీదైన వైద్యం నిరుపేదలకు అందేటట్లు జాతీయ స్థాయిలో ఒక పథకం అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

రాజస్థాన్‌లో తాము ఇదే తరహా కృషి చేసామని, మంచి ఫలితాలు వచ్చాయన్నారు. 2024లో మేం అధికారంలోకి వస్తే ఇలాంటి అన్ని పథకాలను దేశవ్యాప్తంగా అమలుచేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ రాజస్థాన్‌లో అమలుచేసిన చిరంజీవి హెల్త్ ఇన్సూరెన్స్ స్కీంను ప్రశంసించింది. దేశం మొత్తానికి ఈ పథకం ఒక మోడల్‌గా పని చేస్తుందని వెల్లడించింది.

మెడికల్ కవరేజిని 50 లక్షలవరకూ పెంచడంతో పాటు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు విలువైన వైద్యం లభించేందుకు తోడ్పడిందని అన్నారు.రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ రాజస్థాన్ ప్రజలు ఈసమగ్ర కవరేజిపట్ల ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. వివిద వైద్యవిధానాల్లో ఉచిత చికిత్సలను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. వీటిలో కిడ్నీ, కాలేయమార్పిడి వంటివి కూడా ఉన్నాయని, కేన్సర్; గుండసంబంధిత వ్యాధులకు కూడా చికిత్సలు, శస్త్రచికిత్స, డయాలసిస్, డెంటల్ ఇంప్లాంట్స్ వంటి వాటిని కూడా రకల్పిస్తున్నారని అందువల్లనే ఈ చిరంజీవి ఆరోగ్యపథకం ఎంతో మేలుచేస్తోందని అన్నారు.

దేశ ఆరోగ్యరంగంలో చిరంజీవి ఆరోగ్యబీమా దేశవ్యాప్త అమలుకు ఏకైక ఉతనంతమ పథకం అని రాజస్థాన్‌లో తాముమళ్లీ అధికారంలోకి వస్తే ఈ బీమా కవరేజిని 50 లక్షలకు పెంచుతా మని, అదేమొత్తం దేశవ్యాప్తంగా అమలుకు తెస్తామన్నారు.

## నూతన రామాలయ ప్రారంభోత్సవంలో
# పాక్ కళాకారుల ప్రదర్శనలు



**లక్నో, నవంబరు 30 :** అయోధ్యలో నిర్మితమవుతున్న నూతన రామాయలం వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా రామలీల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దీని సినిమా ఆర్టిస్టులు ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు. అలాగే పాకిస్తాన్‌తో సహా 14 దేశాలకుచెందిన కళాకారులు కూడా దీనిలో భాగస్వాములు కానున్నారు.

రాముని కథను సజీవంగా ప్రదర్శించేందుకు వీరంతా ఇప్పటి నుంచే సాధన చేస్తున్నారు. రామమందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఈసారి జనవరిలో అత్యంత వైభవంగా రామలీలను ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సాధారణంగా రామలీల కార్యక్రమం ప్రతి సంవత్సరం దసరా రోజు జరుగుతుంది. అయితే ఇప్పుడు 2024 జనవరి 17 నుంచి 22 వరకు సరయూ తీరంలో ఉన్న రామకథా పార్క్‌లో రామలీలను ప్రదర్శించనున్నారు.

రాబోయే జనవరిలో జరిగే రామలీలలో తొలిసారిగా సినీ కళాకారులతో పాటు విదేశా కళాకారులు కూడా కనిపించనున్నారని రామలీల కమిటీ ఛైర్మన్ సుభాష్ మాలిక్ తెలిపారు.

రష్యా, మలేషియా, అమెరికా, లండన్, దుబాయ్, ఇజ్రాయెల్, ఆఫ్ఘనిస్తాన్, జపాన్, చైనా, జర్మనీ, అమెరికా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లకు చెందిన కళాకారులు అయోధ్యలో జరిగే రామలీలలో కనిపించనున్నారని పేర్కొన్నారు.

అనేక దేశాల కళాకారులు, సినీ కళాకారులతో సంయుక్తంగా రామలీలను ప్రదర్శించడం ఇదే తొలిసారి. అది కూడా శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో నిర్వహించడం ఇదే మొదటి సారి అవుతుంది. రామ్‌లీల కార్యక్రమాన్ని పర్యాటక శాఖ మంత్రి జైవీర్ సింగ్ ప్రారంభిస్తారి కమిటీ ప్రధాన కార్యదర్శి శుభమ్ మాలిక్ తెలిపారు. కాగా ఈ ఏడాది దసరా సందర్భంగా జరిగిన రామలీల కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ఫ్లాట్ ఫారమ్‌లలో 32 కోట్ల మంది వీక్షించారు.

# జన ప్రభంజనంతో దూసుకుపోతున్న యువగళం పాదయాత్ర



- జగన్మోహనరెడ్డిది దివాలాకోరు పాలన
- టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 30, ప్రభాతవార్త :** ఎన్నో హంగులు ఆర్భాటాలతో లక్షల రూపాయలు ఖర్చు చేసి రాష్ట్ర వ్యాప్త ంగా ఏర్పాటు చేసిన బస్సు యాత్ర తుస్సుమందని.. ప్రభుత్వ వైఖరిని తప్పుబడుతూ ప్రజా సమస్యలపై తాను చేపట్టిన యువగళం పాదయాత్రకు జనం ప్రభంజనంలా తరలి వస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. సీఎం జగన్మోహనరెడ్డిది దివాలాకోరు పాలనని లోకేష్ ధ్వజమెత్తారు. వైసిపి పాలనలో రోడ్లపై తట్టమట్టి పోసే నాథుడే కరువయ్యాడని ఆరోపించారు. యువగళం పాదయాత్ర ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో సాగుతోంది. తాళ్ళరేవు మండలంలో వివిధ వర్గాల వారితో మమేకమై వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్టర్లకు దాదాపు రూ.2లక్షల కోట్లు బకాయిలు పెట్టడంతో టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రావడం లేదని దీంతో రాష్ట్రవ్యాప్త ంగా రోడ్లన్నీ గోతులమయంగా మారి గుంతల్లో రోడ్లు వెదుక్కోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్త ంగా గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించామని టిడిపి అధికారంలోకి వచ్చాక పాడైపోయిన రహదారులను పునర్నిర్మిస్తామని వైసిపి కక్షపూరితంగా బిల్లులు నిలిపివేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్ కమీషన్లపై ఉన్న శ్రద్ధ పరిశ్రమలు, ఉద్యోగాల కల్పనపై లేదన్నారు. చంద్రబాబు తెచ్చిన కంపెనీలను జే టాక్స్ కోసం వేధించి తరిమేశాడన్నారు. జె-గ్యాంగ్ పుణ్యమా అని లక్షలాది ఉద్యోగాలు కల్పించే ఫ్యాక్స్ కాన్, లులూ, అమర్ రాజా, జాకీ వంటి పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలి పరారయ్యాయన్నారు. టిడిపి హాయాంలో పరిశ్రమల ద్వారా యువతకు 6లక్షల ఉద్యోగాలు కల్పించిన వైసిపి ప్రభుత్వమే అసెంబ్లీ సాక్షిగా అంగీకరించిందన్నారు. వైసిపి బస్సు యాత్ర తుస్సుమందని, బీసీలకు ఎవరి హాయాంలో న్యాయం జరిగిందో చర్చకు నేను సిద్ధం అని బస్సు యాత్ర చేసే బ్యాచ్ సిద్ధమా అని బస్సులో తిరిగే వాళ్ళకి నా సవాల్ విసిరారు. టిడిపి, జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల రక్షణ కోసం ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకొస్తామని ప్రకటించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రెండు నియోజకవర్గాల మీదుగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సాగింది. ముమ్మిడివరం నియోజకవర్గం సుంకరపాలెం క్యాంప్ సైట నుండి 213వ రోజు యువగళం యాత్ర ప్రారంభించిన లోకేష్ రాత్రికి కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చేరుకున్నారు. ఇంజరం గ్రామస్థులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామానికి సమీపంలోని ఇంజరం ప్రధాన రహదారిపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరిందని తెలిపారు. జగన అండ్ కోకు అడ్డగోలు దోపిడీపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదన్నారు. టిడిపి హాయాంలో నిర్మించిన ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ బిల్లులు చెల్లించలేక మూలనబెట్టారన్నారు. కనీసం కాలువల పూడిక కూడా తీయలేని దివాళాకోరు ప్రభుత్వం జగన్మోహనరెడ్డిదని తీవ్రంగా విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఇంజరం వంతెన నిర్మాణంతో పాటు శాశ్వత ప్రాతిపదికన తూరలు ఏర్పాటు చేస్తామన్నారు. లోకేష్‌ను కలిసిన బాపనపల్లి గ్రామస్థులు తమ సమస్యలను వివరించారు. తాళ్లరేవు మండలం చినబాపనపల్లి, పెదబాపనపల్లి మీదుగా పల్లిపాలెం టు కాజులూరు వెళ్లే రోడ్డు 3 కిలోమీటర్ల మేర పాడైపోయి గుంతలమయమైందన్నాడు. ఈ రోడ్డుపై విద్యార్థులు స్కూలుకు వెళ్లడం చాలా కష్టంగా మారిందన్నారు. రాత్రిపూట ప్రయాణం చేసే వారు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. చినబాపనపల్లి, పెద బాపనపల్లి గ్రామాల్లో టిడిపి హయాంలో రూ.2కోట్లతో సీసీ రోడ్లు నిర్మించారు. వైసిపీ అధికారంలోకి వచ్చాక ప్రధాన రహదారి పాడైపోతే పట్టించుకునే వారు లేరన్నారు. గత ప్రభుత్వంలో మా గ్రామానికి మంజూరైన ఇళ్లకు బిల్లులు ఇవ్వకపోవడంతో ఇళ్లు బేసేమ్మంట్ స్థాయిలోనే నిలిచిపోయాయన్నారు. సీఎస్ఆర్ నిధులను పంచాయతీ పరిధిలో ఖర్చు చేయాలి. పదో తరగతి పాసైన విద్యార్థులను ఓఎన్జీసీ ఆధ్వర్యంలో చదివించేలా చర్యలు తీసుకోవాలి.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చేదాకా కృషి చేస్తా

## నిరుద్యోగ సమస్యను పారద్రోలడమే లక్ష్యం: స్పష్టం చేసిన ఆడారి ఆనంద్ కుమార్

**విశాఖపట్నం, నవంబర్ 30 ప్రభాతవార్త** పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేంతవరకు చేస్తానని... నిరుద్యోగ సమస్యలు తన లక్ష్యమని విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయ కర్త ఎపిఎం ఎస్ఎంఇ డిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి లక్ష్యంగా ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలోజింక్ ఆంజనేయ స్వామి గుడి ఎదురుగా అండాలమ్మ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ ఫెర్ (జాబ్ మేళా)కు సంబంధించిన ఏర్పాట్లను గురువారం ఉదయం పరిశీలించి కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలని పరిశ్రమలు రావాలని ధ్యేయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాఫ్ట్‌వేర్ కంపెనీలను, ఇండస్ట్రీలను ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో తిరిగినపుడు ఎక్కువ మంది యువ ఉద్యోగాలు లేవని తనకు చెప్పడం జరిగిందని అన్నారు. మేము ఉన్నది పారిశ్రామిక ప్రాంతం అయినప్పటికీ మాకు ఉద్యోగాలు లేవని యువత చెప్పడంతో స్థానిక పరిశ్రమల యాజమాన్యాలను సంప్రదించగా ప్రస్తుతం ఉన్న వారినే తగ్గించడం జరుగుతుందని వారు సమాధానం చెప్పడం జరిగిందన్నారు. దీంతో ఆలోచించి జాబ్ మేళా పెట్టి యువతకు మంచి అవకాశాలు ఇవ్వాలని ప్రయత్నం ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే డిసెంబర్ 1,2 శుక్ర, శని వారాల్లో రెండు రోజుల పాటు ఎంవిపి జూనియర్ కళాశాల (అండాలమ్మ కాలేజీ, అల్వార్ పాలిటెక్నిక్, జింక్ హనుమాన్ టెంపుల్ దగ్గర ఈ జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే ఐదు ఆరు నెలల్లో మరో రెండు జాబ్ మేళాలను అటు గోపాలపట్నం ఇటు పారిశ్రామిక ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా 50 కంపెనీలు అనుకున్నప్పటికీ ప్రస్తుతం 85 కంపెనీలకు పైగా ఈ జాబ్ మేళాలో పాల్గొనేందుకు ఆసక్తి కనబరచడం జరిగిందని తెలిపారు. ఇంకా మరిన్ని కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొనేందుకు ఆసక్తి కనబరచగా ప్రస్తుతానికి స్థలం సరిపోకపోవడంతో ఆ కంపెనీలను ఆహ్వానించలేకపోయామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ జాబ్ మేళాలో ఉపాధి అవకాశం లభిస్తుందని అన్నారు. వివిధ రంగాలకు చెందిన లాజిస్టిక్స్ ఫార్మా, టెక్స్టైల్స్, మార్కెటింగ్, సాఫ్ట్‌వేర్ ఇలా వివిధ రంగాలకు చెందిన కంపెనీలు రావడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సలహాదారు (స్కిల్ ట్రైనింగ్, జాబ్ ఫెయిర్) మిలీనియం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే జాబ్ మేళాలు నిర్వహిస్తున్నప్పటికీ పశ్చిమ నియోజకవర్గం నిరుద్యోగ యువతీ యువలకులకు ఉపాధే లక్ష్యంగా ఆదారి ఆనంద్ కుమార్ తన సొంత నిధులతో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు కూడా ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆదారి ఆనంద్ కుమార్ తన సొంత నిధులతో ఈ జాబ్ మేళను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు కూడా ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆదారి కుమార్ ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు వారి అర్హత మేరకు తర్ఫీదు ఇచ్చి ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. జాబ్ మేళకు వచ్చే నిరుద్యోగులకు కుమార్ మధ్యాహ్న భోజన సదుపాయం మంచినీరు... ఇతర సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాను పశ్చిమ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని అన్నారు. అదే విధంగా ప్రజల సౌకర్యార్థం రూపొందించిన మీతో ఆనంద్ అనే యాప్‌ను అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# దక్షిణామూర్తికి విశేషాభిషేకాలు-అలంకరణ

**శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళుకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురుదక్షిణామూర్తికి షోడషాభిషేకాలు, పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు, పారాయణం చేస్తూ భక్తి తో మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో కర్నాలవీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసిపోయారు. ఇక్కడ అనాథలకు వితరణలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన



వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

**ఇక్కడి క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:** ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభరణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# ఎఏజి 'పొన్నవోలు' కోర్టు ధిక్కరణ

- న్యాయమూర్తులను కించపరిచేలా వ్యాఖ్యలు
- వెంటనే సస్పెండ్ చేసి, కేసు నమోదు చేయాలి
- సిఎస్ జవహర్‌రెడ్డికి టిడిపి బృందం ఫిర్యాదు



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డికి వినతి పత్రం అందజేసిన వర్ల రామయ్య, టిడిపి నేతలు

**అమరావతి, నవంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** 'స్కిల్ కేసులో ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వ్యవహరించిన తీరు, చంద్రబాబు నాయుడు బెయిల్ తీర్పుపై పొన్నవోలు వ్యాఖ్యలు న్యాయవ్యవస్థను కించపరిచేలా ఉన్నాయని టిడిపి బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసింది. గురువారం సంబంధిత వివరాలను పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మీడియాకు తెలిపారు. 'టార్గెట్ చంద్రబాబు' అన్న జగన్‌రెడ్డి లక్ష్యం కోసం తను చెప్పినట్టు వింటారని అడిషనల్ అడ్వకేట్ జనరల్ పదవిని అదనంగా సృష్టించుకున్నారని అన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి తప్పుడు సాక్ష్యాలు సృష్టించటమే ఏఏజీ ప్రధాన విధిగా తెలిపారు.. ఏఏజీ కదలికలు ఆ విధంగానే ఉన్నాయన్నారు. అడ్డకేట్ జనరల్ (ఏజీ)గా ఉన్నశ్రీరాం చట్ట పరిధిలో వ్యవహరిస్తూ, ప్రభుత్వవ్యతిరేక కార్యక్రమాలను సమర్ధించటం లేదని, అందుకే ఏఏజీ పదవి సృష్టించారని అన్నారు.. పొన్నవోలు తీరు చూస్తుంటే బానిసలకు సైతం విస్మయం చెందేలా ఉందన్నారు.. పొన్నవోలు ..నీ చాంబర్ దొర అంటూ జగన్‌రెడినడ కాళ్ల దగ్గర పడిపోయారన్నారు. పొన్నవోలు చంద్రబాబు నాయుడిని జనం దృష్టిలో ఒక ముద్దాయిగా ముద్రవేసేందుకు ఎంతో తాపత్రయ పడుతున్నారన్నారు.. జగన్‌రెడ్డికళ్లల్లో ఆనందం కోసమే ఏఏజీ చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.. స్కిల్ కేసులో పొన్నవోలు చేసిన నాట్యం న్యాయకోవిదులకే విస్మయం కల్గిస్తోందన్నారు. విచారణాధికారులు ఏర్పాటు చేసే పత్రికా సమావేశాల్లో ప్రభుత్వ అడ్వకేట్లు మాట్లాడటం ఏపీలోనే చూస్తున్నామని అన్నారు. గతంలో ఏజీలు, ఏఏజీలు పత్రికా సమావేశాల్లో పాల్గొన్న దాఖలాలు లేవన్నారు.. జగన్‌రెడ్డికళ్లల్లో ఆనందం కోసం సిఐడి నిర్వహిస్తున్న అన్ని పత్రికా సమావేశాల్లో పొన్నవోలు మాట్లాడుతున్నారని అన్నారు. స్కిల్ కేసులో ఎపి హైకోర్టు చాలా సునిశితంగా పరిశీలించి, చంద్రబాబుకు బెయిల్ మంజూరుచేస్తే ఆ తీర్పు ఇచ్చిన జడ్జిగారిని తప్పపడుతూ, ఏక వచనంతో పొన్నవోలు మాట్లాడారని అన్నారు. తీర్పుపై పొన్నవోలుకు అభ్యం తరం ఉంటే సుప్రీం కోర్టులో అప్పీలు చేసుకోవాలన్నారు.. అంతేగానీ, న్యాయమూర్తులను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు.. న్యాయవ్యవస్థను, న్యాయ మూర్తులను కించ పరిచేలా మాట్లాడుతూ, సీని యర్ రాజకీయ నాయకుడిని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ ఇష్టమొచ్చినట్టు వ్యాఖ్యలు చేయటం న్యాయ స్థానాలను ధిక్కరించటమే అవుతుందన్నారు.

# ఓటేసిన ప్రముఖులు




ఓటు హక్కు వినియోగించుకుని బయటకు వస్తున్న సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా గురువారం సిద్దిపేట జిల్లాలో శాసన సభ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం పూట పోలింగ్ మంద కొడిగా సాగింది. ఉదయం 7 గంటల నుంచి ఒంటిగంట వరకు సుమారు 45శాతం పైగా పోలింగ్ నమోదైంది. క్రమ క్రమంగా ఓటర్లు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. దీంతో పోలింగ్ శాతం పుంజుకుంది. మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ శాతం 65కు పైగా చేరుకుంది. సిద్దిపేటలో 64.52 దుబ్బాకలో 70.48, గజ్వేల్ 62.35, హుహుస్నాబాద్‌లో 63.65 శాతం నమోదైంది. యువకులు, మహిళలు, పురుషులు, వృద్దులు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో సాయంత్రం 5 గంటల వరకు సుమారు 79 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. దుబ్బాకలో 82.75 శాతం, హుస్నాబాద్‌లో 77.81 శాతం, గజ్వేల్‌లో 76.17 శాతం, సిద్దిపేటలో 73.03 శాతం పోలింగ్ జరిగింది. 5 గంటలలోపు పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన ఓటర్లు బారులు తీరడడంతో పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంది. కాగా టిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ తన సతీమణి శోభతో కలిసి సిద్దిపేట రూరల్ మండలం చింతమడ్కలోని తన స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించు కున్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు కుటుంబీకులు పట్టణంలోని భారత్‌నగర్ అంబిటస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో తన సతీమణి శ్రీనిత, కుమారుడితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి పట్టణంలోని భారత్‌నగర్ విద్యాభారతి పాఠశాలలో ఏర్పాటు చేసిన బూత్‌లో తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ దంపతులు

పట్టణంలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావుతో పాటు కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులు వివిధ గ్రామాల్లో పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు. దుబ్బాక నియోజకవర్గంలో దుబ్బాక మండలం బొప్పాపూర్‌లో బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు, పోతారంలో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి, తొగుట మండల పరిధిలోని తుక్కాపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించు కున్నారు. గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వర్గల్ మండల కేంద్రంలో ఓటు హక్కును వినియోగించు కున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణంలో తన దంపతులతో కలిసి గ్యాస్ సిలిండర్‌కు పూజ చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తుందని పూజ చేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా పార్టీల అభ్యర్థులు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి ఆదునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అధికారులు వినియోగించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ కొండపాక మండలం దుద్దెడ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే దుద్దెడ మోడల్ స్కూల్‌లో ఏర్పాట చేసిన పోలింగ్ కేంద్రంలో సీపీ శ్వేత తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అంతా సాఫీ

## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పోలీసు పహారా

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి గురువారం జరిగిన ఎన్నికలు చెదురు వదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిశాయి. మావోయిస్టు ప్రభావిత 13 నియోజకవర్గాలలో కూడా పోలింగ్ ప్రక్రియ సాఫీగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో ఆదివారం జరగనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పహారా పెంచారు. పోలింగ్ కేంద్రాల నుంచి ఇవిఎంలను ఓట్ల లెక్కింపు కేంద్రాలకు తరలించే ప్రక్రియ గురువారం అర్ధరాత్రి వరకు కొనసాగే వీలుందని అధికారులు చెబుతున్నారు.

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సాఫీగా సాగేందుకు మూడు నెలలుగా పోలీసులు చేసిన సమిష్టి కృషి మంచి ఫలితాలను ఇచ్చింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందు రెండు నెలల కిందటే రాష్ట్రంలో రాజకీయంగా హడావిడి మొదలవడం తెలిసిందే. ఈ ఎన్నికల కోసం అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి హోరాహోరీగా తలపడడంతో పోటీ రసవత్తంగా మారింది. ఈసారి ఎన్నికల్లో హింసకు కూడా అవకాశం వుందని నిఘా వర్గాలు హెచ్చరించడం, మావోయిస్టు ప్రభావిత 13 నియోజికవర్గాలలో నక్సల్స్ హింసకు పాల్పడే వీలుందనే సమాచారంతో పోలీసులు ఎన్నికల కోసం ముందుగానే బందోబస్తు స్కీంను పక్కాగా రచించి దానిని అంతే పక్కాగా ఆచరణలో అమలు చేశారు. ఎప్పటిలాగే ఈ ఎన్నికలను కూడా మావోయిస్టు పార్టీ బహిష్కరించడం, ఎన్నికలకు కొన్ని రోజుల ముందు ఉమ్మ డి ఆదిలాబాద్‌కు చెందిన అధికార



పార్టీ ఎంఎల్ఎలు దుర్గం చిన్నయ్య, దివాకర్ రావులను హెచ్చరిస్తూ మావోయిస్టులు లేఖలు విడుదల చేయడం సంచలనం రేపింది. దీంతో వీరిద్దరికి పోలీసులు భద్రత పెంచారు. వీరితో పాటు అధికార పార్టీ ఎంఎల్ఎలు, ఎంఎల్ఎ అభ్యర్థులకు కూడా భద్రత పెంచారు. ఇక ఎన్నికలకు రెండు రోజు ల ముందు ఖమ్మం జిల్లాలో ధాన్యం లారీని నక్సలైట్లు దగ్ధం చేయడం మరింత కలకలం రేపింది. ఈ ఘటన మరువక ముందే ఖమ్మం జిల్లా దుమ్ముగూడెం మండలానికి చెందిన 25 మంది వ్యాపారులు ఛత్తీస్‌ఘడ్‌లో వారంతరపు సంతలో వ్యాపారాల నిమిత్తం ఆటోలు, ద్విచక్ర వాహనాలలో వెళుతుండగా నక్సలైట్లు కిడ్నాప్ చేసి ఇందులో కొందరిపై దాడిచేయడంతో పాటు వారి వస్తువులను కాల్చవేశారు. నక్సలైట్లకు వ్యతిరేకంగా పనిచేసినా, పోలీసులకు ఇన్‌ఫార్మర్లుగా మారినా చంపేస్తామని బె దిరించి కొన్ని గంటల తరువాత వదిలివేశారు. ఈ ఘటనలో ఛత్తీస్‌ఘడ్ పోలీసులకు ఖమ్మం నుంచి సరుకులు తరలిస్తున్న ఇద్దరు వ్యాపారులు తృటిలో తప్పించుకునా న్నరు. వీరిని నక్సలైట్లు కొంతదూరం వెంటాడినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ ఘటన కూడా పోలీసు శాఖలో కలకలం రేపింది. ఈ వరుస ఘటనల నేపథ్యంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో భద్రత పెంచారు. ఇదే సమయంలో ఈ 13 సెగ్మెంట్లలో కేంద్ర బలగాలను మొహరించడంతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్‌కు సరిహద్దుగా వున్న ప్రాంతాలలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ఇతరులను రాకుండా కట్టడి చేశారు. దీంతో ఈ ప్రాంతాలలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఇక్కడ పో లింగ్ నాలుగు గంటలకే ముగియడంతో ఈవిఎంలను సాయుధ బందోబస్తు మధ్య కౌంటింగ్ కేంద్రాలకు తరలించసాగారు. మరోవైపు ఎన్నికల బందోబస్తు కోసం లక్ష మందికి పైగా పోలీసు బలగాలను ర ంగంలో దించిన పోలీసులు పోలింగ్ కేంద్రాలలో సిసి టివిలు అమర్చి ఎక్కడా ఎలాంటి గొడవలు తలెత్తకుండా జాగ్రత్తలు చేబట్టారు. సున్నిత, అతిసున్నిత ప్రాంతాల ను ముందుగానే గుర్తించి ఆయాచోట్ల సాయుధ పోలీసులను రంగంలో దించి ఎలాంటి ఉద్రిక్త ఘటనలు లేకుండా చూడడంలో పోలీసులు సఫలమయ్యారు.

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పోలింగ్ తీరును హైదరాబాద్‌లోని డిజిపి కార్యాలయం, బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి ఉన్నతాధికారులు నిరంతరం పరిశీలిం చారు. మొత్తం మీద ఎన్నికలు సాఫీగా జరిగేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల పోలీసు బలగాలను ప్రణాళికా బద్ధంగా తరలించడం మంచి ఫలితాలను ఇచ్చిందని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

పోలింగ్ ప్రక్రియ ముగియడంతో ఈవిఎంలను ఓట్ల లెక్కింపు కేంద్రాలకు తరలించే పనులు వేగంగా సాగుతున్నాయి. ఇది గురువారం అర్థరాత్రి వరకు సాగనుంది. ఆదివారం నాడు ఓట్ల లెక్కింపు జరగనుండడంతో అప్పటివరకు ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పారామిలటరీ పహారా వుండనుంది,

# రెండు చోట్ల ఓటు.. ఎక్కడ వేద్దాం

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం కొన్ని ఆసక్తికర సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగినప్పటికీ అటు అభ్యర్థులు, ఇటు ఓటర్లు వింత సమస్యను ఎదుర్కొన్నారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన ఓటర్లు లక్షలాది మంది విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాలకు సంబంధించి స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. అయితే, వీరికి తమ సొంత ఊరితో పాటు నగరంలో నివసించే ప్రాంతంలోనూ ఓటు హక్కు ఉంది. ఇదే పెద్ద సమస్యగా మారింది. ముఖ్యంగా నగర శివార్లలోని ని యోజక వర్గాల పరిధిలోని ఓట ర్లు ఓటు వేసేం దుకు తమ సొంతూళ్లకు బయలుదేరి వెళ్లడంతో ఇక్కడి అభ్యర్థులు అయోమయానికి గురయ్యారు. దీంతో ఆ ఓటర్ల ఓట్లను రాబట్టుకునేందుకు అటు సొంత నియోజకవర్గాల అభ్యర్థులతో పాటు ఇటు నగర శివార్ల నియోజకవర్గాల అభ్యర్థులు కూడా పడరాని పాట్లు పడ్డారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర శివార్లలోని ఎల్బీనగర్‌లో పెద్ద ఎత్తున మునుగోడు నియోజకవర్గానికి చెందిన ఓటర్లు స్థిర నివాసం ఏర్పరచుకొని నివసిస్తున్నారు. అందులో చాలా మందికి ఎల్బీనగర్‌లో కూడా ఓటు హక్కు ఉండటం గమనార్హం. అయితే, వాళ్లంతా ఓటు హక్కు వినియోగించు కునేందుకు మునుగోడుకు తరలి వెళ్లడంతో ఇక్కడ ఆ నియోజక వర్గంలో ఓటింగ్‌లో భారీగా తేడా వచ్చే అవకాశం ఉంది. ఇక రాజేంద్రనగర్‌లో భారీగా పాలమూరు ఓటర్లు, శేరిలింగంపల్లిలో భారీగా సంగారెడ్డి, వికారాబాద్ ఓటర్లు, ఉప్పల్‌లో భారీగా భువన గిరి, పాలకుర్తి, మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన ఓటర్లు, అల్వాల్‌లో భారీగా గజ్వేల్‌కు చెందిన ఓటర్లు ఉన్నారు. ఇలా రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్న వారు నగరంలోనే ఓటు వేయాలని ఆయా నియోజకవర్గాల అభ్యర్థులు వేడుకొన్నారు. మరోవైపు, సొంతూళ్లలో పోటీ చేస్తున్న అభ్యర్థులు వీరికి రవాణా ఖర్చులు ఇవ్వడమో లేక రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసి మరీ ఓటర్లను నియోజకవర్గానికి రప్పించుకున్నారు. కొందరు నగరంలో ఓటు హక్కు వినియోగించుకోగా, చాలావరకు తమ సొంతూళ్లకు వెళ్లి ఓటు వేసి వచ్చారు.










## శరవేగంగా 'గేమ్ చేంజర్' షూటింగ్




మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో, దర్శకుడు శంకర్ దర్శకత్వంలో తెరకెక్కు తున్న పొలిటికల్ యాక్షన్‌డ్రామా గేమ్ చేంజర్.. ఈ మూవీ షూటింగ్ మైసూర్‌లో జరుగుతున్న సంగతి తెలిసిందే.. ప్రస్తుతం ఈ సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. హీరో రామ్ చరణ్, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిమిత్తం ఓటు వేయటానికివచ్చారు.. తిరిగి డిసెంబర్ 1న షూటింగ్‌లో జాయిన్‌కానున్నారు.. ఈ కీలక షెడ్యూల్‌లోఎస్‌జె సూర్య, పృధ్వీ, నవీన్‌చంద్ర, అంజలి జయరామ్, సముద్రఖని పాల్గొన్నారు. డిసెంబర్ 3 వరకు ఈ షెడ్యూల్ జరగనుంది. మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీ తం అందిస్తున్నారు. కియారా అద్వానీ హీరో యిన్‌గా నటిస్తోంది.

# 'హాయ్ నాన్న' మరపురాని మూవీ: నాని


నాని ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ హాయ్‌నాన్న.. వైర ఎంటర్‌టైన్ మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొం దింది.. ఈచిత్రంలో శౌర్యన్ దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. బేబి కియారా ఖన్నా కీలకపాత్రలో నటించింది.. ఈచిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీఎత్తున నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ పాటలకు మంచి స్పందన వచ్చింది.. సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రం డిసెంబర్ 7న విడుదల కానుంది.. వైజాగ్‌లో ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. నాని మాట్లాడుతూ, స్టార్ నాని మాట్లాడుతూ, వైజాగ్‌తోతనకు ప్రత్యేక అనుబంధంఉందన్నారు. ఇక్కడి అమ్మాయిని పెళ్లి చేసుకున్నానని కాదని, నేనుచేసిన యాక్షన్ చిత్రాలు మిగిలిన ప్రాంతాలతోపోలిస్తే సీడెడ్‌లో బాగా ఆడాయన్నారు. ఈ డిసెంబర్ నెల కొత్త సంక్రాంతి అని నా ఫీలింగ్ అన్నారు. తెలియకుండానే ఇది సినిమా పండుగ నెల అయిపోయిందాన్నరు ఇకపై డిసెంబర్, జనవరి రెండు నెలలు సినిమాలకు సెలబ్రేట్ చేసుకోవాలన్నారు. హాయ్ నాన్న సినిమా మనస్సుల్లో నిలిచిపోతుందన్నారు. పూర్తినమ్మకంతో చెబుతు న్నానని అన్నారు విరాజ్, మహీ, యష్ణ, జస్టిస్ ఈ టీం అంద



రూ కూడ మీ మనసులో ప్రత్యేకమైన స్థానం సంపాదించు కుం టున్నారన్నారు. హాయ్ నాన్న హాయిగా ఉండబోయే సినిమా అన్నారు. మా నిర్మాతలు మోహన్, విజయేందర్‌రెడ్డి గారు అద్భు తంగా ఈచిత్రాన్ని నిర్మించారన్నారు.. నిర్మాత డాక్టర్ విజయేం దర్‌రెడ్డి మాట్లాడుతూ, శౌర్యన్ చెప్పిన ఈ కథను నాని గారు సింగిల్ సిట్టింగ్‌లో ఓకేచేశారన్నారు. శౌర్య చెప్పిన విధంగానే అద్భుతంగా తీశారన్నారు... మా ఫ్యామిలీతోకలిసి సినిమా చూశా నని,నానిగారుప్రేమతో ఆనందంతోకన్నీళ్లు తెప్పించేశారని అన్నారు. కార్యక్రమంలో మృణాల్ ఠాకూర్, ప్రియదర్శి, బేబి కియారా,, విరాజ్, రచయిత కాశీ, అనంత్ శ్రీరామ్ మాట్లాడారు.

## మరోసారి క్రేజీ జోడీ!?

మాస్ మహారాజా రవితేజ తాజాగా 'టైగర్‌నాగేశ్వరరావు'మూవీతో మంచి సక్సెస్ అందుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం యువ దర్శకుడు కారీనతక్ ఘట్టమనేనఇ దర్శకత్వంలో థ్రిల్లింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఈగిల్ చేస్తున్నారు. ఈమూవీని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా





జనవరి 13న విడుదల చేయనున్నారు. కాగా రవితేజ హరీశ్ శంకర్ దర్శకత్వంలో తనకొత్త చిత్రంగా చేయనున్నారని తెలిసిది. ఈ క్రేజీ ప్రాజెక్టును పీపుల్స్‌మీడియా ఫ్యాక్టరీ గ్రాండ్‌లెవల్లో నిర్మించనుందని, ఇందులో రవితేజకు జోడీగా ఇలియానా నటించనున్నారనే టాక్ విన్పిస్తోంది. ఇందులో యాక్షన్‌తోపాటు ఎంటర్‌టైనర్ కూడ ఉంటుందని అంటున్నారు. పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.

## ఏప్రిల్‌లో 'ది గోట్ లైఫ్' రిలీజ్

మలయాళ స్టార్ హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ నటించిన కొత్త సినిమా ' ది గోట్ లైఫ్' (ఆడు జీవితం). హాలీవుడ్ యాక్టర్ జిమ్మి జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిట్ ఆల్ బలూషి తదితరులు ఇతరకీలకపాత్రల్లో నటించారు. బెన్యామిన్





రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈసినిమాను అవార్డు విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొం దించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ్ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజి యస్ ప్రాజెక్టుగా భారీ బడ్జెట్‌తోనిర్మించింది.. ఈసినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ గురువారం తెలి పారు. వచ్చేఏడాది ఏప్రిల్ 10న ఈచిత్రాన్ని పాన్‌ఇండియా స్థాయిలో మలయా ళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ చేయనున్నట్టు వెల్లడించారు. 90వ దశకంలో జీవనోపాధి వెతుకునకంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథను ది గోట్ లైఫ్‌లో చూపించబోతున్నారు. పూర్తిస్థాయిలో ఎడారిలో రూపొందు తున్న తొలి భారతీయ సినిమా ది గోట్ లైఫ్ కావటం విశేషం... వాస్తవ సంఘ టనల ఆధారంగా తెరకెక్కు తున్న చిత్రమిది.. సినిమా గురించి దర్శకుడు బ్లెస్సీ మాట్లాడారు. యూనివర్సల్ అప్పీల్ ఉన్న సబ్జెక్టు అన్నారు. ఈ కథను వీలైనంత సహజంగా చూపించడాన్ని ఒక సవాల్‌గా తీసుకున్నామన్నారు. వాస్తవ ఘటనల ఆధారంగా చేసిన రచన అన్నారు. ఒక వ్యక్తి జీవితంలో జరిగిన అనూహ్య ఘటన లనుప్రేక్షకులకు వాస్తవిక అనుభూతిని కల్గించేలా తెరకెక్కించేప్రయత్నం చేశామ న్నారు.. సినిమాను పలు దేశాల్లోని లొకేషన్స్‌లో లార్జ్ స్కేల్‌లో రూపొందిం చామని తెలిపారు.. ఇలాంటి సినిమాను థియేటర్లలోనే చూడాలని, అపుడే ఆ అను భూతి కలుగుతుందన్నారు. ఏప్రిల్ 10న సినిమాను తీసుకొస్తున్నామని చెప్పారు.

## మరోసారి షేక్ చేసేలా సాంగ్



పాన్‌ఇండియా ఐకాన్ స్టార్ హీరో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న భారీ పాన్‌ఇండియా సీక్వెల్ మూవీ 'పుష్ప2'.. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. ప్లానింగ్ ప్రకారం రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈచిత్రంలో చాలానే సర్‌ప్రైజ్ లు ప్లాన్ చేశారు మేకర్స్.. ఫస్ట్‌పార్ట్‌లో దేవిశ్రీ ప్రసాద్ ఇచ్చిన పాటలు కానీ వాటికి బన్నీ వేసిన హుక్ స్టెప్పులను ఏ స్థాయిలో రీచ్ సొంతం చేసుకున్నామో తెలిసిందే.. మరి ఈసాంగ్స్‌లో శ్రీవల్లి కూడ ఒకటి అయితే ఈ సాంగ్‌కు వర్క్ చేసిన ప్రముఖ కొరియోగ్రాపర్ జానీ మాస్టార్ మళ్లీ పార్ట్ 2లో కూడ ఓ సాంగ్



చేసినట్టుగా ఇపుడు కన్ఫర్మ్ అయ్యింది. ఆయన రీసెంట్‌గా సుకుమార్‌ను కలవటంపై పోస్ట్ పెట్టిన జానీ మాస్టర్ లాస్ట్‌లో తమ సాంగ్ కోసం కూడ వెయిట్ చేయండి.. అంటూ కన్ఫర్మ్‌చేశారు. దీంతో పుష్ప2లో క్రేజీ సాంగ్ ఉందని తెలుస్తోంది.

## 'రౌడీ హీరో'తో కలిసి స్టెప్పులు

విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలోనటిస్తున్న తాజా చిత్రం ఫ్యామిలీ స్టార్.. ఇందులో నేషనల్‌క్రష్ రష్మికమందన్న అతిథి పాత్రలోకన్పించనున్నారు.. పరశురామ్ పట్ల దర్శకత్వం వహిస్తున్నారు. కాగా ఈచిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల ఢిల్లీలోని నోయిడాలో చిత్రీకరించన డ్యాన్స్ సీక్వెన్స్‌లోవిజయ్ దేవరకొండ, మృణాల్‌ఠాకూర్‌లతో రష్మిక





చేరినట్టు తెలిసింది. ఆమె పాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.. కాగా విడుదల కానున్న తన చిత్రం యానిమల్‌కు ప్రేక్షకుల స్పందన కోసంరష్మిక ఆసక్తిగా ఎదురు చూస్తోంది..




## 'జగజ్జీవన్‌రామ్' బయోపిక్

మాజీ ప్రధాని దివంగత బాబూ జగజ్జీవన్‌రామ్ బయోపిక్ రెండో షెడ్యూల్ గురువారం తెనాలిలోని రత్న ఫార్చ్యూన్ కల్యాణ్ మండపంలోస్టార్ట్ అయ్యింది. డాక్టర్ యశోధర పువ్వాడ క్లాప్ ఇవ్వగా వైకాపా నేత గడ్డేటి సురేంద్ర కెమెరా స్విచ్చాన్ చేశారు. లాల్ బహదూర్ శాస్త్రితోపాటు జగజ్జీవన్‌రామ్ పాత్ర ధారులు మాట్లాడుతున్న సన్నివేశాన్ని తొలిషాట్‌గా చిత్రీకరించారు.. జగజ్జీవన్ రామ్‌గా మిలటరీ ప్రసాద్, లాల్ బహ దూర్‌శాస్త్రి పాత్రలో ఉత్తర ప్రదేశ్‌కుచెందిన నటుడు అమీర్‌చౌదరి నటిస్తున్నారు. ఇంకా గాంధీజీ పాత్రలో కెఅం డిశెట్టి, ఆయన అను



చరుల పాత్రలు మనుగా పూజా కటారి, ఆబాగా సుశీల జొన్నల గడ్డ, దళిత నాయకుడిగా చదలవాడ హరిబాటు నటిస్తున్నట్టు దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు.. రెండో షెడ్యూల్‌లో కీలకపాత్రలతో ముఖ్యసన్నివేశల చిత్రీకరణను హైదరాబాద్‌లో జరుపుతున్నట్టు తెలిపారు. జగజ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సంగ్రా మంలో గాంధీజీ తో రెండు పర్యాయాలు చెరసాలకు వెళ్లిన సన్నివేశాల చిత్రీకరణను తెనాలిలోనే ఇండోర్ చిత్రీకరిస్తున్నట్టు వెల్లడించారు. నిర్మాత ఆలూరి సుందర రామయ్య, ప్రొడక్షన్ కంట్రోలర్ అయినంపూడి రాజేష్, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.


## ఓటిటిలో 'గదర్ 2' తెలుగు వెర్షన్

బాలీవుడ్ సినిమా నుంచి వచ్చిన పలు భారీ హిట్ చిత్రాల్లో సన్నీడియోల్ హీరోగా అమీషా పటేల్ హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం గదర్ 2.. అనీల్ శర్మ దర్శకత్వం వహించారు. ఆల్ టైం రికార్డు గ్రాసర్స్‌లో ఒకటిగా నిలిచింది. ఇపుడు తెలుగు వెర్షన్



మరోస్ట్రీమింగ్‌యాప్‌లో వస్తున్నట్టు తెలిసింది.. దీన్ని ప్రముఖ ఆన్‌లైన్ బుకింగ్స్ యాప్ బుక్‌మై షోలో డిసెంబర్ 1నుంచి రాబోతోందని తెలిపారు.

## ఓవర్సీస్‌లో బుకింగ్స్ అపుడే..



బాలీవుడ్ బాద్షా షారూక్‌ఖాన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం డంకీ.. అలరెడీ ఈ ఏడాదిలో షారూక్ రెండు భారీహిట్స్ కొట్టి ఫుల్‌ఫామ్‌లో ఉన్నారు. దీంతో ఇపుడు షారూక్ నుంచి మూడో సినిమా వస్తుండటంతో అందరూ హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు.. కాగా షారూక్ సినిమాలకు ఓవర్సీ స్ లో వసూళ్లు ఏస్థాయిలో ఉంటాయో పఠాన్, జవాన్ చిత్రాలు నిరూ పించిన సంగతి తెలిసిందే. ఇపుడు డంకీ ఓవర్సీస్ బుకింగ్స్‌ను ఈ సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేసినరోజు నుంచే ఈసినిమా ఓవర్సీస్ బుకింగ్స్ కూడ స్టార్ట్ చేయను న్నట్టుగా తెలుస్తోంది.. దర్శకుడు రాజ్‌కుమార్ హిరానీ కాబట్టి ఈ నంబర్స్ మరింత ఎక్కువ ఉన్నా ఆశ్చర్యం లేదని అంటున్నారు. ఈచిత్రం డిసెంబర్ 21న థియే టర్లలో విడుదల కానుంది.

# టి20 ప్రపంచకప్‌కు 20 టీమ్‌లు రెడీ

ఆట




**న్యూఢిల్లీ:** వెస్టిండీస్, అమెరికా వేదికలుగా జరిగే వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్ ఫార్మాట్ ఎలా ఉంటుందన్నది తేలిపోయింది. మొత్తంగా 20 జట్లు ఈటోర్నీలో పాల్గొంటున్నాయి. టోర్నీకి సంబంధించిన వివరాలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. వనేనడ ప్రపంచకప్ 2023 రౌండ్ రాబిన్ పద్ధతిలో జరిగిన సంగతి తెలిసిందే. మొత్తం టోర్నీలో 10 జట్లు పాల్గొనగా ఒక్క జట్టు మిగతా టీమ్‌లతో ఒకో మ్యాచ్ ఆడింది. అయితే టి20 ప్రపంచకప్ 2024 మాత్రం అందుకు భిన్నంగా ఉంటుంది. మొత్తం 20 జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. ఒక్కో గ్రూపులో ఐదు జట్లు ఉంటాయి. గ్రూప్‌లోని జట్టు అదే గ్రూప్‌లోని మిగతా నాలుగు టీమ్‌లతో తలపడాల్సి ఉంటుంది. మొత్తంగా లీగ్‌దశలో ఒక్కోగ్రూప్‌లో టాప-2లో నిలిచిన రెండు జట్లు సూపర్-8కి అర్హత సాధిసానతయి. సూపర్-8లోనూ జట్లను మరో రెండుగ్రూపులుగా విభజిస్తారు. అందులో నాలుగేసి జట్లతో రెండుగ్రూపులను ఏర్పాటుచేస్తారు. అయితే ఈ గ్రూపులను ఎలా విభజిస్తారన్నది తెలియాలి. సూపర్ 8 పోరులో రెండుగ్రూపుల్లోను తొలి రెండు స్థానాల్లో ఉన్న జట్లు సెమీఫైనల్‌కు క్వాలిఫై అవుతాయి. అందులో గెలిచిన జట్లు ఫైనల్‌కు చేరతాయి. మొత్తంగా చూసేనత ఎక్కువ మ్యాచ్‌లు జరుగుతాయి. టోర్నీకి అర్హత సాధించిన జట్లను ఐసిసి విడుదలచేసింది. వెస్టిండీస్, యుఎస్ఎ జట్లు ఆతిథ్య హోదాలో నేరుగా అర్హత సాధించాయి. 2022 టి20 ప్రపంచకప్‌లో టాప్ 8లో నిలిచిన జట్లుసైతం క్వాలిఫై అయ్యాయి. అందులో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, భారత్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్; పాకిస్థాన్, సౌతాఫ్రికా, శ్రీలంకలున్నాయి. టి20 ర్యాకింగ్స్ ఆధారంగా ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు ఈటోర్నీకి అర్హత సాధించాయి. కెనడా( అమెరికా క్వాలిఫయర్), నేపాల్, ఒమన్; (ఆసియా క్వాలిఫయర్), పపువాన్యూగునియా(ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్') ఐర్లాండ్; స్కాట్లాండ్(యూరోప్ క్వాలిఫయర్) నమీబియా, ఉగాండా(ఆఫ్రికా క్వాలిఫయర్) జట్లు కూడా టి20 ప్రపంచకప్ 2024లో భాగం కానున్నాయి.



## భారత్ సిరీస్‌లో బజ్‌బాల్‌ను కొనసాగిస్తాం

### ఇంగ్లండ్ క్రికెటర్ ఓలీ పోప్

**లండన్:** ఇంగ్లండ్ జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కోసం వచ్చే ఏడాదిజనవరిలో భారత్‌కు వస్తోంది. జనవరి 25నుంచి రెండుజట్లమధ్య హైదరాబాద్‌లో తొలిటెస్టు ప్రారంభం అవుతుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-2025లో భాగంగా ఈ సిరీస్ జరగనుంది. అయితే ఈహైప్రొఫైల్ సిరీస్ ఆరంభానికి ముందు ఇంగ్లండ్ టెస్టు బ్యాటర్ ఓలీ పోప్ కీలక వానయఖ్యలుచేసాడు. భారత్ టెస్టు సిరీస్‌లో కూడా బజ్‌బాల్‌ను కొనసాగిస్తామని ఓలీపోప్ ధీమా ప్రకటించాడు. కొంతకాలంగా టెస్టుల్లో ఇంగ్లండ్ బజ్‌బాల్ విధానం అనుసరిస్తోంది. అంటే దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటివరకూ ఏటెస్టుల్లో ఏవిధంగా ఆడామో అదే కొనసాగిస్తామని, ప్రతిమ్యాచ్‌లోను సెంచరీలు చేయాలని మాపై అంచనాలు ఉంటాయని, సెంచరీలు చేయకుంటే విఫలం అయినట్లు భావిస్తారన్నాడు.కొన్ని పిచ్‌ల్లో 200 కొట్టినా మంచి స్కోరు కావచునచయ. భారత స్పిన్నర్లనుంచి మారైట్‌హ్యాండ్ బాటర్లకు గట్టి సవాలు ఎదురవుతుంది. అశ్విన్‌ప్రపంచంలోనే అత్యుత్తమ స్పిన్నర్ ఆతడితోపాటు రవీంద్రజడేజా, అక్షర్ వంటి అద్భుతమైన స్పిన్నర్లు ఉన్నారు. మేం పరుగులు సాధించాలంటే బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టడం ఒక్కటే మార్గం అని భారత్‌పరిస్థితుల్లో మ్యాచ్‌లను గెలవడం అంత సులభం కాదని, కానీ గెలిచేందుకు అన్ని విధాల ప్రయత్నిస్తామని అన్నాడు.



### దక్షిణాఫ్రికా సిరీస్‌కు టీమ్ సెలక్షన్స్

## కెప్టెన్‌లుగా రోహిత్, రాహుల్ ఖాయం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో టి20 సిరీస్ ముగిసిన తర్వాత టీమిండియా, దక్షిణాఫ్రికా పర్యటనకువెళుతోంది. వచ్చేనెల 10వ తేదీ జరిగే తొలతి టి20తో టీమిండియా షెడ్యూలు మొదలు కానుంది. అయితే సఫారీలతో టి20 సిరీస్‌కోసం రోహిత్‌శర్మను కెప్టెన్‌గా వన్డేసిరీస్‌కు కెఎల్‌రాహుల్‌ను కెప్టెన్‌గా నియమించినట్లు తెలిసింది. మొత్తం 45 మందితో జంబో టీమ్‌ను సఫారీ పర్యటనకు పంపిస్తున్నారు. ఇక టీమిండియా టి20 కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, ఏడాదితర్వాత మళ్లీ కెప్టెన్సీ తీసుకున్నాడు. ఇక సఫారీలతో సిరీస్‌కు కెప్టెన్‌గా కెఎల్‌రాహుల్‌నుప్రకటించారు. ఇక దక్షిణాఫ్రికా పర్యటనలో టీమిండియా మూడు టి20లు ఆడనుండగా ఆసిరీస్‌కు రోహిత్ కెప్టెన్‌గా ఉంటాడు. ఈసిరీస్‌ముగిసాకా టీమిండియా మూడు వన్‌డేలు,రెండు టెస్టులు ఆడుతుంది. వన్డేలకు కెఎల్‌రాహుల్‌ను ఎంపికచేసానతరని తెలుస్తోంది. 2024 టి20 ప్రపంచకప్‌లో టీమిండియాను రోహిత్‌శర్మ ముందుండి నడిపించడం ఖాయం అని తెలుస్తోంది. 2022 టి20 ప్రపంచకప్ తర్వాత రోహిత్‌శర్మ టి20 ఆడటంలేదు. మరోవైపు కెఎల్‌రాహుల్‌ఋ వన్డేలకు కెప్టెన్‌చేస్తారన్న అంచనాలక్రమంలో రోహిత్ వన్డేలనుంచి తప్పుకోవచ్చున్న విశ్లేషణలు కూడా ఉన్నాయి., ఇక వైట్‌బాల్‌క్రికెట్‌నుంచి కొంతకాలం బ్రేక్ తీసుకుంటానంటూ కోహ్లీ ఇప్పటికే బిసిసిఐకి సమాచారం ఇచ్చాడు. దీనితో టెస్టులకోసం మాత్రమే కోహ్లీపేరు పరిగణిసానతరు. దక్షిణాఫ్రికా పర్యటనకోసం బిసిసిఐ 45మంది ఆటగాళ్లను పంపిస్తుందని సమాచారం. ఈమేరకు వీసాకోసం కూడా దరఖాస్తుచేసారు. దక్షిణాఫ్రికాతో టి20 డిసెంబరు పదిన జరుగుతుంది. రెండో టి20 అదేనెల 12, మూడో టి20 14వ తేదీల్లో జరుగుతాయి. వన్డేలపరంగా మొదటి వన్డే డిసెంబరు 17 కాగా రెండో వన్డే డిసెంబరు 19, మూడో వన్డే డిసెంబరు 21న జరుగుతుందని అంచనా. ఇక టెస్టులపరంగా డిసెంబరు 26నుంచి 30వ తేదీవరకూ మొదటి టెస్టు, జనవరి మూడునుంచి ఏడు తేదీల్లో రెండో టెస్టు జరుగుతుంది.

## బాబర్‌పై నెటిజన్ల మీమ్స్ వెల్లువ





**న్యూఢిల్లీ:** ఉగాండా క్రికెట్‌జట్టు ప్రపంచకప్‌కు అర్హత సాధించిననరకమంలో పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ అజం ట్రెండింగ్‌లోకి వచ్చాడు. ఇకపై తనను జిబాంబర్ అని కాకుండా బగాండా అజం అని పిలవాలని కోరతాడేమోనని నెటిజన్లు జోకులు పేలుస్తున్నారు.య మాజీ వరల్డ్‌నంబర్‌వన్ బ్యాటర్‌పై పెద్ద ఎత్తున మీమ్స్‌కూడా షేర్‌చేస్తున్నారు. జూన్ 4నుంచి టి20 ప్రపంచకప్ టోర్నీ మొదలవుతోంది. అమెరికా, వెస్టిండీస్‌ల వేదికగాజరిగే ఈ ఐసిసి ఈవెంట్‌కు ఆఫ్రికా దేశం ఉగాండా తొలిసారి క్వాలిఫై అయింది. ఆఫ్రికా రీజినల్ క్వాలిఫయర్స్‌లో భాగంగా గురువారం రువాండాను తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తుచేసి అర్హత సాధించింది. ఉగాండా గెలుపును పాక్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజంతో ముడిపెట్టి నెటిజన్లు కామెంట్లు పెట్టారు. వరలఖ్డ్ క్లాస్ బ్యాటర్‌గా పేరున్న బాబర్ పసికూనలు నేపాల్; జిబాంబ్వేలపై మాత్రమే ప్రతాపం చూపిస్తాడన్న ఛలోక్తులున్నాయి. ఆసియాకప్‌లో నేపాల్‌పై 151పరుగులు,జిబాబ్వేతో మ్యాచ్‌లోను ఇన్నింగ్స్ సాధించాడు. బాబర్ విఫలం అయినపుడల్లా జింబాంబర్ అంటూ నెటిజన్లు కామెంట్లు చేయడం పరిపాటిగా మారింది. నేను మరో వేటకు సిద్ధం కావాల్సిందే. ఇకపై నేను జింబాబర్‌కాదు. బగాండా ఆజం అయిపోతా అంటున్నట్లుగా మీమ్స్ సృష్టిస్తున్నారు. బాబర్ షికారుకు మరోపసికూన బలికావడం లాంఛనమే అని సరదా ట్రోల్స్ హోరెత్తిస్తున్నారు. మెగా టోర్నీకి ఇప్పటికే 12 జట్లు నేరుగా అర్హత సాధించాయి.

## చేతికర్రలతో నడుస్తున్న బెన్‌స్టోక్స్

**లండన్:** ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ వన్డేలకు ప్రకటించిన రిటైర్‌మెంట్‌ను కూడా పక్కనబెట్టి ఇటీవల వరల్డ్‌కప్‌లో ఆడిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో పలు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న స్టోక్స్ ఆ తర్వాత బరిలో దిగి కొద్దిమేర రాణించినప్పటికీ ఇంగ్లండ్ జట్టుకు ఘోరపరాజయాలు మాత్రం తప్పలేదు. వరల్డ్‌కప్‌లో స్టోక్స్ బ్యాటింగ్ అయితే చేసినా బౌలింగ్‌కు మాత్రం దూరంగా ఉన్నాడు. దీనితో తన ఆల్‌రౌండర్ ట్యాగ్‌కు న్యాయం చేయలేకపోయాడు. అందుకు కారణం సుదీర్ఘకాలంగా వేధిస్తున్న మోకాలి గాయమే. ప్రపంచకప్ ముగియడంతో స్వదేశానికి వెళ్లిపోయిన



స్టోక్స్ మోకాలికిశస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆసుపత్రి ఎదుట చేతి కర్రల సాయంతో నిలుచున్న ఫోటోను స్టోక్స్ సోషల్‌మీడియాలో పంచుకున్నాడు. ఆసుపత్రిలో చేరాను. డిశ్చార్జి అయ్యాను. శస్త్రచికిత్స జరిగింది. ఇక కోలుకోవడమే తరువాయి అంటూ ట్వీట్‌చేసాడు. స్టోక్స్ టెస్టుల్లో ఇంగ్లండ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. వచ్చే ఏడాది జనవరిలో టెస్టుసిరీస్‌కోసం ఇంగ్లండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఈ పరనయటనకల్లా స్టోక్స్ కోలుకుని బరిలో దిగే అవకాశాలున్నాయి.

## ఉచితాలపై ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి అసంతృప్తి!

**ముంబై, నవంబరు 30:** ఇన్ఫోసిస్ నారాయణమూర్తి ఇటీవల అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటున్నారు. అయితే ఈ క్రమంలో కొన్ని కామెంట్స్ వ్యతిరేకతను అందుకుంటున్నాయి. తాజాగా బెంగళూరు టెక్ సమ్మిట్‌లో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి ఉచితాలపై అసంతృప్తిని వ్యక్తం



చేశారు. ప్రభుత్వాల నుంచి సబ్సిడీ రేట్లలో సేవలను పొందిన తర్వాత సమాజానికి తిరిగి ఇవ్వాలని ప్రజలను కోరారు. భారత్ సంపన్నమైన దేశంగా మారాలంటే పెట్టుబడిదారి విధానం మాత్రమే పరిష్కారమని ఆయన అభిప్రాయపడ్డారు. తాను ఉచితాలకు వ్యతిరేకిని కాదని పరిస్థితులను తాను కూడా అర్థం చేసుకోగలనని అన్నారు. తాను సైతం పేద కటుంబం నేపథ్యం నుంచి వచ్చానని, అయితే ఆ ఉచిత రాయితీలను పొందిన వారి నుంచి సమాజానికి కొంత బాధ్యతను తిరిగి ఆదేశించాలని అన్నారు. పథకాలను పొందే వ్యక్తులు వారి పిల్లలు, మనవళ్లు, భవిష్యత్తు తరాల మేలు కొరకు వారిని పాఠశాలకు పంపే విషయంలో మెరుగ్గా ఉండేలా పెద్ద బాధ్యత స్వీకరించాలని అన్నారు. దేశంలో సమర్థవంతమైన, అవినీతి రహిత, ప్రభావవంతమైన ప్రజా వస్తువులను సృష్టించడానికి, అభివృద్ధి చెందిన దేశాల్లో చూస్తున్న దానికంటే ఎక్కువ పన్నులు ఉండాలన్నారు. మనలాంటి సమస్యలు ఉన్నప్పటికీ, చైనా, భారత్ కంటే 5-6 రెట్లు జిడిపికి చేరుకుందని మూర్తి తెలిపారు. అందువల్ల రాజకీయ నాయకులు చైనాను చాలా జాగ్రత్తగా అధ్యయనం చేసి, చైనా నుంచి మనం నేర్చుకోగల మంచి విషయాలు ఏమిటో చూడాలని అన్నారు. దీని వల్ల ఇండియా చైనాలాగా వేగంగా వృద్ధి బాట పడుతుందన్నారు.

## ఆరేళ్ల గరిష్టానికి విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు!

### ఒక్క నవంబరులోనే రూ.14,556 కోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 30:** దేశీయ మార్కెట్లలోకి నవంబరు నెలలో విదేశీ పెట్టుబడులు భారీగా వచ్చాయి. ప్రత్యేకించి విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్ట్‌మెంట్ పరంగా చూస్తే ఆరేళ్ల గరిష్ట స్థాయిలో పెట్టుబడులు వచ్చాయి. దేశీయంగా బాండ్ల మార్కెట్ ఆశాజనకంగా ఉంది. జెపిమోర్గాన్ ఎమర్జింగ్ మార్కెట్ గ్లోబల్ బాండ్ సూచి కూడా ఆశాజనకమైన సంకేతాలివ్వడంతో విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు 14,556 కోట్ల రూపాయలు ఈ నెలలోనే పెట్టుబడులు కుమ్మరించారు. ఎన్ఎస్‌డిఎల్ గణాంకాలప్రకారంచూస్తే గతఆరేళ్లలో ఇంతటి గ రిష్టస్థాయి విదేశీ పెట్టుబడులు డెట్ మార్కెట్లకు రాలేదని తెలుస్తోంది. ఎకునకవ రాబడులున్న కూపన్‌రేట్లు డెట్ మార్కెట్లలో ఇన్వెస్టర్లను ఊరిస్తున్నాయి. అందువల్లనే ఎఫ్‌పిఐ పెట్టుబడులు గణనీయంగా ఉన్నాయని రాక్‌ఫోర్ట్ ఫిన్‌క్యాప్ వ్యవస్థాపకుడు వెంకటకృష్ణన్ శ్రీనివాసన్ తెలిపారు. అమెరికా పదేళ్ల ట్రెజరీ రాబడులు గణనీయంగా తగ్గాయి. 4.30శాతానికి పడిపోయాయి. భారత ప్రభుత్వం జారీచేసిన పదేళ్ల ట్రెజరీ రాబడులను పరిశీలిస్తే తక్కువే. భారత్ బాండ్లు కూపన్‌రేటు 7.25శాతంగా ఉన్నట్లు శ్రీనివాసన్ తెలిపారు. ఇదే తీరు కొనసాగితే విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్ట్‌మెంట్లు మరింతగా పెరుగుతాయని ఆయన అంచనా వేసారు.



ఇప్పటివరకూ ఈ ఏడాది విదేశీ ఇన్వెస్టర్లు 50,057 కోట్ల రూపాయలు భారతీయ డెట్‌మార్కెట్లకు పెట్టుబడులు పెట్టినట్లు తేలింది. గత ఆరేళ్లలో డెట్‌మార్కెట్లలోకి పెట్టుబడులు ఆశాజనకంగా మెరుగుపడినట్లు తేలింది. సావరిన్, కార్పొరేట్ బాండ్లు ఈ దశలో ఉత్సాహాన్నిస్తున్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు వీటికే మొగ్గుచూపిస్తున్నారు. దేశీయ ఇన్వెస్టర్ల కంటే విదేశీ ఇన్వెస్టర్లే ఎక్కువ ఇపుడు డెట్ మార్కెట్లపై దృష్టిపెట్టారు. ఇక ఇన్వెస్టర్లు ఈ తీరులో చూస్తే పదేళ్ల బాండ్లవైపు చూస్తున్నారు. సెక్యూరిటీ మార్కెట్లపైనే ఎక్కువ దృష్టికేంద్రీకరించినట్లు ఇన్వెస్టర్లు చెపుతున్నారు. జెపి మోర్గాన్ జిబిఐ ఇఎం సూచీలో భారత్ చేరడంతో మొత్తం 25 నుంచి 50 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉందని డెట్ మార్కెట్ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ముఖ్యంగా చెప్పాలంటే ఇన్వెస్టర్లు ఎక్కువ రిటర్నులు వచ్చే కార్పొరేట్ బాండ్లపైనే ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. అందువల్లనే ఇపుడు డెట్ మార్కెట్లలో డిమాండ్ కూడా పెరిగిందని పరిశీలకులు చెపుతున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, నవంబరు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఉదయం స్వల్ప లాభాల మధ్య ప్రారంభమై చివరికి లాభాల్లో ముగిసాయి. బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 87 పాయింట్లు లాభపడి 66,988 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 37 పాయింట్లు పుంజుకొని 20,133 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 85 పాయింట్ల నష్టాన్ని చవిచూసినప్పటికీ, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 290 పాయింట్ల మేర పుంజుకుంది. ఈ క్రమంలో ఫార్మా, రియాల్టీ రంగాలకు చెందిన షేర్లు లాభాలతో మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. ఎన్ఎస్ఇలో అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అపోలో హాస్పిటల్స్, భారతీ ఎయిర్ టెల్, సన్‌ఫార్మా, బిపిసిఎల్, ఐషర్ మోటార్స్, ఎస్‌బిఐ లైఫ్, హీరో మోటార్స్, టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, బ్రిటానియా, విప్రో, ఒఎన్‌జిసి, దివీస్ ల్యాబ్స్, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, ఎల్‌టి, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, సిప్లా జెఎస్‌డబ్ల్యు స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టాటా కన్జూమర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ కంపెనీలతో పాటు మరిన్ని కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో అదానీ ఎంటర్ ప్రైజెస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, అదానీ పోర్ట్స్, ఎల్‌టిఐఎం, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్ టిసిఎస్, ఏసియన్‌పెయింట్స్, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, హిండాల్కో, టక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐటిసి, యుపిఎల్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.

**ముంబై, నవంబరు 30:** ఫ్రెంచ్ ఫ్యాషన్ బ్రాండ్ ఎస్ఎంసిపి భారతమార్కెట్లోకి ప్రవేశించాలని నిర్ణయించింది. ఇందుకోసం అంబానీకి చెందిన రిటైల్ వెంచర్-రిలయన్స్ బ్రాండ్స్ లిమిటెడ్‌తో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. ఈ కంపెనీ సాండ్రో, మెజే, ఫోర్సెక్ బ్రాండ్ల కింద తన ఫ్యాషన్ ఉత్పత్తులను విక్రయిస్తోంది.

## అంబానీతో చేతులు కలిపిన ఫ్రెంచ్ ఫ్యాషన్ బ్రాండ్

అంబానీతో ఒప్పందం తర్వత ఈ బ్రాండ్ దుస్తులు రిలయన్స్ రిటైల్ ద్వారా దేశవ్యాప్తంగా ఫ్యాషన్ ప్రియులకు విక్రయించవచ్చని తెలుస్తోంది. సాండ్రో అండ్ మజే 2024లో దేశంలో తమ మొదటి స్టోర్‌ని ప్రారంభిస్తుందని అంచనా. అంబానీతో ఫ్రెంచ్ కంపెనీ కొత్త భాగస్వామ్యం ఎస్ఎంసిపి కంపెనీని ప్రపంచవ్యాప్తంగా 47 దేశాల్లో విస్తరించడంలో భాగంగా జరిగింది. ప్రీమియం నుంచి లగ్జరీ లైఫ్‌స్టైల్ బ్రాండ్‌ల వరకు దేశంలోని అగ్రగామి కంపెనీ అయిన రిలయన్స్ బ్రాండ్స్, బొట్టెగా వెనెటా, టిఫనీ అండ్ కో, వాలెంటినో, వెర్సేస్, జెగ్నా వంటి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బ్రాండ్‌లతో భాగస్వామ్య కలిగి ఉంది. ఇటీవల రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, చైర్‌పర్సన్ నీతా అంబానీ రిలయన్స్ రిటైల్ మొదటి స్వదేశ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు.



## చైనా ఫుడ్ వ్యాపారంలోకి జాక్ మా..!

**చైనా, నవంబరు 30:** తాజాగా ఆలీబాబా ఫౌండర్ జాక్ మా ఆహార వ్యాపారంలోకి అడుగుపెడుతున్నారు. మా కిచెన్ ఫుడ్ పేరుతో దీనిని ప్రజల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుస్తోం ది. సమాచారం ప్రకారం కంపెనీ గతబుధవారం తూర్పు చైనాలోని జాక్ మా స్వస్థలమైన హాంగ్‌జౌలో స్టార్టప్ కంపెనీని రిజిస్టర్ చేశారు. ఇది ఇ-కామర్స్, టెక్ దిగ్గజం అలీబాబాకి కూడా స్థావంగా పనిచేస్తుంది. మా కొత్త వెంచర్ ముందుగా ప్యాక్ చేయబడిన ఆహారం, దిగుమతులు, ఎగుమతులు, వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడంపై దృష్టిపెడుతుందని నేషనల్ ఎంటర్‌ప్రైజ్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ పబ్లిసిటీ సిస్టమ్ సమాచారం ప్రకారం వెల్లడైంది. కంపెనీని 10 మిలియన్ యువాన్ల పెట్టుబడితో ప్రారంభించినట్లు తెలిసింది. జాప్ మా 100 శాతం యాజమాన్యాన్ని కలిగి ఉంది. సెటప్ చైనాలో రేడీమేడ్ మీల్స్ వ్యాపా రంలో విస్తృతంగా వ్యాపారాన్ని విస్తరించాలని చూస్తున్నట్లు ఊహా గానాలు నడుస్తు న్నాయి. చైనా ప్రధా న నగరాల్లో రెడీటూఈట్ భోజన కిట్లు, ఇతర రకాల ప్రీ - ప్యాకేజ్డ్ ఫుడ్‌లకు కూడా డిమాండ్ పెరిగింది. సాధారణ అసెంబ్లీ లేదా వంట అవసరమయ్యే ఫుడ్ బాక్స్‌ల విక్రయాలు 2018లో 10.6 బిలియన్ యువాన్ నుంచి 29.1 బిలియన్ యువాన్‌కి దాదాపు మూడు రెట్లు పెరుగుదలను నమోదుచేసింది.



## లిస్టింగ్‌లో టాటా జోష్

**ముంబై, నవంబరు 30:** రెండు దశాబ్దాల తర్వాతటాటాల నుంచి వచ్చిన ఐపిఒ ఇన్వెస్టర్లను లాభాల్లో ముంచేసింది. తొలిరోజే ఏకంగా ఇష్యూ ధర కంటే 140శాతం లాభాలతో ప్రీమియం ధర వద్ద స్టాక్ మార్కెట్లో జాబితా చేయబడింది. టాటా టెక్నాలజీస్ ఐపిఒ పెట్టుబడిదారులకు ఊహించని లాభాలను తొలిరోజు అందించి లాభాల పంట పండించింది. చాలాకాలం ఎదురుచూపుల తర్వాతగురువారంఎన్ఎస్ఇ, బిఎస్ఇలలో షేర్ జాబితా అయ్యిం ది. స్టాక్ 140 శాతం అద్భుత ప్రీమియం రేటు రూ.1190.95 వద్ద బిఎస్ఇలో, రూ.1200 రేటు వద్ద ఎన్ఎస్ఇలో లిస్ట్ అయ్యాయి. షేర్లు లిస్టింగ్ అయిన కొద్దిసేపటికే బిఎస్ఇలో స్టాక్ ధర ఇష్యూ రేటు కంటే దాదాపు 180శాతం పెరిగి రూ.1398కి చేరుకున్నాయి. వాస్తవానికి టాటా టెక్నాలజీస్ ఐపిఒ కోసం తన షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.475-500గా ప్రకటించింది. అయితే తొలిరోజు నుంచే ఇష్యూ ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందనను పొందింది. దీంతో గ్రేమార్కెట్లో భారీగా ప్రీమియం పెరిగింది. అయితే గురువారం మార్కెట్లో బలమైన లాభాలను పెట్టుబడిదారులకుఅందించింది. ఇది 18యేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత టాటా గ్రూప్ నుంచి వచ్చిన ఐపిఒ కావడంతో అత్యధికంగా ఇన్వెస్టర్లను ఆకర్షించింది. దీనికి ముందు చివరిగా 2004లో టిసిఎస్ ఐపిఒ టాటాల నుంచి వచ్చింది. రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడి కోసం ఐపిఒ నవంబరు 22న ప్రారంభమై నవంబరు 24న ముగిసింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.3,042 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది.టాటా టెక్ ఐపిఒ 6.09కోట్ల ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్‌ను కలిగి ఉంది.

## వాణిజ్యం

### 'పోతే పోండి..బెదిరించొద్దు'.. అడ్వర్టైజర్లపై మస్క్ ఫైర్!

**న్యూయార్క్, నవంబరు 30:** తమ సామాజిక మాధ్యమం 'ఎక్స్'పై వాణిజ్య ప్రకటనలను నిలిపివేసిన కంపెనీలపై ఎలాన్ మస్క్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను చేసిన కొన్ని వ్యాఖ్యలను సాకుగా చూపించి బెదిరింపులకు పాల్పడుతున్నారని అభిప్రాయపడ్డారు. అలాంటి వారి ప్రకటనలు తమకు అవసరం లేదని, వెళ్లాలనుకునేవారు వెళ్లొచ్చని కఠినంగా వ్యాఖ్యానించారు. మరోవైపు ఇటీవల 'ఎక్స్'లో ఓ యూదు వ్యతిరేక పోస్టుకు మద్దతునిచ్చినందుకు మస్క్ తాజాగా క్షమాపణలు చెప్పారు. తాను ఇప్పటి వరకు చేసిన మెజేస్‌లలో ఇదే అత్యంత దారణమైన పోస్ట్ అని అన్నారు. 'ఎక్స్' నుంచి



వాణిజ్య ప్రకటనలను ఉపసంహరించుకోవాలని చూస్తున్న వారికి ఇది ఆయుధంగా మారిందని పేర్కొన్నారు. అయితే తాను యూదు వ్యతిరేకిని అని ప్రచారం చేస్తూ బెదిరించాలనుకోవద్దని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యల సందర్భంగా ఆయన ఓ అభ్యంతరకర పదాన్ని పలుసార్లు ఉపయోగించారు. అలాగే 'ఎక్స్'కు వాణిజ్య ప్రకటనలను నిలిపివేసిన కంపెనీల జాబితాలో ఉన్న వాల్ట్ డిస్నీ సిఇఒ బాబ్ ఇగర్ పేరును నేరుగా ప్రస్తావించారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో 'గ్రేట్ రీ ప్లేస్‌మెంట్' పేరిట సామాజిక మాధ్యమాల్లో ఓ యూదు వ్యతిరేక ప్రచారం జరుగుతున్న విషయం విదితమే. వామపక్షవాదులు, యూదులు కలిసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్వేతజాతి వ్యతిరేక ఉద్యమాన్ని నడుపుతున్నారన్నది 'గ్రేట్ రీప్లేస్‌మెంట్' సారాంశం. దీన్ని ఆధారం చేసుకొని ఇటీవల ఓ వ్యక్తి 'ఎక్స్'లో యూదు వ్యతిరేక పోస్ట్ చేశారు. దీనికి మస్క్ మద్దతు తెలిపారు. నాటి నుంచి మస్క్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం ఇజ్రయెల్‌లో ఆయన పర్యటించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో చర్చలు జరిపారు. హమాస్ చేతిలో బందీలుగా ఉన్నవారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14